తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
3-12-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 305 పేజీలు: 10+4 వెల: 6.50





సోమవారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సిఆర్డీయే 41వ అథారిటీ సమావేశం

# అమరావతి నిర్మాణం

>> రోడ్డుకూ అనుమతి రావడంతో దీనికి అనుగుణంగా దాని మధ్యలో ఉన్న ప్రాంతం మొత్తాన్ని కలపేలా సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఇప్పటికే ఇన్నర్‌రింగురోడ్డు సర్వే నెంబర్లు కూడా ప్రకటించామన్నారు. కేంద్రం కూడా నిధులు ఇస్తామని చెబుతున్న నేపథ్యంలో అతిత్వరలో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. దీని పరిధిలోకి ప్రస్తుతమున్న విజయవాడ కార్పొరేషన్, తాడిగడప, కొండపల్లి మున్సిపాలిటీతోపాటు, కీలకమైన మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కూడా రానుంది. వీటిల్లో విజయవాడ నగరంలో సుమారు 61.88 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉంటే, మంగళగిరి తాడేపల్లి 194.41 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంది. తాడిగడప 5.23 చదరపు కిలోమీటర్ల పరిధిలోనూ, కొండపల్లి 11.58 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలోనూ ఉంది. రెండోవిడతగా ఇన్నర్‌రింగురోడ్డు మధ్యలోఉండే ఈ ప్రాంతాలన్నీ అమరావతికి పూర్తిస్థాయిలో అనుసంధానం చేయాలని నిర్ణయించారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న రైల్వేలైన్‌కు కూడా ఎంటిఎంసి శివారుగా ఉండే నంబూరు, అలాగే మంగళగిరి, కృష్ణాకెనాల్ జంక్షన్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నారు. వీటికి అనుగుణంగా ప్లాను రూపొందించే ప్రక్రియలో సిఆర్‌డిఎ అధికారులు ఉన్నట్లు తెలి సింది. అమరావతి, మంగళగిరి, తాడేపల్లి కార్పొరేషన్లు కలిస్తే 411 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం అవుతుంది. దీనికి 61 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న విజయవాడ, 65 చదరపు కిలోమీరట్ల పరిధిలో ఉన్న గుంటూరు కూడా కలిపితే సుమారు 530 చదరపు కిలోమీటర్లకుపైగా పెరుగుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే కొత్త రైల్వేలైను ప్రధాన జంక్షన్‌ను నంబూరు వద్ద పెట్టేలా ప్లాను రూపొందించినట్లు తెలిసింది. అయితే నగర విస్తీర్ణం పెరుగుదల అలాఉంచితే దానిపేరుతో ప్రస్తుతం అమరావతి చుట్టుపక్కల ప్రాంతాలన్నీ పట్టణీకరణ చేయడం ద్వారా కొంత పన్నుల రూపంలోనూ, డెవలప్ మెంట్ ఛార్జీల రూపంలో సిఆర్‌డిఎకూ ఆదాయం పెరగుతుందనే ఆలోచన కూడా ఉన్నట్లు తెలిసింది. మంగళగిరి, విజయవాడలతో పాటు గుంటూరు, తెనాలి నగరాలను కూడా రాజధానికి అనుసంధానం, విలీనం చేయడంద్వారా భవిష్యత్‌లో భారీ మెట్రోపాలిటన్‌నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొం దిస్తున్నట్లు సమాచారం.అదే జరిగితే విజయవాడ,గుంటూరు,తెనాలి నగరాల వాటి ప్రత్యేక ఉనికిని కొల్పోయే అవకాశంఉంది.వీటిని అమరావతిలో అంతర్భాగంగా ఉంచడంపట్ల గతంలోనే వ్యతిరేకత వచ్చింది. న్యాయస్థానాలను ఆశ్రయించే పరిసితులు 2018కి ముందే వచ్చాయి.ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అమరావతి రాజధానివిస్తరించే దిశలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందంటున్నారు.

# 16 గం. రాత్రి.. 8గం. పగలు!

>> కాగా శీతాకాలపు అయనాంతంపై వివిధ దేశాల్లో వేరు వేరు నమ్మకాలున్నాయి. శీతాకాలపు అయనాంతం వచ్చినపుడు ఉత్తర భారత దేశంలో భగవాన్ శ్రీకృష్ణుడికి నైవేద్యం సమర్పించి గీతా పారాయణం చేస్తారు. రాజస్తాన్‌లోని కొన్ని చోట్ల పుష్య మాస పండగను చేస్తారు. ఇక హిందువులకు ఎంతో ముఖ్యమైన సూర్యుని ఉత్తరాయణ ప్రక్రియ శీతాకాలపు అయనాంతం నుంచి మొదలవుతుంది. అందుకే భారతదేశంలోశీతాకాలపు అయనాంతానికి ప్రత్యేక ప్రాముఖ్యత వుంది.

## హైకోర్టులో ఊరట

>> మార్ఫింగ్ పోస్టులు చేశారంటూ వర్మపై రాష్ట్ర వ్యాప్తంగా పలు స్టేషన్లలో కేసులు నమోద య్యాయి. తదుపరి విచారణను హైకోర్టు వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. రాంగోపాల్ వర్మ తన పోస్టింగ్‌ల్లో చిత్రాల్లో సిఎం చంద్రబాబు, కుటుంబసభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసారని ఆరోపణతో పలు జిల్లా పోలీసు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి, వీటిని కొట్టివేయాలంటూ రాంగోపాల వర్మ ఎపి హైకోర్టును ఆశ్రయించారు.

# బియ్యం మాఫియాపై కొరడా

>> సీపోర్టు యాజమాన్యాన్ని అరబిందో కోసం బెదిరించి 41.12 శాతం వాటా రాయించుకున్న అంశాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. గత మూడేళ్లలో ఒక్క కాకినాడ పోర్టు నుంచే 48 వేల 537 కోట్ల రూపాయల విలువ చేసే బియ్యం మాఫియా ఎగుమతి చేసిందని నిర్దయంగా పేర్కొన్నారు. రేషన్ మాఫియాకు క్లోజ్ వేసే దిశగా కఠిన నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పవన్ విజ్ఞప్తి మేరకు అక్రమ బియ్యం రవాణాకు సంబంధించి ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఖాళీ ఏర్పడిన మూడు రాజ్యసభ స్థానాల్లో అభ్యర్థుల ఎంపికపైనా పవన్ కళ్యాణ్ తన అభిప్రాయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అభ్యర్థుల విషయంలో పలు పేర్లు ప్రచారంలో ఉన్నప్పటికీ, ఎవరిని నిలబెడుతోందనేది ఇంకా అధికారికంగా కూటమి నేతలు ఎవరూ ప్రకటించలేదు. మూడు స్థానాల నుంచి ఒక్కో పార్టీ తరఫున ఒక్కొక్కరు పోటీలో ఉంటారా? రెండు చోట్ల టిడిపి, ఒక చోట బిజెపి అభ్యర్థి నిలుస్తారా? అనేది ఇంకా అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.నాలుగో విడత నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో జనసేన తరఫున ప్రతిపాదిత పేర్ల గురించి పవన్ కళ్యాణ్ చర్చించినట్లు తెలిసింది. సామాజిక మాధ్యమాల వేదికగా జరుగుతోన్న వ్యక్తిత్వ హననం, దుష్ప్రచారాల విషయంలో కొంత వరకు నియంత్రణ వస్తున్నా ఇంకా పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సి ఉందని పవన్ సూచించినట్లు తెలిసింది. ఇటీవల చంద్రబాబు సోదరుడు రామ్మూర్తి నాయుడు చనిపోయినందున ముఖ్యమంత్రిని ఈ భేటీలో పరామర్శించినట్లు తెలిసింది. ఆ మధ్య పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్లి ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, గజేంద్రసింగ్ సెకావత్,నిర్మలా సీతారామన్ తదితరులను కలిసి రాష్ట్రానికి సంబంధించి పలు వివరాలు వారి దృష్టికి ఉంచారు. ఢిల్లీ పర్యటనపై కూడా చంద్రబాబుకు పవన్ వివరించనున్నారు. జలజీవన్ మిషన్, పంచాయతీరాజ్ పరిధిలో అభివృద్ధికి నిధుల కేటాయింపు తదితర విషయాలను వివరించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు.ముఖ్యమంత్రితో భేటీలో పవన్ ఈ విషయాలని సిఎంకు వివరించినట్లు సమాచారం.కాకినాడలో పిడిఎస్ అక్రమ రవాణా, కోట్ల రూపాయల మేర ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతున్నట్లు విజిలెన్స్ విచారణలో బయటపడిన విషయం తెలిసిందే. దీనిపై కూడా వారు ఇరువురి మధ్య చర్చకు రానుంది. రేషన్ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేయాలని పవన్ కోరుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై కూడా సిఎంతో పవన్ చర్చించే అవకాశం ఉంది. ఖాళీ అయిన మూడు రాజ్యసభ సీట్ల వ్యవహారంపై కూడా చర్చ జరుగనుంది. బిజెపి నుంచి ఆర్.కృష్ణయ్య, టిడిపి నుంచి బీద మస్తాన్‌రావు సీటు ఖరారు అయినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మరో సీటును జనసేనకు ఇవ్వడమా లేక.. టిడిపి నుంచి మరొకరికి ఛాన్స్ ఇవ్వడం అనేదానిపై ఇప్పటికే సస్పెన్స్ ప్రశ్నలు తలెత్తున్నాయి.ఇప్పటికే రాజ్యసభ సీట్ల రేసు నుంచి జనసేన తప్పించుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్న దశలో టిడిపి మూడో సీటును ఎవ్వరికి ఇవ్వాలనుకుంటుందో చంద్రబాబు ఆయనకు వివరించినట్లు చెబుతున్నారు.ఇదే సందర్భంలో రాజ్యసభ సీటు జనసేన కోరితే ఇస్తామని సిఎం చంద్రబాబు పవన్‌తో వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు.ఇక పవన్‌తో చర్చించిన పలు అంశాలపై మంత్రి మండలి సమావేశాల్లో నిర్ణయం తీసుకునే క్రమంలో ఉన్నట్లు సిఎం చంద్రబాబు ఆయనకు వివరించారంటున్నారు.అంతకు ముందు తన ఇంటికి వచ్చిన పవన్ కళ్యాణ్ సిఎం చంద్రబాబు సాదర స్వాగతం పలికారు.ఆయనకు కరచాలనం చేసారు.

**నేడు ఏపి మంత్రి మండలి సమావేశం**

ఏపి కేబినెట్ సమావేశం మంగళవారం జరుగుతుంది. కేబినెట్ భేటీకి ముందురోజు జరుగుతున్న ఈ సమావేశంపై అందరి దృష్టి ఉంది. కేబినెట్ మీటింగ్ ఒక రోజు ముందే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 4న ఈ భేటీ జరగాలి. అయితే ఒక రోజు ముందే మంగళవారం జరపాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు సచివాలయంలో కేబినెట్ భేటీ జరుగుతుంది.

# వారంలో కొత్త వక్ఫ్ బోర్డు!

>> పాటించకుండానే జూనియర్ న్యాయవాదులను ఎంపిక చేశారని వెల్లడించింది. ఈ మేరకు ప్రభుత్వం ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. మార్చి 2023 నుంచి వక్ఫ్‌బోర్డు కార్యకలాపాలు స్తంభించాయి. దీనికితోడు వివిధ కోర్టుల్లో కేసుల కారణంగా ఛైర్మన్ ఎన్నికపైనా హైకోర్టు స్టే విధించింది. వక్ఫ్‌బోర్డు దీర్ఘకాలంగా పనిచేయకపోవడంతో దాని చట్టబద్ధతను ప్రశ్నిస్తూ దాఖలైన రిట్ పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. వక్ఫ్‌బోర్డుపై వ్యాజ్యాలను పరిష్కరించడానికి పాలనా కార్యకలాపాలు యథా విధిగా కొనసాగించడానికి జీవో 47ను ఉపసంహరించుకుంటూ జీవో 75ను విడుదల చేశాం అని పేర్కొంది. వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల్లో జీవో 47 ఒకటి. నిబంధనలు ఉల్లంఘిస్తూ ఏర్పాటుచేసిన వక్ఫ్‌బోర్డు నియామకాలు వివాదాస్పదంగా మారాయి. కోర్టుల 13 రిట్ పిటిషన్లు దాఖలయ్యాయి. ముతవల్లిగా షేక్ ఖాజా ఎన్నికవడానికి కావాల్సి న అర్హతలపైనా అభ్యంతరాలొచ్చాయి. జీవో 47 జారీతో తలెత్తిన వివాదంపై హైకోర్టు సూచనలను జాగ్రత్తగా పరిశీలించాకే తుది నిర్ణయం తీసుకున్నాం. వక్ఫ్‌బోర్డులో పాలన సజావుగా కొనసాగించడానికి వక్ఫ్ ఆస్తులరక్షణకు జీవో 47 ఉపసంహరణ ద్వారా భరోసానిస్తాం. అన్ని నిబంధనలతో వక్ఫ్‌బోర్డు ఏర్పాటుచేస్తామని ప్రభుత్వం వెల్లడించింది.



ఐఆర్ఎస్ ట్రైనీ అధికారులు సోమవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్మును కలుసుకొన్న దృశ్యం

## వైఎస్సార్సీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జి

# భార్గవరెడ్డికి 'సుప్రీం'లో ఎదురుదెబ్బ

**విజయవాడ,డిసెంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంఛార్జి, ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి కుమారుడు సజ్జల భార్గవరెడ్డికి సుప్రీం కోర్టులోఎదురుదెబ్బ తగిలింది. సోషల్ మీడియా పోస్టులపై ఏపీ ప్రభుత్వం తనపై దాఖలు చేసిన కేసులను కొట్టివేయాలని సుప్రీంను సజ్జల ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై సోమవారం సుప్రీంలో విచారణకు వచ్చింది. ఇకపై తనపై కేసులు నమోదు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలంటూ సజ్జల భార్గవరెడ్డి దాఖలు చేసిన పిటీషన్‌ను సుప్రీం ధర్మాసనం తిరస్కరించింది. సజ్జల వాదనలను ఏపీ హైకోర్టులో వినిపించాలని అక్కడే పిటీషన్‌లు దాఖలు చేయాలని సూచించింది. ఏపీ హైకోర్టును ఆశ్రయించేంత వరకూ రెండు వారాల పాటు సజ్జలను అరెస్ట్ చేయకూడదని సుప్రీం మధ్యంతర రక్షణ కల్పించింది. రెండు వారాల తరువాత మధ్యంతర రక్షణను పొడిగించాలా? లేదా? అన్నది హైకోర్టు నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించింది. టీడీపీ నేతలపై సజ్జల భార్గవరెడ్డి సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులను సీనియర్ న్యాయవాది సిద్ధార్ధ లూత్రా.. ధర్మాసనం దృష్టిని తీసుకొచ్చారు. వాటిని పరిశీలించిన ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. సజ్జల భార్గవరెడ్డి సోషల్ మీడియా పోస్టులన్నీ ఆమోదయోగంగా లేవని, సీరియస్‌గా ఉన్నాయని, బ్యాడ్ టేస్ట్ అని ధర్మాసనం అభిప్రాయపడింది. అనంతరం సజ్జల భార్గవరెడ్డి పిటీషన్‌పై సుప్రీం ధర్మాసనం విచారణను ముగించింది. సోషల్ మీడియా పోస్టులపై ఏపీ ప్రభుత్వం తనపై దాఖలు చేసిన కేసులను కొట్టివేయాలని సుప్రీంను సజ్జల భార్గవరెడ్డి ఆశ్రయించగా.. అక్కడ ఆయన ఊరట లభించలేదు. విన్నపాలు ఏవైనా హైకోర్టు ముందే చెప్పుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. తనపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లు కొట్టి వేయాలని సజ్జల భార్గవ రెడ్డి దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై విచారణకు జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం నిరాకరించింది. గతంలో జరిగిన వ్యవహారాలకు కొత్త చట్టాల ప్రకారం కేసులు నమోదు చేస్తున్నారని సజ్జల తరపు న్యాయవాది కపిల్ సిబల్ వాదించారు. చట్టాలు ఎప్పటివి అన్నది ముఖ్యం కాదని... మహిళలు, ప్రజా ప్రతినిధులు అని కూడా చూడకుండా చేసిన అసభ్య వ్యాఖ్యలు చూడాలని ప్రభుత్వం తరపు న్యాయవాది సిద్ధార్థ లూత్రా కోరారు. సామాజిక మాధ్యమాల్లో ఇతరులపై దుమ్మెత్తి పోస్తూ, అసభ్య పదజాలం ఉపయోగించే వ్యవహారంలో కీలక సూత్రధారి భార్గవ రెడ్డి అని సుప్రీంకు ప్రభుత్వం తెలిపింది.

టీడీపీ నేతలపై సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులను సిద్ధార్థ లూత్రా.. ధర్మాసనం దృష్టిని తీసుకొచ్చారు. ప్రస్తుత దర్యాప్తునకు కూడా సహకరించడం లేదని వెల్లడించారు. చాలా విషయాలు సుప్రీంకోర్టు ముందు కూడా గోప్యంగా ఉంచారని లూత్రా తెలిపారు. అలాగే సామాజిక మధ్యమాల్లో పెట్టిన పోస్టుల వివరాలను కోర్టుకు ప్రభుత్వం అందించింది. వాటిని పరిశీలించి ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. సోషల్ మీడియా పోస్టులన్నీ ఆమోదయోగ్యంగా లేవని, చాలా తీవ్రంగా ఉన్నాయని, బ్యాడ్ టేస్ట్ అని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యలు చేశారు. దుర్భాషలు, అభ్యంతరకరమైన భాష ఉపయోగించే ఎవరైనా చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సిందే అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తాము ఇప్పుడు కేసు పూర్వాపరాల్లోకి వెళ్లడం లేదని, ఏ విషయాలు అయినా... హైకోర్టులోనే చెప్పుకోవాలని తెలిపింది. రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించేందుకు ధర్మాసనం రెండు వారాల సమయం ఇచ్చింది. ఇరు పక్షాల వాదనలు విని తగిన నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ హైకోర్టుకు ఉందని ధర్మాసనం పేర్కొంది. అలాగే రెండు వారాల వరకు అరెస్టు నుంచి సజ్జలకు మినహాయింపు ఇచ్చింది. ఆ తర్వాత హైకోర్టు నిర్ణయం తీసుకుంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 02/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 901707
2nd Prize Rs.7000/- 65273
3rd Prize Rs.3500/-
05224 12694 14103 26039 45959
54223 55456 68912 77321 98279
4th Prize Rs.200/-
0199 1370 1578 4429 5449
6464 7566 8901 9749 9921
5th Prize Rs.100/-
0419 2120 2706 2893 2990
4946 5580 6793 8962 9382
6th Prize Rs.50/-
0124 2361 3890 5252 6341 8157
0364 2605 4056 5263 6422 8209
0464 2719 4133 5311 6517 8283
0594 2748 4151 5365 6584 8490
0598 2770 4245 5420 6623 8623
0692 2780 4286 5427 6737 8649
0904 2830 4326 5468 6844 8963
0912 2890 4360 5651 6848 9257
1008 3276 4559 5779 6935 9290
1161 3324 4564 5892 7046 9371
1280 3349 4639 5896 7324 9484
1349 3365 4729 5968 7357 9555
1564 3423 4781 6075 7371 9579
1770 3530 4784 6274 7507 9626
1781 3573 4808 6275 7820 9764
1868 3768 4969 6276 8081
2109 3806 5235 6302 8086

SINGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 067970
2nd Prize Rs.7000/- 26683
3rd Prize Rs.3500/-
00860 02984 09180 09656 19565
24055 47330 72140 92204 98360
4th Prize Rs.200/-
1145 2320 2574 3123 4008
4797 5686 7943 9111 9677
5th Prize Rs.100/-
1089 1421 3387 3547 5506
6733 6736 7876 9871 9944
6th Prize Rs.50/-
0035 1672 3262 4933 5761 8187
0047 1737 3267 4999 6307 8202
0205 1743 3379 5059 6340 8258
0299 1979 3404 5075 6350 8325
0340 2124 3598 5076 6543 8327
0392 2131 3800 5086 6634 8486
0415 2133 4107 5118 6679 8701
0597 2209 4193 5127 6737 8819
0754 2240 4459 5136 6761 8825
0931 2424 4460 5151 6845 9193
0932 2489 4513 5184 6962 9245
1032 2536 4588 5240 6963 9318
1077 2634 4812 5242 7055 9571
1370 2726 4828 5319 7132 9753
1437 2740 4862 5541 7416 9855
1535 2844 4897 5724 8059
1656 2970 4923 5754 8120

KUIL SERIES Dr No:23
1st Prize Rs.100000/- 312649
2nd Prize Rs.7000/- 16853
3rd Prize Rs.3500/-
32908 43349 47078 47577 49734
57476 64095 73369 73788 93907
4th Prize Rs.200/-
0495 0667 1466 2743 4269
4901 5140 5347 5454 6638
5th Prize Rs.100/-
3023 3629 4292 4418 4733
5117 5729 6313 6575 8247
6th Prize Rs.50/-
0121 1739 3163 4783 7069 8788
0211 1875 3205 5018 7118 8828
0282 2015 3288 5072 7136 8851
0313 2063 3293 5078 7318 8978
0320 2097 3377 5307 7491 9235
0398 2117 3396 5489 7524 9464
0428 2161 3403 5541 7554 9483
0433 2276 3708 5625 7594 9533
0620 2357 4008 5641 7808 9539
0949 2376 4102 5784 7849 9564
1049 2434 4180 6127 7904 9569
1210 2653 4293 6155 7908 9731
1279 2709 4320 6553 7926 9806
1307 2811 4410 6695 8135 9871
1331 2867 4427 6840 8191 9938
1494 2945 4652 6874 8240
1700 2976 4662 7013 8260

ROSA SERIES Dr No:23
1st Prize Rs.100000/- 867390
2nd Prize Rs.7000/- 46391
3rd Prize Rs.3500/-
14641 16525 18324 27564 29557
38592 53463 62397 93041 94809
4th Prize Rs.200/-
0084 1317 1411 2934 3430
3962 6313 9164 9310 9813
5th Prize Rs.100/-
0211 0217 2240 4609 5807
6593 6847 7153 8701 9500
6th Prize Rs.50/-
0125 1373 2652 3909 6190 8028
0233 1437 2681 3967 6249 8122
0298 1462 2687 4038 6260 8149
0339 1483 2851 4156 6414 8204
0482 1491 2893 4445 6647 8221
0596 1559 3005 4732 6700 8224
0654 1620 3014 4757 6731 8780
0698 1680 3024 5027 7064 8883
0817 1690 3182 5197 7290 8890
0859 1723 3202 5210 7433 9065
0957 1853 3554 5296 7439 9264
1004 1952 3606 5356 7590 9284
1109 2138 3609 5505 7683 9366
1141 2391 3628 5668 7732 9589
1198 2474 3741 5778 7834 9906
1199 2492 3876 5822 7939
1347 2518 3899 6170 8006

DEAR SERIES Dr No:23
1st Prize Rs.100000/- 761531
2nd Prize Rs.7000/- 01568
3rd Prize Rs.3500/-
04923 11704 56243 56527 62821
66319 66436 78835 91980 94302
4th Prize Rs.200/-
0526 1307 4015 4320 4971
6017 6027 6120 7794 8805
5th Prize Rs.100/-
0160 1050 1457 1497 3575
3810 3813 4930 7759 8365
6th Prize Rs.50/-
0002 1429 3352 5019 6785 8158
0041 1562 3435 5036 7003 8357
0182 1742 3452 5086 7128 8518
0200 1762 3522 5145 7268 8540
0411 2113 3644 5321 7300 8629
0415 2140 3840 5343 7504 8756
0478 2164 3843 5420 7692 8758
0561 2274 4100 5437 7718 8824
0603 2620 4261 5514 7733 8908
0695 2674 4295 5659 7752 9061
0757 2841 4318 5762 7775 9197
0866 2958 4363 5987 7824 9522
1145 3040 4372 6298 7827 9533
1209 3113 4522 6455 7900 9815
1228 3143 4559 6474 7960 9876
1377 3233 4951 6672 8099
1385 3317 4957 6728 8128

THANGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 527403
2nd Prize Rs.7000/- 36572
3rd Prize Rs.3500/-
05883 11472 12573 26185 45808
61273 66973 74104 81812 86847
4th Prize Rs.200/-
0474 1337 1456 2395 2781
3261 3316 4057 4963 9532
5th Prize Rs.100/-
1974 2155 2742 2840 4253
4596 5032 9540 9695 9859
6th Prize Rs.50/-
0081 1415 2934 5270 6991 8385
0135 1432 3048 5710 7034 8420
0194 1513 3285 5784 7053 8485
0222 1525 3328 5788 7125 8591
0370 1745 3486 5818 7211 8638
0437 1775 3518 5884 7256 8920
0567 1791 3524 5960 7404 8944
0581 1875 3612 6082 7407 8964
0668 2118 3854 6300 7455 9026
0687 2168 4419 6402 7645 9128
0717 2345 4522 6511 7699 9272
0875 2400 4701 6519 7709 9438
0890 2448 4743 6608 8095 9658
1033 2520 4762 6630 8247 9683
1185 2523 5043 6671 8310 9848
1350 2604 5137 6933 8364
1402 2706 5194 6969 8366

THE GOVERNMENT OF BODOLAND
Results of 02/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 259280
2nd Prize Rs.7000/- 22716
3rd Prize Rs.3500/-
03448 42025 43000 57954 61049
62430 69996 85249 92536 92851
4th Prize Rs.200/-
0256 0453 0792 1705 2090
3089 4595 5348 8121 9214
5th Prize Rs.100/-
0980 1656 2833 3148 3955
5523 7645 7923 9077 9611
6th Prize Rs.50/-
0021 1820 3056 4754 6634 9063
0032 1875 3112 4761 6745 9194
0059 1879 3140 5008 6769 9289
0098 1957 3156 5103 6835 9422
0169 2067 3161 5144 7214 9478
0240 2221 3241 5156 7268 9608
0474 2268 3279 5261 7563 9653
0717 2405 3565 5310 7772 9660
0719 2418 3609 5330 7775 9662
0783 2438 3828 5385 7957 9676
0954 2444 3866 5528 8230 9706
1067 2507 3896 5615 8288 9793
1409 2535 3907 5869 8530 9877
1554 2679 4239 6116 8652 9883
1755 2687 4288 6227 8768 9892
1776 2737 4302 6360 8925
1790 2819 4446 6472 9019

NALLANERAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 346274
2nd Prize Rs.7000/- 21563
3rd Prize Rs.3500/-
00366 20291 24365 42071 56221
65134 67704 69840 82082 88381
4th Prize Rs.200/-
1071 1799 2951 4352 4564
7967 8622 8892 9242 9377
5th Prize Rs.100/-
0297 0828 0866 0912 1129
1517 6565 6693 9248 9945
6th Prize Rs.50/-
0012 1746 2939 4699 6688 8319
0225 1768 2960 4744 6807 8546
0320 1863 3042 4787 6847 8593
0335 2022 3149 5014 6892 8631
0418 2126 3414 5069 7024 8677
0520 2168 3511 5117 7103 8787
0537 2199 3524 5176 7246 8851
0570 2233 3648 5275 7517 8972
1008 2309 3757 5310 7538 9016
1016 2318 3860 5507 7571 9051
1254 2412 3979 5517 7691 9390
1357 2544 4214 6100 7934 9528
1369 2594 4270 6251 7938 9533
1405 2667 4345 6292 8015 9624
1549 2714 4420 6437 8175 9699
1599 2849 4596 6490 8182
1626 2856 4682 6507 8192

KUMARAN SERIES Dr No:23
1st Prize Rs.100000/- 352413
2nd Prize Rs.7000/- 42332
3rd Prize Rs.3500/-
22862 23802 33190 40339 72208
75091 86506 91809 97257 99872
4th Prize Rs.200/-
1195 1336 1746 2576 3065
3488 4365 7038 8288 9389
5th Prize Rs.100/-
0315 0778 1260 1645 4133
6072 6925 9198 9744 9790
6th Prize Rs.50/-
0003 1819 4393 5697 7641 8438
0061 1922 4522 5949 7648 8650
0088 2091 4581 6023 7687 8657
0271 2181 4711 6049 7699 8762
0306 2287 4801 6120 7771 8830
0499 2354 4849 6135 7784 8914
0506 2374 4923 6179 7819 8955
0655 2565 5061 6267 7896 9332
0694 3263 5237 6745 7918 9333
0803 3272 5243 6752 7954 9482
0880 3375 5279 6760 7989 9495
0979 3581 5290 6800 8129 9588
1077 3659 5402 6848 8207 9634
1409 3725 5478 6855 8251 9651
1624 3899 5484 7215 8270 9993
1701 4065 5594 7307 8347
1716 4207 5654 7404 8421

VISHNU SERIES Dr No:23
1st Prize Rs.100000/- 635239
2nd Prize Rs.7000/- 54394
3rd Prize Rs.3500/-
29322 40011 52268 65938 70034
78582 88565 90399 91792 92655
4th Prize Rs.200/-
0187 0277 0349 0893 2075
2198 2566 3149 5722 9627
5th Prize Rs.100/-
1038 2920 3672 4456 4672
5073 5521 6856 7091 9984
6th Prize Rs.50/-
0204 1846 3697 5335 6830 8446
0235 2007 3815 5434 6865 8498
0420 2092 3820 5528 6964 8556
0454 2169 3878 5779 7018 8580
0468 2247 4034 5990 7147 8805
0702 2425 4147 5995 7151 8865
0725 2600 4161 6087 7221 8935
0727 2701 4223 6148 7259 8967
0734 2792 4352 6223 7376 9007
0885 2847 4503 6316 7378 9315
0896 2892 4552 6361 7448 9596
0920 3047 4620 6525 7459 9823
1057 3058 4764 6550 7915 9844
1167 3152 5001 6695 8012 9879
1255 3191 5207 6724 8170 9983
1436 3364 5279 6728 8176
1493 3465 5333 6815 8270

SWARNALAXMI SERIES Dr No:23
1st Prize Rs.100000/- 532830
2nd Prize Rs.7000/- 98124
3rd Prize Rs.3500/-
19428 21806 32404 43363 54525
65931 76617 76926 87301 98511
4th Prize Rs.200/-
0105 0961 2276 3858 6819
7333 7511 7988 8342 9335
5th Prize Rs.100/-
1418 2841 2883 4190 6428
6910 7265 7629 7874 9943
6th Prize Rs.50/-
0035 1139 2876 5139 6748 8159
0081 1256 3198 5181 6827 8361
0263 1299 3252 5192 6983 8469
0318 1324 3316 5244 7156 8489
0453 1354 3396 5267 7163 8649
0460 1397 3731 5337 7336 8743
0546 1400 3752 5526 7442 8946
0601 1625 4104 5574 7714 8959
0605 1695 4264 5660 7722 9202
0694 1756 4314 5711 7728 9239
0723 1957 4332 5762 7758 9465
0764 1961 4377 5806 7784 9639
0810 2087 4512 6007 7796 9893
0893 2126 4608 6105 7870 9904
0906 2152 4654 6139 7886 9958
1037 2245 4752 6223 8080
1050 2686 4913 6404 8125

LION SERIES Dr No:23
1st Prize Rs.100000/- 153205
2nd Prize Rs.7000/- 75997
3rd Prize Rs.3500/-
18663 29365 29838 31627 42493
53419 64568 75538 86591 97862
4th Prize Rs.200/-
0541 3083 3191 4043 4526
4943 4969 5246 5607 5947
5th Prize Rs.100/-
0775 2002 3088 3789 4008
4670 5182 5231 5298 7371
6th Prize Rs.50/-
0076 2325 3830 4915 6939 8800
0141 2335 3899 5030 6954 8873
0156 2371 3985 5034 7238 8981
0197 2520 4234 5080 7242 9084
0267 2626 4237 5137 7273 9123
0298 2646 4351 5198 7312 9188
0549 2802 4396 5815 7318 9206
0568 2976 4414 5954 7333 9313
0697 3033 4470 6083 7375 9314
0762 3112 4587 6404 7787 9362
0827 3202 4623 6444 7880 9390
0893 3251 4633 6484 8001 9413
1552 3439 4768 6565 8093 9580
1586 3514 4774 6594 8177 9627
1603 3528 4791 6634 8260 9916
1739 3638 4844 6642 8349
1939 3783 4868 6853 8481

# ఎపి, తెలంగాణ సిఎస్‌ల భేటీ

>> చారు. మరోమారు విభజన అంశాలపై సమావేశం కావాలని ఎపి తెలంగాణ సిఎస్‌లు నిర్ణయించుకున్నారని అధికారులు తెలిపారు.ఈ ఏడాది జులై 5న తెలుగు రాష్ట్రాల సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని ప్రజా భవన్ వేదికగా భేటీ అయిన విషయం తెలిసిందే. ఆ భేటీకి కొనసాగింపుగా ఇరు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ కీలక భేటీలో ఎపి నుంచి సిఎస్, ఆర్థిక శాఖ కార్యదర్శి, హోంశాఖ కార్యదర్శి, ఎక్సైజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి , జెన్‌కో సిఎండీ , వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమిషనర్ హాజరుకాగా తెలంగాణ నుంచి సీఎస్, ఆర్థిక, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు తదితరులు హాజరయ్యారు.

# కేసుల వివరాలు పూర్తిగా అందించండి

>> లంటూ ఎపి ఉప సభాపతి రఘురామ కృష్ణరాజు గతంలో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ఇవాళ జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ధర్మాసనం విచారణ జరిపింది. వాదనల సందర్భంగా రోజువారీ పద్ధతిలో విచారణకు ఇప్పటికే తెలంగాణ హైకోర్టు ఆదేశించినట్లు ఇరుపక్షాల న్యాయవాదులు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో ట్రయల్ ఇన్నేళ్లపాటు ఎందుకు ఆలస్యమవుతుందని ధర్మాసం ప్రశ్నించింది. ఈ క్రమంలో డిశ్చార్జ్, వాయిదా పిటిషన్లు, ఉన్నత కోర్టుల్లో విచారణ పెండింగే కారణమని న్యాయవాదులు సుప్రీంకోర్టుకు తెలియజేశారు. పెండింగ్‌లో ఉన్న అంశాల వల్లే ఆలస్యమని న్యాయస్థానానికి వివరించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలిస్తే తగిన ఆదేశాలు ఇస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు ఆదేశాలు, ట్రయల్ కోర్టు, పెండింగ్ కేసుల వివరాలు ఇవ్వాలని ఆదేశాలిచ్చింది. తదుపరి విచారణను ఈనెల 13కు సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

# రూ. 5 లక్షల ప్రోత్సాహకాలు

>> చూడటంలో డ్రోన్లు కీలకపాత్ర పోషించబోతున్నాయన్నారు. దీంతో ఈ రంగంలో అవకాశాలు కూడా పుష్కలంగా లభించబోతున్నాయని తెలిపారు. సాంకేతిక విద్యా సంస్థలు కూడా డ్రోన్ రంగంలో వస్తున్న అత్యాధునిక సాంకేతిక పరిణామాల గురించి వివరించాలని కోరారు. ఈ దిశగా విద్యార్థులకు డ్రోన్లపైన తర్ఫీదు ఇవ్వడానికి ముందుకొచ్చే విద్యా సంస్థలకు కావాల్సిన సహకారం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఐటీఐ, పాలిటెక్నిక్ లో డ్రోన్లకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సులు ఏర్పాటు చేస్తున్నామని, అలాగే డ్రోన్ల సాంతకేతిక వినియోగంపై నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వీటన్నిటినీ యువత, సాంకేతిక విద్యార్థులు, సాంకేతిక విద్యాసంస్థలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపి డ్రోన్ కార్పొరేషన్ సిఎండి కె. దినేష్ కుమార్‌ను ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేసారు.ఐఐటీ గౌహతి సెంటర్ ఆఫ్ డ్రోన్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ ప్రదీప్, ధనేకుల ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ ధనేకుల రవీంద్రనాథ్ ఠాకూర్, కార్యదర్శి భవానీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ రవి కడియాల తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్షంలో అంతులేని చెత్త!

>> భూకక్ష్య కోసం మనకు చేతనైనంత చేయాల్సిందే. ఉపగ్రహాలు ఢీకొడాన్ని నిరోధించేందుకు వాటిని నిర్వహించే ప్రభుత్వ లేదా ప్రైవేటు సంస్థలు సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకోవాల్సిందే. ప్రపంచ వ్యాప్తంగా నేవిగేషన్, కమ్యూనికేషన్‌లకు తీవ్ర అంతరాయాలు రాకుండా ఉండాలంటే దిగువ భూకక్ష్య సురక్షితంగా మారాలి' అని పేర్కొన్నారు. ఆర్తి ప్రస్తుతం ఐరాస ఆఫీస్ ఫర్ ఔటర్ స్పేస్ అఫైర్స్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ యేడాది చైనా రాకెట్ ఒకటి అంతరిక్షంలో పేలిపోయింది. ఇక జూన్‌లో రష్యాకు చెందిన ఉపగ్రహం కూడా బద్ధలైంది. వీటి నుంచి వేల శకలాలు రావడంతో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో వ్యోమగాములు దాదాపు గంటసేపు దాక్కోవాల్సిన పరిస్థితి తలెత్తింది.

రానున్న సంవత్సరాల్లో వేల సంఖ్యలో ఉపగ్రహాలు అంతరిక్షంలోకి చేరనున్నాయి. దీంతో ఇది పరస్పరం ఢీకొనే ముప్పు గణనీయంగా పెరిగిపోయింది. ఫలితంగా రానున్న ఐదేళ్లలో నష్టాల విలువ రూ. 4 వేల కోట్లకుపైగా ఉంటుందని మాంటిగ్రియాల్‌లోని నార్త్‌స్టార్ ఎర్త్ అండ్ స్పేస్ సంస్థ లెక్కగట్టింది. 'ప్రస్తుతం అంతరిక్షాన్ని వినియోగించుకోవడం, పర్యవేక్షించడానికి నియమ నిబంధనల ఏర్పాటు సంక్షిష్టంగా ఉంది. స్టార్ లింక్ ఇప్పటికే వేల ఉపగ్రహాలను ప్రయోగించింది. మరోవైపు చైనా కూడా అదే బాటలో పయనించేందుకు సిద్ధమయింది. మన ప్రాథమిక కక్ష్యలపై త్వరలోనే మరింత ఒత్తిడి పెంచనున్నాం' అని నార్త్ సిఇఒ స్టీవార్ట్ బెయిన్ పేర్కొన్నారు. నవంబరు 27 నాటికి భూమి ఉపరితలం నుంచి 540-570 కిలోమీటర్ల ఎత్తులో స్టార్‌లింక్‌ను చెందిన 6,764 శాటిలైట్స్ ఉన్నాయి. ఇవి 2024 తొలి అర్ధభాగంలో 50 వేల సార్లు ఢీకొనడాన్ని తప్పించుకొనేలా గమనాన్ని మార్చుకోవాల్సి వచ్చింది. ఈ సందర్భంగా ఆర్తి హోల్లా మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల నిపుణలను ఒక దగ్గరికి చేర్చి.. అంతరిక్ష సమస్యం మొదలుపెట్టాడానికి తీసుకోవాల్సిన ప్రాథమిక చర్యలను చేయాలని ప్యానెల్ లక్ష్యంగా పెట్టుకొందన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 03-12-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
విదియ మ.1.09
మూల సా.4.41
వర్జ్యం రా.2.30-4.09
దు.ము.ఉ.8.44-9.29, 2) రా.10.07-10.53
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.5.30-6.30
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** స్వల్ప ఒడిదుడుకులు ఏర్పడినప్పటికీ అవలీలగా అధిగమిస్తారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**వృషభం :** విదేశీయాన ఉద్యోగ అవకాశాలు లభించే సూచనలు ఉన్నాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**మిథునం:** అవసర విషయాలతో కాలయాపన చేస్తున్న సన్నిహిత వర్గానికి హితవు పలుకుతారు.

**కర్కాటకం:** వృత్తి, ఉద్యోగాల పరంగా ఉన్నతాధికారులతో మాట పట్టింపులు చోటు చేసుకుంటాయి.

**సింహం:** ఒక కొత్త ప్రణాళికను రూపొందించుకొని తదనుగుణంగా నడుచుకుంటారు.

**కన్య :** క్రయ విక్రయాలు, ముఖ్యమైన పనులలో నిదానం అవసరం. కాంట్రాక్టులు దక్కుతాయి.

**తుల :** ప్రారంభించబోయే వ్యాపారాలు లేక నూతన కార్యక్రమాలకు కావలసిన వనరులను సమకూర్చుకోగలుగుతారు.

**వృశ్చికం:** అధికంగా శ్రమించవలసి రావడం వలన శారీరక, మానసిక వత్తిడికి లోనవుతారు.

**ధనుస్సు:** అన్ని రంగాలలోని వారు నిదానమే ప్రధానమన్న విధంగా నడుచు కోవడం మంచిది.

**మకరం:** అనుకున్నది సాధిసారు. ఇంటా బయటా అనుకూలంగా ఉంటుంది. వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** మీ ప్రతిభా పాటవాలు వెలుగు లోకి వస్తాయి. గృహనిర్మాణ యత్నాలు సాగిస్తారు.

**మీనం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

3-12-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 305 పేజీలు: 10+4 వెల: 6.50

అత్యంత ఎత్తులోకి ఉపగ్రహ ప్రయోగం రేపే 5లో

సుప్రీం కోర్టులో అగ్ని ప్రమాదం

# బియ్యం మాఫియాపై కొరడా

## సమగ్ర విచారణకు ఆదేశించాలని సిఎం చంద్రబాబును కోరిన డి.సిఎం పవన్

## కాకినాడ పోర్టు నుంచి బియ్యం భారీగా అక్రమ రవాణా జరుగుతున్నదని వెల్లడి

## మూడు రాజ్యసభ సీట్లపై ఉభయుల చర్చలు

## బిజెపి నుంచి ఆర్. కృష్ణయ్య, టిడిపి నుంచి బీద మస్తాన్ రావు ఖరారయినట్లు సమాచారం



సోమవారం సిఎం చంద్రబాబుతో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ భేటీ అయిన దృశ్యం

**విజయవాడ, డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం చంద్రబాబు నాయుడుతో ఈ రోజు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు..సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఉండవల్లిలోని సిఎం చంద్రబాబు నివాసంలో వారి బేటీ జరిగింది. కాకినాడ పోర్టు వ్యవహారం సహా ఇతర కీలక అంశాలు, తాజా రాజకీయ పరిణామాలపై సిఎం, డిప్యూటీ సిఎంలు చర్చించినట్లు కీలక సమాచారం ఇటీవల డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కాకినాడ పోర్టును సందర్శించి భారీఎత్తున జరుగుతున్న రేషన్ బియ్యం అక్రమరవాణాపై తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. అంతేకాదు మీడియా ముందు అసహనం వ్యక్తం చేయడం తీవ్ర సంచలనంగా మారింది. రేషన్ బియ్యం అక్రమ రవాణాలో రాష్ట్ర వ్యాప్తంగా కూటమి పార్టీ నేతల ప్రమేయం కూడా ఉందని, పెద్దపెద్ద వ్యక్తులు దీని వెనుక ఉన్నారని వార్తలు రావడంతో అందుకు సంబంధించి సిఎం చంద్రబాబుకు పవన్ పలు అంశాలు వివరించారంటున్నారు. కాకినాడ పోర్టు కేంద్రంగా జరుగుతున్న బియ్యం అక్రమ రవాణాపై సమగ్ర విచారణకు ఆదేశించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కోరారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో బియ్యం మాఫియా చెలరేగిపోయిందని, దేశ భద్రతకు సైతం ప్రమాదం తీసుకొచ్చేలా ఈ స్మగ్లింగ్ సాగిందని వివరించారు. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు ఒకపెద్ద నెట్ వర్క్ ఏర్పాటుచేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని, కాకినాడ >>2



# అంతరిక్షంలో అంతులేని చెత్త!

## ఉపగ్రహ వ్యర్థాలతో నిండిపోతున్న వైనం

**న్యూయార్క్, డిసెంబరు 2:** ఉపగ్రహ ప్రయోగాలు వేగవంతం కావడంతో భూదిగువ కక్ష్య అంతరిక్ష వ్యర్థాలతో కిక్కిరిసిపోయే ప్రమాదం ఉందని ఐరాసకు చెందిన ఓ ప్యానెల్ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం భూదిగువ కక్ష్యలో 14,000 ఉపగ్రహాలు సంచరిస్తుండగా.. వీటిలో 3,500 నిరుపయోగమైనవి కాగా.. వీటి ప్రయోగాల కారణంగా తయారైన 12 కోట్ల రాకెట్ శకలాలు కూడా ఉన్నట్లు అమెరికాకు చెందిన స్లింగ్‌షాట్ ఏరోస్పేస్ గణంకాలు చెబుతున్నాయి. వీటిలో కొన్ని ట్రక్కు సైజులో కూడా ఉన్నట్లు వెల్లడించింది. దిగువ కక్ష్యను జాగ్రత్తగా వినియోగించుకోవడానికి తక్షణ చర్యలు అవసరమని అంతరిక్ష రద్దీ సమన్వయంపై ఏర్పాటు చేసిన ఐరాస ప్యానెల్ అక్టోబరులో పేర్కొంది. దీనికి సహ అధ్యక్షురాలిగా ఉన్న ఆర్తి హోల్లా మైని మాట్లాడుతూ.. 'ఇప్పటికే చాలా పరికరాలను భూ కక్ష్యలోకి పంపడంతో.. అంతరిక్ష సమన్వయాన్ని ఇక ఏమాత్రం విస్మరించలేము. సురక్షితమైన >>2

# అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతి నిర్మాణం

## సిఎం అధ్యక్షతన సిఆర్డీయే 41వ అథారిటీ సమావేశం

## 23 కీలకాంశాలకు ఆమోదం

## ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, హైకోర్టు భవనాల డిజైన్లకు టెండరు : సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఎపి రాజధాని నిర్మాణం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. సిఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీయే 41వ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మొత్తం 23 అంశాలకు అథారిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ రాజధానిలో కీలకమైన భవనాలు, రోడ్లు, వరద నివారణ పనులు చేపట్టేందుకు నిధులు కేటాయిస్తూ పాలనాపరమైన అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం మూడు ముక్కలాటతో అమరావతిని నిర్వీర్యం చేసిందన్నారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పలు కమిటీలు వేసి నివేదికల ఆధారంగా ముందుకెళ్తున్నామన్నారు. రూ.11,467 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచెందుకు అథారిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు360 కిమీల ట్రంక్ రోడ్లలోకు 2498 కోట్లతో కొన్ని రోడ్లకు పనులు ప్రారంభానికి ఆమోదం, వరద నివారణకు 1585 కోట్లతో పాల వాగు, కొండవీటి వాగు, గ్రావిటీ కెనాల్ తో పాటు రిజర్వాయర్లు నిర్మాణానికి ఆమోదం గెజిటెడ్, నాన్ గెజిటెడ్, క్లాస్ 4, అల్ ఇండియా సర్వీస్ అధికారుల భవనాలు పనులను 3523 కోట్లతో చేపట్టేందుకు అథారిటీ ఆమోదంరైతులకు ఇచ్చిన రిటర్నబుల్ లే అవుట్‌లలో రోడ్లు, మౌళిక వసతుల కల్పనకు 3859 కోట్లకు అనుమతిఆయా పనులకు వెంటనే టెండర్లు పిలిచి జనవరి నుంచి పనులు ప్రారంభిస్తాం. భూగర్భ డ్రైనేజీ, స్ట్రీట్ లైట్స్ మంచి నీరు, ల్యాండ్స్కేపింగ్...ఇంటర్నేషనల్ స్టాండర్డ్‌లో చేయాలని ఆదేశించామని సిఎం చంద్రబాబు తెలిపారు ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, హై కోర్టు భవనాలు డిజైన్లకు టెండర్లు పిలిచాం.. ఈ నెలాఖరుకు ఐకానిక్ భవనాలుకు టెండర్లు పిలుస్తాం.

జగన్ ప్రభుత్వం రైతులను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టింది. ఆడవారిని కూడా హింసించారు. రాజధాని అమరావతిలో ఉండకూడదని ప్రయత్నం చేశారు..5 కోట్ల మంది రాష్ట్ర ప్రజలకు మాట ఇచ్చిన ప్రకారం రాబోయే మూడేళ్లలో అమరావతిని పూర్తి చేస్తామన్నారు. తొలివిడతలో రాజధానిలో సదుపాయాల కల్పన, రెండో విడతలో చుట్టుపక్కల నగరాల అభివృద్ధి అనుసంధానం చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఇన్నర్ రింగు >>2



# జగన్ అక్రమాస్తుల కేసుల వివరాలు పూర్తిగా అందించండి

## - సుప్రీంకోర్టు ఆదేశం

**విజయవాడ,డిసెంబరు 2, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసుల పూర్తి వివరాలు అందించాలంటూ సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కేసుల పూర్తి వివరాలను 2 వారాల్లోగా అందించాలని, కింది కోర్టులో ఉన్న డిశ్చార్జ్ పిటిషన్ల వివరాలు ఇవ్వాలని ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టులో ఉన్న పెండింగ్ అప్లికేషన్ల వివరాలందించాలని ఆదేశించింది. ఇడి, సిబిఐ కేసులవివరాలను విడివిడిగాచార్ట్ రూపంలో అందించాలని పేర్కొంది. అన్ని వివరాలతో అఫిడవిట్లు రెండు వారాల్లో దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. జగన్ అక్రమాస్తుల కేసు ట్రయల్ ఆలస్యమవుతోందని, కేసు విచారణ మరో రాష్ట్రానికి బదిలీ చేయా >>2

# 16 గం. రాత్రి.. 8గం. పగలు!

## ఈ నెల 21న 'ప్రత్యేక రోజు'

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** దేశంలో శీతాకాలం మొదలవడంతో పగలు తగ్గుతుండగా రాత్రి ఎక్కువవుతోంది. గత సెప్టెంబర్ నెల వరకు పగలు ఎక్కువగా రాత్రి తక్కువగా వుండగా అక్టోబర్ నుంచి ఇందులో వ్యత్యాసం మొదలయ్యింది. నవంబరులో ఇది మరింత పెరిగి డిసెంబరు నెల 21వ తేదీకి మరింత హెచ్చు స్థాయికి చేరింది. వాతావరణ శాఖ అధికారులు చెబుతున్న దాని ప్రకారం ఈ నెల 21వ తేదీన భారత్‌లోని చాలా ప్రాంతాలలో రాత్రి 16 గంటలు వుండనుండగా పగలు కేవలం ఎనిమిది గంటలు మాత్రమే వుండనుంది. ఇలా జరగడానికి శీతాకాలం అయనాంతం కారణం. ఆ రోజున సూర్యుని నుంచి భూమికి దూరం ఎక్కువగా వుంటుంది. దీంతో పాటు చంద్రకాంతి భూమిపై ఎక్కువ కాలం వుంటుంది. శీతాకాలపు అయనాంతం ఏర్పడిన రోజున దాని ధృవం వద్ద 23.4 డిగ్రీల వంపులో వుంటుంది. ఈ సహజ మార్పు కారణంగా 2024 డిసెంబర్ 21వ తేఈన అత్యంత తక్కువ పగలు, సుధీర్ఘమైన రాత్రి ఏర్పడనుంది. భూమి దాని అక్షం మీద తిరిగే సమయంలో దక్షిణార్థగోళంలో భూమి నుంచి సూర్యుడి దూరం గరిష్టంగా ఉన్న రోజున అయనాంతం వస్తుంది. ఇది శీతాకాలంలో ఏర్పడుతున్నందున దీనిని శీతాకాలపు అయనాంతం అంటారు. శీతాకాలపు అయనాంతం ఏర్పడే తేదీ ప్రతీ ఏడాది మారుతుంటుంది. అయితే ఇది డిసెంబర్ 20వ తేదీ నుంచి 23వ తేదీల మధ్యే వస్తుంటుంది. డిసెంబరు 21వ తేదీన భూమికి సూర్యుడికి గరిష్ట దూరం వుండడం వల్ల సూర్యకిరణాలు ఆలస్యంగా భూమిని చేరుతాయి. ఈ కారణంగా ఉష్ణోగ్రతలో స్వల్ప తగ్గుదల వుంటుంది. వివిధ దేశాల్లో శీతాకాలపు అయనాంతం (దీనిని ఆంగ్లంలో వింటర్ సోల్‌స్టైస్ అంటారు) రోజున ఉత్సవాలు జరుపుకుంటారు. చైనాతో పాటు ఇతర తూర్పు ఆసియా దేశాల్లో బౌద్ధ మతంలోని యిన్, యాంక్ శాఖలకు చెందిన ప్రజలు శీతాకాలపు అయనాంతం ఐక్యత, శ్రేయస్సు అందించే రోజుగా భావిస్తారు. >>2

# సంక్రాంతికి కొత్త రేషన్ కార్డులు

**విజయవాడ డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులతో పాటు కొత్త కార్డులకు దరఖాస్తు చేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. సోమవారం నుంచి ఈ కార్యక్రమం ఆరంభమైంది. ఈ నెల 28 వరకు గ్రామ/ వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తారు. అర్హులైన వారికి సంక్రాంతి నుంచి కొత్త రేషన్‌కార్డులు జారీ చేస్తారు. గత ప్రభుత్వ హయాంలో రేషన్‌కార్డులపై వైకాంగ్రెస్‌పార్టీ రంగులతో పాటు జగన్ బొమ్మను ముద్రించారు. ఇప్పుడు వాటి స్థానంలో కొత్త కార్డులు ఇవ్వనున్నారు. దీనికి బడ్జెట్ కూడా విడుదలైంది. కొత్త రేషన్ కార్డులు సంక్రాంతి నాటికి లబ్దిదారులకు అందించే దిశలో ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. ఈ కార్డులను బహుళ ప్రయోజనకరంగా తీర్చిదిద్దుతుంది.




# ఆర్జీవీకి హైకోర్టులో ఊరట

**విజయవాడ డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పలుచోట్ల తనపై నమోదైన కేసులను క్వాష్ (కొట్టివేయాలంటూ) చేయాలంటూ దర్శకుడు రాంగోపాల్‌వర్మ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ సోమవారం జరిపింది. తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులను ధర్మాసనం ఆదేశించింది. వివరాలు సమర్పించాలని పోలీసులకి ఆదేశాలు ఇచ్చింది. సామాజిక మాధ్య మాల్లో అనుచిత వ్యాఖ్యలు, ఫోటో >>2

# వారంలో కొత్త వక్ఫ్ బోర్డు!

**విజయవాడ డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో వారంలో నూతన వక్ఫ్‌బోర్డు నియమిస్తామని ప్రభుత్వం తెలిపింది. వైఎస్సార్సీ హయాంలో నిబంధనలు ఉల్లంఘించి వక్ఫ్‌బోర్డును నియమించారని త్వరలో నిబంధనలకు అనుగుణంగా సమర్థులు, అర్హులైన సభ్యులతో వారం, పది రోజుల్లో నియామకాలను చేపడతామని ప్రభుత్వం ప్రకటించింది. అప్పట్లో వక్ఫ్‌బోర్డు నియామకానికి సంబంధించి కీలకమైన సున్నీ, షియా మత పెద్దలకు ప్రాతినిధ్యం కల్పించలేదని పేర్కొంది. మాజీ ఎంపీని బోర్డులో చేర్చుకోవాల్సి ఉన్నా. ఈ కేటగిరీని విస్మరించారని తెలిపింది. బార్ కౌన్సిల్ కేటగిరీనుంచి సరైన ప్రమాణాలు >>2

# డ్రోన్ స్టార్టప్‌లకు రూ. 5 లక్షల ప్రోత్సాహకాలు



ఎపి డ్రోన్స్ కార్పొరేషన్ సిఎండి కె. దినేష్ కుమార్‌ను సత్కరించి, జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

## రాష్ట్రం డ్రోన్ కేపిటల్‌గా మారుతోంది..

### ఈ రంగంలో అవకాశాలు పుష్కలం

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** డ్రోన్ రంగంలో స్టార్టప్‌లు పెట్టడానికి ముందుకొచ్చే యువతకు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల వరకు ప్రోత్సహకాలు ఇస్తుందని ఈ అవకాశాన్ని యువత అందిపుచ్చుకోవాలని ఎపి డ్రోన్స్ కార్పొరేషన్ సిఎండి కె. దినేష్ కుమార్ అన్నారు. సోమవారం విజయవాడలోని ధనేకుల ఇంజినీరింగ్ కళాశాలలో అడ్వాన్స్డ్ అటల్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామం ఆన్ ఎ డీప్ డైవ్ ఇన్‌టూ అటానమస్ వెహికల్ థియరీ టు ప్రాక్టీస్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పన్నెండు రోజుల పాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. రాబోయే రోజుల్లో డ్రోన్ రంగం ఒక కీలక రంగంగా అభివృద్ధి చెందబోతోందన్నారు. మన దేశానికి ఆంధ్రప్రదేశ్‌ను డ్రోన్ క్యాపిటల్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పించారు. ఆ దిశగా ఇప్పటికే డ్రోన్ రంగంలో ఎపి ముందుకు వెళుతోందన్నారు.

డ్రోన్ తయారీ, సేవల రంగంలో యువతకు, సాంకేతిక విద్యార్థులకు అపారమైన అవకాశాలున్నాయని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎదురు చూస్తున్నాయని, యువత వాటిని అందిపుచ్చుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డ్రోన్స్ తయారీ రంగంలో పరిశ్రమలు పెట్టడానికి ముందుకొచ్చే వారికి వారి 20 శాతం మేర రాయితీ ఇస్తున్నామని తెలిపారు. ఓర్వకల్లు వద్ద 300 ఎకరాల విస్తీర్ణంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక డ్రోన్ హబ్‌ను ఏర్పాటు చేయబోతోందన్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా డ్రోన్ రంగంలో, డ్రోన్ల వినియోగంలో అనూహ్యమైన మార్పులు వచ్చాయని, సాంకేతిక రోజూ కొత్త పుంతలు తొక్కుతూ ప్రజ లకు సేవలు మరింత చేరువయ్యేలా >>2




సోమవారం అమరావతిలో ఎపి, తెలంగాణ సిఎస్‌ల భేటీ అయిన దృశ్యం

# ఎపి, తెలంగాణ సిఎస్‌ల భేటీ

## ఉభయ రాష్ట్రాల నడుమ తేలని అప్పుల పంచాయితీ

## రెండంశాలు ఓకే, కొలిక్కిరాని విద్యుత్ బకాయిలు

### రాష్ట్ర విభజన అంశాలపై అమరావతిలో ఇద్దరు సిఎస్‌ల భేటీ తొలిసారి

**విజయవాడ డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలోని విభజన అంశాలపై చర్చించేందుకు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారుల కమిటీ భేటీ అయింది. ఎపిలో తొలిసారి జరుగుతున్న ఈ భేటీలో ఇరు రాష్ట్రాల సిఎస్‌ల నేతృత్వంలో అధికారుల కమిటీ సమావేశమైంది. విభజన చట్టంలోని 9,10 షెడ్యూల్‌లో సంస్థల ఆస్తుల పంపకాలపై ప్రధానంగా చర్చించారు. మూడు అంశాలపై ఈ సమావేశంలో రెండు రాష్ట్రాల మధ్య అంగీకారం జరిగిందని అధికారులు తెలిపారు. విద్యుత్ బకాయిల అంశంపై పంచాయితీ ఎటూతేలలేదు. ఈఅంశంపై రెండు రాష్ట్రాల అధికారుల మధ్య గంటలకుపైగా తర్జనభర్జనలు జరిగాయి. కేంద్రం ఈ బకాయిలు చెల్లించాలని నిర్దేశించినందుకు టిజి ఇందుకు అంగీకరించాలని ఎపి కోరింది. రూ. 861 కోట్ల మేర లేబర్ సెస్‌ను ఎపి తెలంగాణల మధ్య పంపకానికి అంగీకారం కుదిరింది. పన్నులు పంపకాలపై ఇరు రాష్ట్రాల శాఖల అధికారులు సమావేశమై పంపకాలపై ఓ నిర్ణయానికి రావాలని అభిప్రాయపడ్డారు.

9, 10 షెడ్యూలు సంస్థల ఆస్తులు, అప్పులు పంపకాల విషయంలోనూ పంచాయితీ తేలలేదు. ఉద్యోగుల మార్పిడిపైనా సమావేశంలో సుదీర్ఘ చర్చించారు. ఎక్సైజ్ శాఖకు సంబధించి ఎపికి అధికంగా చెల్లించిన 81 కోట్ల రూపాయల బకాయిల అంశం పరిష్కారమైంది. వాటిని తిరిగి చెల్లించినట్లు ఎపి వివరించింది. డ్రగ్స్ రవాణాపై రెండు రాష్ట్రాలపోలీసు, ఎక్సైజ్‌శాఖలతో జాయింట్ కమిటీ వేయాలని రెండు రాష్ట్రాల సిఎస్ అధికారులు నిర్ణయించారు. మరో రెండు అంశాలపైనా ఏకాభిప్రాయం కుదిరింది. దీనిపై రెండు రాష్ట్రాలు ఒప్పందానికి రావాలనీ నిర్ణయిం >>2


వార్త

వ్యక్తులను బట్టి సమాజం తీరు ఉంటుంది. ముందు వ్యక్తి మంచి ఆలోచనలను, మంచి అలవాట్లకు మారాలి. అప్పుడే సమాజం బాగుంటుంది.

-లావోసు

# పులులకు కొరవడుతున్న భద్రత!

వన్యప్రాణుల సంరక్షణకు యేటా వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా కొందరు అధికారుల అవినీతి, నిర్లక్ష్యం వీటన్నింటిని మించిన రాజకీయ జోక్యంతో నిరుపయోగం అవుతున్నాయి. అరణ్యాలను స్మగ్లర్లు, వేటగాళ్లకు వదిలి కొందరు అధికారులు జనారణ్యానికే పరిమితం కావడంతో కాకులుదూరని కీకారణ్యాలుగా పేరొందిన ఎన్నో అడవులు మైదానాలుగా మారిపోతున్నాయి. ఈ అడవులనే స్థావరాలుగా చేసుకొని వాటి ఆధారంగా జీవనం సాగిస్తున్న పులులు, దుప్పులు, జింకలు, కణిజులు, అడవి పందులు ఇలా ఒక్కటేమిటి సమస్త వన్యప్రాణులు వేటగాళ్ల బారినుండి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి. అడవుల విధ్వంసం కారణంగా ఆహారం దొరకక జనారణ్యంలోకి వన్యప్రాణులు చొచ్చుకురావడం పెరిగిపోయింది. తెలంగాణలో గత నాలుగైదు రోజులుగా మళ్లీ పులుల సంచారం కలకలం రేపుతుంది. మహారాష్ట్ర అడవుల నుంచి వచ్చినట్టుగా భావిస్తున్న పెద్దపులి ఒకటి కొమరం భీమ్ జిల్లా గన్నారం అటవీప్రాంతంలో పత్తిచేలులో పనిచేసుకుంటున్న యువతిపై దాడిచేసి మెడకొరికి చంపింది. ఆ తర్వాత మరుసటి రోజు మరొక రైతుపై పులిదాడి జరిగింది. తీవ్రంగా గాయపడిన ఆ అన్నదాతను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అన్నింటికంటే ముఖ్యమైన వన్యప్రాణుల్లోకెల్లా పెద్దపులి ఆకర్షణీయమైన జంతువు. పులి ధైర్యానికి, శక్తికి ప్రతీకగా చెప్తారు. ప్రపంచవ్యాప్తంగా పులులలో ఉన్న తొమ్మిది ఉపజాతుల్లో కాస్పియం, జావా, బాలి జాతులు ఇప్పటికే కనుమరుగయ్యాయి. బెంగాల్, సైబీరియా, సుమత్రా పులులు గుర్తింపు స్థాయిలో ఉన్నట్లు చెప్తారు. ఒకప్పుడు తూర్పు, దక్షిణ,ఆగ్నేయాసియా ప్రాంతమంతా విస్తరించి ఉన్న పులులు నేడు భారత్, రష్యా, నేపాల్, చైనా, బంగ్లాదేశ్, భూటాన్, మలేషియా, మయన్మార్, థాయిలాండ్, ఇండోనేషియా, కంబోడియా, లావోస్, వియత్నాం, తదితర దేశాలకే పరిమితమయ్యాయి. ఇరవై శతాబ్దం ఆరంభంలో ప్రపంచవ్యాప్తంగా లక్షకుపైగా ఉన్న పులుల సంఖ్య ప్రస్తుతం నాలుగువేలకు పడిపోయింది. ఇలాగే పరిస్థితి కొనసాగితే పులులు పూర్తిగా అంతరించే ప్రమాదం ఉందని, ఉన్న జాతులను గుర్తించి 2022 నాటికి రెట్టింపు చేయాలని 2010 రష్యాలో జరిగిన ప్రపంచ వ్యాఘ్ర సదస్సులో నిర్ణయించారు. అన్నింటికంటే చీతా సంతతి దాదాపు అంతరించే పరిస్థితికి చేరుకున్నది. దేశంలో 1952లో చివరిగా చీతా కన్పించిందని ఆ తర్వాత ఎక్కడా దాని జాడ లేకపోవడంతో అంతరించిన జాతిగా కేంద్రం ప్రకటించింది. ఇటీవల భారత్‌లో చీతాజాతిని అభివృద్ధి చేసేందుకు ప్రాజెక్టులో చీతాలో భాగంగాఆఫ్రికా నుంచి ఇరవై చీతాలను, మధ్యప్రదేశ్‌లోని కునోనేషనల్ పార్కుకు తీసుకువచ్చింది. అనారోగ్య కారణంగా కొన్ని, మరికొన్ని ఇతర కారణాలతో ఎనిమిది చీతాలు అసువులు బాశాయి. వాస్తవంగా చూస్తే మనదేశంలోనే ఒకప్పుడు అధిక చీతాలు నివసించే భారత్ వాటి అనుకూల ప్రదేశంగా కూడా చెప్తారు. కానీ ఇక్కడ వాటికి భద్రత కరవైంది. స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశంలో దాదాపు నలభైవేలకు పైగా పులుల సంఖ్యఉన్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. కానీ ఆ తర్వాత వేటకారణంగా క్రమేపీ తగ్గుముఖం పట్టాయి. ఆదిమానవుడి జీవనం వేటతోనే ఆరంభమైనట్లు చరిత్ర ఆధారాలు వెల్లడిస్తున్నాయి. రాజుకాలంలో వేటను సరదాగానో, తమ ప్రతిష్టకోసమో కొనసాగించారు. పులులను వేటాడి చంపితే ఎంతో గౌరవ ప్రతిష్ట లభించిన్నట్లు భావించేవారు. 1526నుండి 1857 వరకు వేట విల్లంబులతోనే జరిగినట్లు ఆధారాలున్నాయి. ఆ తర్వాత మనదేశానికి వచ్చిన బ్రిటిష్‌వారి కాలంలో వేట మరింత సులభం అయింది. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత వేటకు అడ్డూఅదుపు లేకుండాపోయింది. దీంతో 1972 ప్రాంతానికి పులులసంఖ్య కేవలం మూడువేలకు తగ్గిపోయింది. అప్పటికే పులుల్లో కొన్ని జాతులు అంతరించిపోయాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే అసలు పులుల జాతే ఆనవాళ్లు లేకుండా అంతరించిపోతుందని ఆందోళన వ్యక్తం కావడంతో ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని 1972 సంవత్సరంలో ప్రవేశపెట్టడం జరిగింది. వేటాడాన్ని నిషేధించడంతోపాటుపులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేక పథకాలు చేపట్టారు. అందులో భాగంగానే 1973లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఇరవైమూడు టైగర్ ప్రాజెక్టులను ప్రారంభించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శ్రీశైలం వద్ద ఒక ప్రాజెక్టు ప్రారంభమైంది. ఆ ప్రాజెక్టులపై ఇప్పటివరకు కొన్నివేల కోట్ల రూపాయలు వెచ్చించినా ఆశించిన ఫలితాలు లభించడం లేదు. వాస్తవానికి ప్రతి పులి జంట మూడేళ్లకు నాలుగు పులులను ఉత్పత్తి చేస్తుంది. అందులో సగం బతికినా ఈపాటికి వేలసంఖ్యలో సంతతి పెరగాల్సి ఉంది. కానీ పరిస్థితి అలా లేదు. దానికి వేటతోపాటు అడవుల నరికివేత, విధ్వంసం పులులకు ప్రాణసంకటంగా మారిం ది. పులికి వారానికి ఒక జంతుకావాలి. అంటే యేడాదికి యాభై నుండి అరవై జంతువులు అవసరం అవుతాయి. అంటే పులి తిరిగే ఆ ప్రాంతంలో కనీసం ఐదారువందల జంతువులు ఉండాలి. అడవులు అంతరించిపోతుండడంతో జింకలు, దుప్పులు లాంటిగిట్టలున్న జంతువులే పులికి ఆహారం. అవసరమయ్యే వన్యప్రాణులసంఖ్య తగ్గిపోతున్నది. ఆహారం దొరక్క జనారణ్యంలోకి వచ్చేస్తున్నాయి. మరొకపక్క తుపాకులతోనేకాకుండా క్రిమిసంహారకమందులతో ఆహారాన్ని కలిపి ఎరగా వేసి చంపే కార్యక్రమం కూడా మొదలుకావడంతో పులుల వధ సులభతరం అయింది. ఇప్పటికైనా పాలకపెద్దలు కళ్లుతెరవాలి. వన్యప్రాణుల రక్షణకు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే చట్టాన్ని సవరించి మరింత భద్రత కల్పించాలి.



మిక్కిలి ధనం కానీ, గొప్ప విద్య కానీ, గొప్ప అధికారం కానీ పొందినప్పటికీ గర్వం లేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.

ప్లినీ



వాగ్దానం చేయడానికి వెనుకాడే వ్యక్తి, చేసిన వాగ్దానాన్ని తప్పక నిలబెట్టుకుంటాడు.

డబ్ల్యు.ఎమర్సన్

# చెరకు రైతుల రాయితీలపై వివక్ష దేనికి?

**మిల్లుల యజమానులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకన్నా తక్కువ ఇస్తూ రైతాంగాన్ని దోచుకుంటున్నారు. సకాలంలో డబ్బులు ఇవ్వకుండా రైతాంగాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. సంవత్సరాల తరబడి వేలాదిరూపాయలు రైతులకు బకాయిలుపెట్టారు. ప్రస్తుతం 5వేలకోట్ల దాక రైతులకు చెల్లించాల్సిన బకాయిలున్నాయి. కేంద్రప్రభుత్వం రైతాంగా నికి మిల్లు ఇవ్వాల్సిన డబ్బులు ఇచ్చేలా చర్యలు తీసుకోకుండా మిల్లు యజమానుల ప్రయోజనాల కోసం తానే హామీ ఉండి వేలాది కోట్లు బ్యాంకుల నుంచి అప్పులు ఇప్పించింది. రైతాంగం మాత్రం అప్పుల్లో కూరుకుపోయారు.**

బొల్లిముంతసాంబశివరావు

రైతాంగ ప్రయోజనాలను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది. పంటలకు న్యాయమైన ధరలు ప్రకటించకపోవటం, విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ధరలు పెంచటం, ఎరువుల ధరల నిర్ణయ అధికారం ఎరువుల కంపెనీలకే ఇవ్వటం, పోషకాలను బట్టి ఎరువుల సబ్సిడీ ఇవ్వటం, ధాన్యసేకరణ నుంచి ఎఫ్సిఐని తప్పించటం, వ్యవసాయరంగంలోకి బహుళజాతి సంస్థలకు అవకాశం కల్పించటం, ల్యాండ్టైటిల్యాక్టేరుతో భూముల సర్వేచేయించి కార్పొరేట్లకు భూములు కట్టబెట్టటం, రైతుల మోటార్లకు కరెంట్మీటర్లు బిగించమని రాష్ట్రాలకు చెప్పటం లాంటి చర్యలు ఇప్పటికే అమలుచేసింది. తాజాగా చెరకు రైతులకు ప్రయోజనంగా ఉన్నవాటిని ఉపసంహరిస్తూ ఆర్డర్జారీ చేసింది. కేంద్రప్రభుత్వ విధానాల వల్ల చెరకు రైతాంగం తీవ్రసంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. ఆ సంక్షోభం ఇంకా ఎక్కువ అయ్యేలా కేంద్రంలోని వినియోగదారుల వ్యవహారాలు, ఆహార,ప్రజాపంపిణీ మంత్రిత్వశాఖ 1966 షుగర్ (నియంత్రణ) ఆర్డర్మరియు 2018 నాటి చక్కెర నియంత్రణ ఆర్డర్ను కలిపి దిషుగర్ (నియంత్రణ) ఆర్డర్ 2024 ముసాయిదాను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఉత్పత్తిప్రక్రియలో సాంకేతిక పురోగతి, పరిశ్రమలో మార్పులను పేర్కొంటూ 2024 ముసాయిదా విడుదల చేసినట్లు చెప్పింది. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరపొందటానికి పంచదార రికవరీ రేటును8.5 నుంచి 10కి కొత్త ముసాయిదాలో పెంచటం జరిగింది. భారతదేశంలో రికవరీ రేట్రీడింగ్సు సక్రమంగా తెలిపే మిషన్లులేని కారణంతోపాటు, రికవరీని పెంచే నాణ్యమైన విత్తనం అందకపోవటం వల్ల కొత్తముసాయిదాలో పేర్కొన్న 10 రికవరీ రేటురాని పరిస్థితుల్లో రైతులు మద్దతు ధర పొందలేరు. దేశంలో పంచదార రికవరీ 9కి మించి ఎప్పుడు రాలేదు. 2024 నవంబర్ మొదటివారంలో 8.82 మాత్రమే ఉంది. బ్రెజిల్లాంటి కొన్నిదేశాల్లో 11 నుంచి 14పైగా పంచదార రికవరీ వస్తుంది. షుగర్( నియంత్రణ)ఆర్డర్ 1966 లోని సెక్షన్5ఎ, చక్కెర మిల్లుల ద్వారా వచ్చే లాభాల నుండి అదనపు ధరవాటా పొందేందుకు రైతులకు వీలు కల్పించింది. ఇప్పుడు ఆ నిబంధన తొలగించటంతో లాభాలను పంచకుండా తప్పించుకుంటున్న మిల్లులకు వరంలా దొరికింది. ప్రభుత్వం ప్రకటించిన ధరతోపాటు, రాష్ట్రప్రభుత్వాలు అదనంగా సలహా(ఎస్ఏపీ) ధరను ప్రకటించటానికి 1966 ముసాయిదాలో వీలుకల్పించిన నిబంధనను కూడా కేంద్రప్రభుత్వ కొత్త ఆర్డరు ముసాయిదా తొలగించింది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక మరికొన్ని రాష్ట్రాలు 2 నుండి5 వందల వరకు సలహాధరను ప్రకటిస్తున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా కొన్నిసంవత్సరాలు 200 సలహాధరను ప్రకటించింది. కొత్తషుగర్ (నియంత్రణ) ఆర్డరు ప్రకారం రాష్ట్రాలు సలహాధరను ప్రకటించలేవు. చక్కెర మిల్లులు బ్యాంకుల్లో తనఖా పెట్టిన పంచదార అమ్ముకోవటానికి కేంద్రప్రభుత్వ అనుమతి తప్పక కొత్త ముసాయిదాలో పేర్కొన్నారు. ఫలితంగా చెరకు కొనుగోలు చేసిన 14రోజులలోపు మిల్లులు డబ్బులు చెల్లించాలన్న నిబంధన నిరుపయోగంగా మారింది. రైతులకు డబ్బులు ఎప్పుడు చెల్లించాలన్న అధికారం మిల్లులకుదక్కింది. చెరకు విక్రయ డబ్బులు పొందటానికి మిల్లర్ల దయపై రైతులు ఆధారపడాల్సి వస్తుంది. ప్రపంచంలోని 195దేశాల్లో 124దేశాలు చెరకు పండిస్తున్నారు. భారతదేశంలో 50 లక్షల ఎకరాల్లో చెరకు సేద్యం జరుగుతున్నది. చక్కెర



తయారీ పరిశ్రమలకేకాకుండా, కాగితం, మద్యం, పశువుల దాణా,రసాయనాల తయారీకి ముడిపదార్థాల ఉత్పత్తిని చెరకు సేద్యం అందిస్తుంది. ఎకరాకి సగటు దిగుబడి30 టన్నులు వస్తుంది. ఎకరాకు సేద్యానికి అన్నిరకాల సేద్యపు ఖర్చు లక్షదాకాఉంది. కౌలురైతుకు అదనంగా మరో20 వేలు ఖర్చుగాపెట్టాలి. నీతి అయోగ్ నివేదిక ప్రకారం దేశంలోని వ్యవసాయ పరిశ్రమల్లో చక్కెరపరిశ్రమ రెండవ పెద్ద పరిశ్రమ. చక్కెర ఉత్పత్తిలో బ్రెజిల్ మొదటిస్థానంలో ఉండగా,భారత్ రెండవస్థానంలో ఉంది. ఆంధ్రప్రదేశ్లో5.60 లక్షల ఎకరాల్లో రైతులు చెరకుసాగుచేస్తున్నారు. దేశంలో లక్షలాది రైతుకుటుంబాలకు జీవనోపాధిగా ఉండి, ఎందరికో ఉపాధికల్పిస్తూ, పెద్దమొత్తంలో విదేశీమారకద్రవ్యాన్ని దేశానికి అందిస్తున్న చెరకు రైతాంగం ఎడలకేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా చెరకు సేద్యం నేడు తీవ్రసంక్షోభంలో ఉంది. కేంద్రప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధరచెరకు రైతులకు ఏమాత్రంమేలుచేయ లేదు. దిగుబడి ఎకరాకు30 టన్నులు. ప్రభుత్వం చెప్పే క్వింటాల్ చెరకు ఉత్పత్తిఖర్చు157 రూపాయలు. వాస్తవ ఖర్చు305 రూపాయలు. కేంద్రంప్రకటించినక్వింటాల్ మద్దతుధర350 రూపాయలు. స్వామినాధన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం వాస్తవ ఖర్చుపై 50 పెంచితే 450ప్రకటించాలి. 10పంచదార రికవరీ వచ్చేచెరకుకి మాత్రమే ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుంది. అంతకన్నా తక్కువ రికవరీ వస్తే తగ్గినదాని ప్రకారం మద్దతుధరలో కోతపడుతుంది. మద్దతుధరప్రకారం 30 క్వింటాళ్లు వచ్చిన రైతుకు లక్షా,ఐదువేల ఆదాయం వస్తుంది. ఈ ఆదాయం సొంతభూమి రైతులకు ఖర్చులకు సరిపోవటం లేదా నామమాత్రపు మిగులుఉంటుంది. కౌలుకు రెతులకు పెట్టుబడి కూడా రాదు. టన్నుచెరకుద్వారా280 కిలోల పంచదార లభిస్తుంది. కేజీ30 చొప్పున 8680 రూపాయలు వస్తుంది. మద్దతుధర ప్రకారం టన్ను చెరకు ద్వారా రైతుకు లభించేది 3500 రూపాయలు. మిల్లు యజమానులకు మిగులుతున్నది 5,180 రూపాయలు. ఎకరం చెరకుపైన మిల్లుయజమాని 1,60,580 రూపాయలు మిగులు పొందుతాడు. ఫ్యాక్టరీ ఖర్చుల కింద 50 వేలు తీసేసినా లక్షకుపైగా మిగులుతుంది. దేశంలో 453 చక్కెర మిల్లులుంటే, వాటిల్లో 252 సహకార రంగంలో,67 ప్రభుత్వరంగంలో ఉంటే,134 ప్రైవేట్ రంగంలోఉన్నాయి. సహకార, ప్రభుత్వపంచదార మిల్లును ప్రోత్సహించాల్సిన కేంద్ర ప్రభుత్వం, అందుకు విరుద్ధంగా వాటిని మూసివేయటం లేదా అమ్మివేయటం చేస్తున్నది. చెరకు రంగమంతా నేడు ఎక్కువగా ప్రైవేట్ పరిశ్రమల చేతుల్లోఉంది. రైతులు, ప్రైవేట్ మిల్లులకే 90శాతం చెరకు విక్రయిస్తున్నారు. మిల్లుల యజమానులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకన్నా తక్కువ ఇస్తూ రైతాంగాన్ని దోచుకుంటున్నారు. సకాలంలో డబ్బులు ఇవ్వకుండా రైతాంగాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. సంవత్సరాల తరబడి వేలాదిరూపాయలు రైతులకు బకాయిలుపెట్టారు. ప్రస్తుతం 5వేలకోట్ల దాక రైతులకు చెల్లించాల్సిన బకాయిలున్నాయి. కేంద్రప్రభుత్వం రైతాంగానికి మిల్లు ఇవ్వాల్సిన డబ్బులు ఇచ్చేలా చర్యలు తీసుకోకుండా మిల్లు యజమానుల ప్రయోజనాల కోసం తానే హామీ ఉండి వేలాది కోట్లు బ్యాంకుల నుంచి అప్పులు ఇప్పించింది. రైతాంగంమాత్రం అప్పుల్లో కూరుకుపోయారు. కేంద్రం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా చెరకు సేద్యం నష్టదాయకంగా మారటంతో చెరకు సేద్యఎడల రైతుల్లో విముఖత ఏర్పడి లక్షలాది ఎకరాల్లో సాగువిస్తీర్ణం తగ్గింది. ఫలితంగా 2022లో పంచదార ఉత్పత్తి 328.7లక్షల టన్నులుండగా 2023 నాటికి 311లక్షల టన్నులకు తగ్గింది. సేద్యాన్ని నష్టదాయకంగా మార్చి రైతాంగం సాగు నుండి తప్పుకునేలాచేసి, చెరకు పంటను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టి, పంచదారను విదేశాల నుంచి కేంద్రం దిగుమతి చేసుకోనుంది. ఇప్పటికే మూడు లక్షల టన్నులు దేశంలోకి దిగుమతి అయ్యింది. కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా యావన్మంది చెరకు రైతులు ఉద్యమించాలి. 2924 షుగర్ (నియంత్రణ) ఆర్డర్ ముసాయిదాను ఉపసంహరించాలని, టన్నుకు చెరకుకు 4,775రూపాయల మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేయాలి. •

# నిశ్శబ్ద విపత్తుగా మారుతున్న ప్యాకెట్ ఫ్రూట్ జ్యూస్!

డా బుర్ర మధుసూదన్ రెడ్డి

బహుళజాతి కంపెనీలు సువిశాల మాల్స్ ఏర్పాటు చేసి, ఆకర్షణీయ ప్రకటనలు కుమ్మరించి యువతను బుట్టలో వేసుకొని తమ ప్రాసెస్డ్ ప్యాకేజ్ ఫుడ్స్‌ను అమ్ముకోవడంతో నేడు ప్రజారోగ్యం గాల్లో దీపం అవుతున్నది. లవణాలు, కొవ్వులు, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న చిప్స్, కుర్‌కురే లాంటి ప్యాకెట్లతో పాటు పలు రకాల నిల్వ ఉంచిన పండ్ల రసాల ప్యాకెట్లు కూడా వినియోగదారుల ఆరోగ్యాన్ని మరో నిశ్శబ్ద విపత్తు వలె హరిస్తున్నాయి. దీనికి రుజువుగా తాజాగా విడుదలైన శాస్త్రవేత్తల అధ్యయన నివేదికలు నిలుస్తున్నాయి. రోజుకు పలు సార్లు కాఫీ సేవించినా, రెడీమేడ్ ప్రాసెస్డ్ ప్యాకెట్ పండ్ల రసాలు లేదా ఫిజ్జీ డ్రింక్స్ అతిగా సేవించినా తీవ్రమైన అనారోగ్యాలు, ప్రాణాపాయం కూడా కలగవచ్చుని తాజాగా విడుదలైన ఇంటర్‌స్ట్రోక్ రిసెర్చ్ ప్రాజెక్ట్ శాస్త్రవేత్తల బృందం అధ్యయనాలు స్పష్టం చేయడం రానున్న ప్రమాదానికి హెచ్చరికగా తీసుకోవాలి. ఒక వ్యక్తి దినసరి సగటున రోజుకు నాలుగు సార్లు కాఫీ సేవిస్తే 37 శాతం స్ట్రోక్ (పక్షవాతం) ముప్పు అవకాశాలు పెరుగుతాయని తేలింది. ఇలాంటి ఫ్రూట్ జ్యూస్ లేదా కాఫీలకు బదులు స్వచ్ఛమైన నీటిని సేవిస్తే ఉత్తమ ఫలితాలు ఉంటాయని సూచిస్తున్నారు. శీతల పానీయాలతో 22 శాతం, ప్యాకెట్ పండ్ల రసాలతో 37 శాతం వరకు స్ట్రోక్ అవకాశాలు పెరగడం కూడా గమనించారు. బ్లాక్ టీ చప్పరిస్తే 1829 శాతం స్ట్రోక్ అవకాశాలు తగ్గుతాయని కూడా సలహా ఇస్తున్నా పెద్ద అంతర్జాతీయ శాస్త్ర బృంద అధ్యయనం ప్రకారం మెదడుకు రక్తప్రసరణ పూర్తిగా జరగనప్పుడు లేదా ఆగిపోయినప్పుడు ఇస్కిమిక్ స్ట్రోక్ లేదా మెదడులో రక్తం గడ్డకట్టినప్పుడు మెదడు కణజాలం దెబ్బతిని హెమరేజిక్ స్ట్రోక్ వస్తుందని అంటున్నారు. 27 దేశాలకు చెందిన 27,000 మందిని



ఎంపిక చేసుకొని అతి పెద్ద అంతర్జాతీయ అధ్యయన సంస్థ అధ్యయనం చేయడంతో వీరిలో 13,500 మంది తొలి స్ట్రోక్ అనుభవించారని తేలింది. ప్రాసెస్డ్ ఫ్రూట్ ఫిజ్జీ డ్రింక్స్‌లో కృత్రిమ షుగర్స్, ఎక్కువ కాలం నిలువ ఉండడానికి వాడే ప్రిజర్వేటివ్స్ అధిక మోతాదులో ఉంటాయని, ఈ రసాలను రోజుకు రెండు లేదా అంత కన్న ఎక్కువ సార్లు సేవిస్తే 22-37 శాతం స్ట్రోక్ అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఇలాంటి పానీయాలను మహిళలు సేవిస్తే ప్రమాదం మరింత అధికంగా ఉంటుందని కూడా స్పష్టం చేస్తున్నారు. రోజుకు 7 గ్లాసుల నీరు తాగితే రక్తం గడ్డ కట్టడం వల్ల వచ్చే స్ట్రోక్స్ తగ్గుతాయని కూడా సలహా ఇస్తున్నారు. రోజుకు 3 నుంచి 4 కప్పుల బ్లాక్ టీ తాగిన వారిలో 29 శాతం స్ట్రోక్ అవకాశాలు తగ్గుతాయని, అదే విధంగా రోజుకు 3 నుంచి 4 కప్పుల గ్రీన్ టీ సేవిస్తే 27 శాతం స్ట్రోక్ అవకాశాలు తగ్గుతాయని తేలింది. టీలో పాలను కలిపినపుడు ఆరోగ్య ప్రయోజనాలు తగ్గుతాయని కూడా తేల్చారు. నీటిని క్రమం తప్పకుండా రోజంతా తాగడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని కూడా సలహా ఇస్తున్నారు. శీతల పానీయాలు, నిలువ ఉంచిన రెడీ మేడ్ ప్యాకెట్ పండ్ల రసాలు, కాఫీ, పాలతో కూడిన టీల వాడకాన్ని తగ్గిస్తే ఉత్తమమని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పండ్ల రసాల్లో తాజాగా మార్కెట్‌లో లభించే సీజనల్ ఫ్రూట్స్‌ను నేరుగా తీసుకోవడం లేదా ఇంట్లోనే వాటి రసాలను తయారు చేసుకొని వెంటనే సేవించడం అత్యుత్తమ మార్గమని గమనించాలి. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆహారపు అలవాట్లే ఆరోగ్యానికి పునాదులని గమనించి ఉత్తమమైన జీవన విధానంతో నిండు నూరేళ్లు చురుకుగా జీవితాన్ని కొనసాగించడానికి ఉపకరించే సమతుల పోషకాహారం తీసుకుంటూ, పిల్లలు/యువతకు మార్గనిర్దేశనం చేస్తూ దేశాభివృద్ధికి తోడ్పడదాం, యువ భారతాన్ని వికసిత్ భారత్‌గా మార్చుదాం. •

# వాహనాల స్క్రాప్ పాలసీ కఠిన తరం చేయాలి



మేకిరి దామోదర్

మానవులు మెరుగైన పర్యావరణ పరిస్థితుల్లోనే శారీరకంగా, మానసికం గా, ఆరోగ్యంగా ఉంటేనే దేశాభివృద్ధికి తోడ్పడుతారు. ఆధునిక నాగరికత, టెక్నాలజీ సమాజ, పర్యావరణహితాన్ని కోరుకోవాలి. వ్యక్తిగత సౌలభ్యం, సౌక ర్యం కోసమో ఉమ్మడి బాధ్యతలు విస్మరిస్తున్న తీరును చూస్తున్నాం. కాలం చెల్లిన వాహనాలతో వాయు కాలుష్యం, ఫిట్నెస్ లేక జరుగుతున్న ప్రమాదాల ఎన్నో. మన ఆర్థిక స్తోమ తను బట్టి నూతన వాహనాలను ప్రయాణ సౌలభ్యం కోస మో,సమయం ఆదా కోసమో సౌకర్యవంతమైన ప్రయాణం కోసమో బైకులు, కార్లు, ఆటోలు, ఫోర్‌వీల్స్, సిక్స్‌వీల్స్ తదితర వాహనాలను రవాణా కోసం కొనుగోలు చేస్తుం టాం. ఇలా మనం కొత్త వాహనం కొన్నప్పుడు రవాణాశాఖ 15 సంవత్సరాలకే అనుమతిస్తూ రిజిస్ట్రేషన్ చేస్తుంది. తరువాత కూడా తిరగాలంటే రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసుకోవాలి. ఫిట్‌గానే ఉందా! లేదా? నిర్ధారించి రవాణాశాఖ అనుమతిస్తుంది. 15ఏళ్లు దాటిన వాహనాలకు ఫిట్నెస్‌తగ్గి ప్రమాదాలకు ఆస్కారం అధికంగా ఉంటుంది. వీటి నుండి పొగ అధికంగా వస్తూ పర్యావరణంపై తీవ్రప్రభావం పడుతుంది. ఈ నేపథ్యంలో జీవితకాలం దాటిన బండ్ల(వాహనాల)కుఫిట్నెస్ పరీక్షలతో పాటు గ్రీన్ టాక్స్‌ను రవాణాశాఖ విధిస్తుంది. పేరుకు నిబంధనలు ఉన్నా ఇలాంటి వాహనాలను తనిఖీలు చేయడం లేదు, రోడ్లపై యధేచ్ఛగా తిరుగుతున్నాయి. ఫిట్నెస్ సమస్య, కాలుష్యం అధికంగా వెదజల్లే కాలం చెల్లిన వాహనాలు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలతో కూడిన (జిహెచ్ఎంసి) పరిధిలో 23,86,641అంటే 57శాతానికి పైగా ఉన్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ పరిస్థితుల నుంచి బయటపడడానికి ఈమధ్య రవాణాశాఖ 'స్క్రాప్ పాలసీ'ని తీసుకువచ్చింది. కాలం చెల్లిన వాహనాన్ని ఇస్తే కొత్త బండి జీవిత పన్ను, త్రైమాసిక పన్నుపై నిర్ణీత శాతం మినహాయింపు ఇస్తామని పేర్కొంది. అయితే ఈ తుక్కు విధానం స్వచ్ఛందమేనట. ఇలాంటి వాహనాలతో తలెత్తే సమస్యను వీలైనంత తగ్గించేందుకు మరో కీలక నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తుందని తెలుస్తోంది. 15ఏళ్లు దాటిన వాహనాల్ని రోడ్లపై తిరగనీయకుండా ప్రత్యేక విధానం తీసుకొస్తామని సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో జరిగిన (ఏఎంవిఐ)ల నియామకపత్రాల పంపిణీ కార్యక్రమాలు చెప్పారు. కాలం చెల్లిన వాహనాల



విషయంలో ఢిల్లీ ఇతర రాష్ట్రాల్లో ఎలాంటి విధానంఉందో సాధకబాధకాలు ఏంటో అన్న విషయంపై దృష్టి పెట్టనున్నట్లు రవాణా శాఖలో కీలక అధికారులు అంటున్నారు. గ్రీన్స్‌టాక్స్ పెంచడంతో సహా పలు ఇతర ప్రతిపాదనలపై చర్చిస్తున్నట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్రంలో కాలం చెల్లిన వాహనాల సంఖ్య భారీగా పెరిగిపోతుంది. అన్నిరకాలవి కలిపి అక్టోబర్ ఆఖరి నాటికి ఏకంగా 41.86లక్షల వాహనాల జీవితకాలం ముగిసింది. ఇందులో ద్విచక్ర వాహనాలే ఏకంగా 31.36లక్షలు(75.38)ఉన్నాయి. ఆ తర్వాత అన్నిరకాల కార్లు కలిపి 5,53,777 ఉన్నాయి. రాష్ట్రంలో రహదారి ప్రమాదాల్లో నిత్యం 20మంది చనిపోతున్నారు. ఈ ప్రమాదాల్లో ఫిట్‌నెస్ లేని వాహనాల ప్రభావం కూడా ఉంది. ఈ నేపథ్యంలో 15ఏళ్లు దాటిన వాహనాల విషయంలో ప్రభావంతంగా ఉండేలా తాజాగా నూతన విధానం తీసుకుని రావడంపై రాష్ట్రప్రభుత్వం దృష్టి సారించింది. ఈ పరిణామం అభినందనీయమే అయినప్పటికీ రవాణా వాహనాలు సాధారణంగా ఎనిమిదేళ్ల వరకే ఫిట్‌గా ఉంటాయి. కానీ రాష్ట్రంలో ఏకంగా 4.15లక్షల రవాణా వాహనాలు 15ఏళ్లు దాటినా రోడ్ల పైన తిరుగుతున్నాయి. రవాణా వాహనాలు 15 ఏళ్లు దాటినవి ఆటో రిక్షాలు: 1,14,933, కాంట్రాక్టు క్యారేజీలు 4,375, బడి,కళాశాల బస్సులు 5,824, గూడ్స్‌క్యారేజీలు 1,81,387,మ్యాక్స్ క్యాబులు 4,609, మోటార్ క్యాబ్లు 24,111, ప్రైవేట్‌సర్వీస్ వాహనాలు 1,542, ఇతర వాహనాలు4,683, స్టేజి క్యారేజీలు 6,869, ట్రాక్టర్లు, ట్రైలర్లు 66,787, జీవితకాలం దాటినవి రవాణా వాహనాలు, 4,15,131, వ్యక్తిగత వాహనాలు 37,71,606, ఇక 15ఏళ్లు దాటిన వ్యక్తిగత వాహనాలు ఆటో రిక్షాలు 1,026, కార్లు 5,25,057, మోటార్ సైకిల్ 31,36,599, ఇతర వాహనాలు, 24.904ట్రాక్టర్లు,ట్రాలర్లు 84,020. ఇలా జీవితకాలం దాటిన, 15ఏళ్లు దాటిన వాహనాలపై కాలయాపన చేయకుండా కాలం చెల్లిన వాహనాలు రోడ్లపై తిరగకుండా గ్రీన్‌టాక్స్ పెంపుతోసహా కాలం చెల్లిన వాహనాల 'స్క్రాప్ పాలసీ' ప్రతిపాదనలు కఠినతరం చేయాల్సిన అవసరంఉంది. మనిషి వస్తు వినిమయ ప్రపంచంలో జీవిస్తున్నప్పటి వాటి జీవితకాల పరిమితి మేరకే వాడుకోవాలి. అంతకంటే ఎక్కువకాలం వాడుకుంటే సభ్యసమాజానికి, పర్యావరణానికి పూడ్చలేని నష్టం చేసినవారవుతారు. నిజ జీవితంలో బాధ్యతగా ఉండటం ప్రధాన కర్తవ్యంగా భావించాలి. కానీ చాలామంది ఇతరుల బాధ్యతలను గుర్తుచేస్తారు. కానీ ఎవరి బాధ్యతలను వారు తూ.చ తప్పకుండా అమలు చేయాలనే సోయి చాలా అవసరం. ఈ నిర్ణయం వల్ల పర్యావరణంలో కాలుష్యాన్నితగ్గించడం. అలాగే ప్రతినిత్యం జరిగే ఫిట్నెస్‌లేని వాహనాల ప్రమాదాలకు అడ్డుకట్ట వేయబడుతుంది. ఈ మానవ నిరక్ష్యానికి తోడు ప్రభుత్వాల ఉదాసీనత వీడి వెంటనే పాలకులు, పాలితులు కట్టుదిట్టమైనకార్యాచరణతో కాలం చెల్లిన వాహనాలు రోడ్లపైన తిరగకుండా ఉంటేనే సమాజ పర్యావరణ హితాన్ని కోరుకున్న వారవుతారు. •

# ప్రజావాక్కు



## మాటలకే పరిమితం!

రాష్ట్రముఖ్యమంత్రితాజాగా రేషన్ బియ్యం వ్యాపారులను వదలం అంటూ హెచ్చరిక జారీ చేశారు!ఏదైనా అక్రమాలుబయటపడిన సందర్భంలో ఇలాముఖ్యమంత్రి హెచ్చరికలు జారీ చేయడం, ప్రజలు నవ్వుకోవడం పరిపాటి అయింది! ఈహెచ్చరికల తంతు ఎన్నికల ముందు నుంచి జరుగుతూనే ఉంది! చర్యలు మృగ్యం! గత ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్1పరీక్షల్లో భారీ అవకతవకలు జరిగాయి, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత సి.బి.ఐ. విచారణ జరిపిస్తామన్నారు. ఆరు నెలలు గడిచినా ఆ ఊసే ఎత్తడం లేదు! ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి కాకినాడ రేవులో అక్రమంగా రవాణా అవుతున్న బియ్యం విషయంలో అధికారయంత్రాంగంమొత్తం అక్రమవ్యాపారులతో కుమ్మక్కయ్యారని వాపోతుంటే ముఖ్యమంత్రి వ్యాపారులను వదలం అని ప్రకటన చేయడం చోద్యంగా ఉంది! ఇలా అయితే ప్రజా విశ్వాసాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## కేంద్ర ప్రభుత్వ సంస్థలపై నమ్మకం ఎలా?

కేంద్ర ప్రభుత్వ రంగసంస్థ అయిన భారత సౌర విద్యుత్ సంస్థ(సెకి) ఆంధ్రప్రదేశ్ గత ప్రభుత్వంలో చేసుకున్న అన్ని ఒప్పందాలను ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు బహిర్గతం చేయాలి. అందులో జరిగిన మోసాలు ప్రజలకు వివరించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. సెకి ప్రైవేట్ కార్పొరేట్ సంస్థ అయిన అదాని స్వప్రయోజనాల కోసం వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలతో కుమ్మక్కై విద్యుత్తు విక్రయ ఒప్పందాలు చేసుకునే వ్యాపార సంస్థలా మారింది. ఇతర సంస్థలచేవిద్యుత్తు తయారుచేయించి దాన్ని డిస్కంలకు అమ్ముతూ యూనిట్‌కు ఏడు పైసలు కమీషన్ తీసుకోవడం దారుణం.

-పద్మనాభుని మణిదీప్,ఊటుకూరు,ఎన్టీఆర్ జిల్లా

## దేవాలయాల అభివృద్ధి

తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి వేములవాడ వంటి దేవాలయాల అభివృద్ధిని సేవారంగం అభివృద్ధిగా చూడాలి ఈ దేవాలయాల అభివృద్ధి వల్ల సేవారంగం అబివృద్ధి చిన్న చిన్న వ్యాపారాల అభివృద్ధి సాధ్యం అవుతుంది. దీనికి ప్రధానమంత్రి విధి వ్యాపారుల బాసట పథకం జోడిస్తే మరింత అభివృద్ధి సాధ్యం అవుతుంది.

-భారత అవినాష్, జనగామ

## యూనివర్సిటీలపై దృష్టి పెట్టాలి

విద్యార్థుల భవితకు యూనివర్సిటీలు మార్గదర్శకాలు. మరి నేడు కొన్ని యూనివర్సిటీలో అక్రమాలు చోటు చేసుకోవడం శోచనీయం. నగరంలో హిందీ మహా విద్యాలయలో అవకతవకలు జరిగాయని తెలిసింది. ఫలితంగా ఆ కాలేజీకి యుజిసి గుర్తింపు రద్దు చేసింది ప్రభుత్వం. ఉస్మానియా యూనివర్సిటీ కూడా ఆ కాలేజీకి తమ అనుసంధానాన్ని తొలగించినట్టు ప్రకటించింది. విద్యార్థులు ఎంతో మంది ఈ కళాశాలలో చదువుతున్నారు. మరి నేడు వారి పరిస్థితి ఏంటి? ఆ కాలేజీ చేసిన అక్రమాలకు విద్యార్థులు బలి అవ్వడం ఎంత వరకు సమంజసం. అలాగే ఇటీవలి కోటీలో మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం జరిగింది. ఇది ఎంతో గొప్పనిర్ణయం. కానీ ఆ యూనివర్సిటీకి యుజీసి గుర్తింపులేకపోవడం దురదృష్టకరం.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## స్వర్ణాంధ్ర విజన్ 2047

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి2047కు నూరేళ్లు పూర్తి అవుతాయని, శతాబ్ది కాలంలో ఏం చేశామో గర్వంగా చెప్పుకోవాల్సిన అవసరం మనపై ఉందని ముగిసిన శాసనసభ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి టెక్నాలజీ అంటే ప్రాణం. తాజాగా స్వర్ణాంధ్ర విజన్2047ని తమ ప్రభుత్వ లక్ష్యంగా నిర్దేశించుకున్న ఆయన ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల జీఎస్డీపీ, 43వేల డాలర్ల కంటేఎక్కువ తలసరిఆదాయం ఉన్న రాష్ట్రంగా మార్చాలనుకుంటున్నారు. 2047 నాటికి తలసరి ఆదాయంలో ఏపీ నెంబర్ వన్ కావాలన్న రాష్ట్రముఖ్యమంత్రి లక్ష్యం అభినందనీయం.

-దాసం వెంకటరెడ్డి,బెంగుళూరు

## భారత్‌తో సత్సంబంధాలు

బంగ్లాదేశ్‌లో యూనస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హిందువులపై అరాచకాలు మరింత అధికమయ్యాయి. వీటిని ప్రతిఘటిస్తూ శాంతియుతంగా పోరాటాన్ని సాగిస్తున్న ఇస్కాన్ అయిన చిన్మయి కృష్ణదాస్ ను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ ఆర్.ఎస్.ఎస్. జనరల్ సెక్రటరీ దత్తాత్రేయ హోసబలే బంగ్లా ప్రభుత్వానికి విన్నవించారు. భారత ప్రభుత్వం కూడా ఈ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ కృష్ణదాస్‌ను వెంటనే విడుదల అయ్యే ప్రయత్నం చేయాలి. ఏ ప్రభుత్వం ఏర్పడినా భారత్‌తో సత్సంబంధాలు నెరపాలి.

- ఎన్. రామలక్ష్మి సికింద్రాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అత్యంత ఎత్తులోకి ఉపగ్రహ ప్రయోగం



ప్రోబా-3 మిషన్ వద్ద శాస్త్రవేత్తలు

## పిఎస్ఎల్వి సి-59 రాకెట్ ద్వారా రేపు మధ్యాహ్నం శ్రీహరికోట నుంచి...

### యూరోపియన్ స్పేస్ ఏజన్సీకి ఇస్రో సహకారం

### నేటి మధ్యాహ్నం నుంచే కౌంట్‌డౌన్

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 2 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత్ మరో ప్రతిష్టాత్మక రాకెట్‌ను నింగిలోకి పంపించేందుకు సిద్ధమవుశిండతోంది. ఈ నెల 4న సాయంత్రం 4.08 గంటలకు శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్వి సి-59 రాకెట్ ప్రయోగించేందుకు శాస్త్రవేత్తలు తుది ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇటీవల బంగాళా ఖాతంలో ఫెంగల్ తుపాను కారణంగా మారిన వాతావరణ పరిస్థితులు రాకెట్ ప్రయోగానికి తాత్కాలిక అంతరాయం కలిగిస్తాయని పలు సందేహాలు ఉన్నప్పటికీ సోమవారం సాయంత్రానికి గాలులు తగ్గిపోవడంతో రాకెట్ ప్రయోగం నిర్ణీత సమయానికి జరిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సోమవారం ఎంఆర్ఆర్ సమావేశం, అనంతరం ఎల్ఎబి సమావేశాలు సీనియర్ శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇప్పటికే లాంచ్ రిహార్సల్స్ పూర్తయ్యాయి. షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి రిహార్సల్స్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఇదిలావుంటే ఈ రాకెట్ ద్వారా యూరోపియన్ స్పేస్ఏజన్సీకి చెందిన ప్రోబా-3 మిషన్‌ను ప్రయోగిస్తున్నారు. సూర్య పరిశోధనల కోసం ఇందులో రెండు ఉపగ్ర హాలను అమర్చారు. ఈరాకెట్‌ను ఇస్రో రూపొందించింది. ఉపగ్రహం ఇతర దేశాల సౌకర్యం కోసం మన ప్రయోగ వేదిక నుంచి ప్రయో గిస్తున్నారు. పిఎస్ఎల్వి సి-59 రాకెట్ ప్రయోగ సమయంలో 44.5 మీటర్ల ఎత్తు ఉండగా, నాలుగు దశలు కలిపి 320 టన్నుల బరువు కలిగి ఉంది. షార్‌కు పిఎస్ఎల్వి ప్రయోగాలు కొత్త కాకపోయినప్పటికీ ఒకే మిషన్‌లో రెండు ఉపగ్రహాలను దాదాపు ఒకే కక్ష్యలోకి చేర్చడం ఇది ప్రథమం. దీనికితోడు గతంలో ఎన్నడూ లేని విధంగా భూమికి 60,530 కిలోమీటర్ల అపోజి కక్ష్యలో ఈ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టాల్సి ఉంది. భూమికి 600 కిలోమీటర్ల పెరిజి, 60,530 కిలోమీటర్ల అపోజి కక్ష్యలో ఈ ఉపగ్రహం పరిభ్రమించి యూరోపియన్ దేశాలకు అవసరమైన సమాచారం అందిస్తుంది. 550 కిలోగ్రాముల బరువు ఉన్న ప్రోబా3లో అత్యంత ఆధునిక సాంకేతిక ఉపకరణాలను ప్రవేశపెట్టారు. మన దేశీయఉపకరణాలుకూడా ఇందులో ఉన్నట్లు తెలుస్తోంది. రాకెట్ ప్రయోగానికి సంబంధించి ఇస్రో, యూరోపియన్ శాస్త్రవేత్తలు పనులు చేసుకు పోతున్నారు.

**61వ పిఎస్ఎల్వి**

శ్రీహరికోట నుంచి ఇప్పటికి 60 పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ ప్రయోగాలు జరిపి ఉన్నారు. ఇది 61వ ప్రయోగం కాగా, ఎక్స్ఎల్ తరహాలో 26వ ప్రయోగంగా శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ ప్రయోగం 1615 సెకన్లకు పూర్తవుతుందని ఇస్రోప్రకటించింది. ప్రోబా3 విజయవంతంగా కక్ష్యకు దూసుకెళితే మరిన్ని విదేశీ ఉపగ్రహాలు కూడా మన పిఎస్ఎల్వి రాకెట్ల ద్వారా షార్ నుంచి ప్రయోగించుకునే అవకాశం కలుగుతుందని శాస్త్రవేత్తలు ధీమాగా ఉన్నారు.



# భారత్‌కు రండి..

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ప్రధాని మోడీ ఆహ్వానం

**మాస్కో, డిసెంబరు 2:** భారత్‌లోపర్యటించాలని మాస్కో అధ్యక్షుడిని ప్రధాని నరేంద్రమోడీ ఆహ్వానించారు. 2025 తొలినాళ్లలోనే రష్యా అధ్యక్షుడు పుతిన్‌పర్యటన తేదీలు కూడా ఖరారు చేయాలని ఆహ్వానం పంపించారని క్రెమ్లిన్ ప్రతినిధి యూరి ఉషకోవ్ తెలిపారు. ఏడాదిలో ఒకసారి రష్యా, భారత్‌లు చర్చలు జరపాలని సమావేశం కావాలని నిర్ణయించాయని ఇందులో భాగంగానే ఈసారి రష్యా వంతు వచ్చిందని ఉషకోవ్ తెలిపారు. ప్రతిఏటా ఒకసారి మా నాయకులు సమావేశం నిర్వహణకు అంగీకరించారని, ఈసారి మావంతు వచ్చినందున భారత్‌లో పర్యటనకు వస్తారని అన్నారు. ప్రధానిమోడీ నుంచి మాకు ఆహ్వానం అందిందని తప్పకుండా అమలుకు తెస్తామని అన్నారు. వచ్చే ఏడాది తొలినాళ్లలోనే మా అధ్యక్షుడి పర్యటనను ఖరారుచేస్తామన్నారు. భారత్ పర్యటనకు పుతిన్‌వస్తే ఈ పర్యటన ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభం అయిన తర్వాత జరుపుతున్న మొట్టమొదటిపర్యటన అవుతుంది. రెండుదేశాలమధ్య ఉద్రిక్తతలు కేవలం చర్చలు, సంప్రదింపులు శాంతి మార్గంలోనే పరిష్కారం అవుతాయని ఆయన చెప్పారు.

ప్రతిరెండు నెలలకోపర్యాయం పుతిన్, మోడీల మధ్య టెలిఫోన్ సంభాషణలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇద్దరు నాయకులు కూడా వ్యక్తిగతంగా భేటీ అయిన సందర్భాలున్నాయి. జులైలో ప్రధానిమోడీ మాస్కో పర్యటనలోను, 22వ రష్యా భారత్ సదస్సు సందర్భంగాను వీరి భేటీ జరిగింది.

ప్రధానిమోడీ మూడోసారి ఎన్నికయినతర్వాత మొదటిసారిగా రష్యాలోపర్యటించారు. అంతే కాకుండా రష్యాకు సంబంధించిన అత్యున్నత పురస్కారం ది ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోస్టిల్ అవార్డు ఇచ్చి ప్రధానిని గౌరవించారు. అలాగే అక్టోబరులో ప్రధానిమోడీ రష్యాలోని కజన్ పర్యటనకు వెళ్లారు. బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొన్నారు.

## పంజాబ్ మాజీ సిఎంకు అఖల్‌తక్త్ శిక్ష

**చండీఘర్, డిసెంబరు 2:** పంజాబ్‌మాజీ సిఎం సుఖ్‌బీర్‌సింగ్ బాదల్‌కు సిక్కుల అత్యున్నత సంస్థ అఖల్‌తక్త్ శిక్ష విధించింది. అమృత్‌సర్‌లోని స్వర్ణదేవాలయంతోపాటు మరికొన్ని గురుద్వారాల్లోని బాత్‌రూమ్‌లు, వంటశాలలను శుభ్రం చేయాలని ఆదేశించింది. 2015లో డేరా సచ్చాసౌదా చీఫ్ గుర్మీత్‌రామ్ రహీమ్‌కు అనుచిత లబ్దిని చేకూర్చి పవిత్ర గురుగ్రంథ్ సాహిబ్‌ను అపవిత్రం చేసారని అఖల్‌తక్త్ అభిప్రాయపడింది. ఆయన తండ్రి దివంగత ప్రకాశ్ సింగ్ బాదల్ కూడా పంజాబ్ ముఖ్యమంత్రిగా పనిచేసారు. ఆయనకు సైతం గతంలో ఇదేవిధంగా శిక్షలుపడ్డాయి. ప్రస్తుతం సుఖ్‌బీర్ బాదల్ వీల్‌చైర్‌లో ఉన్నారు.

# అదానీ అంశం కాంగ్రెస్‌కు అవసరం



### ఒక్క అంశంపై పార్లమెంటుకు అంతరాయం మా అభిమతం కాదు

### అదానీపై ఇండియా కూటమి సమావేశానికి టిఎంసి గైర్హాజర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** అదానీ కేసు వ్యవహారంపై పార్లమెంటులో విపక్ష కూటమి లేవనెత్తుతున్న అంశాలు కాంగ్రెస్ పార్టీకి అవసరం కాని మాకు అవసరం లేదని తృణమూల్ కాంగ్రెస్ స్పష్టమైన సంకేతాలిచ్చింది. ఇండియా కూటమి నేతలు కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గే ఛాంబర్‌లో జరిగిన సమావేశానికి టిఎంసి హాజరుకాలేదు. టిఎంసి వర్గాలకథనం ప్రకారం తాము ఆరు కీలక అంశాలను పార్లమెంటులో లేవనెత్తామని, ధరల పెరుగుదల, నిరుద్యోగం, నిధుల కొరత మణిపూర్ హింస వంటి వాటిపై చర్చజరగాలని పట్టుబట్టామని, అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం కేవలం ఆదాని అంశాన్నే పట్టుబడుతోందని అందువల్లనే తృణమూల్ కాంగ్రెస్ ఇండియా కూటమి పార్లమెంటరీ పార్టీనేతల సమావేశానికి హాజరుకాలేదని తెలిపారు. మేం లేవనెత్తిన పాయింట్లు అజెండాలో లేనపుడు ఇండియా కూటమి సమావేశాలకు మేం హాజరుకానవసరం లేదని టిఎంసి నాయకుడు అన్నారు. అమెరికా జస్టిస్ డిపార్టుమెంట్ ఆదానిగ్రీన్ డైరెక్టర్లపై మోపిన అభియోగాలపై చర్చజరపాలని, సభలో ఇతర అంశాలన్నింటినీ పక్కనపెట్టి ఆదాని అంశాన్ని చర్చించాలని పట్టుబడుతున్నదన్నారని టిఎంసి ఆరోపించింది.

కాంగ్రెస్ ఎంపి మాణిక్కం ఠాగోర్ ఇందుకు సంబంధించి వాయిదా తీర్మానం ఇచ్చినప్పటికీ స్పీకర్ అనుమతించలేదు. కాంగ్రెస్‌తోపాటు వివిధ పార్టీలెంపిలు కూడా వివిధ అంశాలపై చర్చకు లేవనెత్తారు. అలాగే పంజాబ్‌లో ధాన్యం కొనుగోలు జాప్యాన్ని కూడా నివారించాలన్నారు. అదానీ అంశానికి సంబంధించి ఛైర్మన్ గౌతమ్ అదానీ స్పందించారు. ఇలాంటి సమస్యలు తమకు కొత్తకాదని, మరింత బలపడేందుకు ఇలాంటివి సవాలుగా మారతాయని స్పష్టం చేసారు.

న్యాయపరంగానే పోరాడతామని చెప్పారు. పార్లమెంటు సమావేశాలుప్రారంభం అయినప్పటి నుంచి ఈ వారంరోజులు పదేపదే వాయిదా పడుతూనే వస్తుండటం గమనార్హం. శీతాకాల సమావేశాలు 20వ తేదీతో ముగుస్తాయి. బెంగాల్‌వరకూ తమ రాష్ట్రానికి సంబంధించిన సమస్యలనే ప్రస్తావిస్తామని సెక్రటరీ జనరల్ అభిషేక్ బెనర్జీ చెప్పుకొచ్చారు. మా వైఖరి స్పష్టంగా ఉందని, బెంగాల్ సమస్యలకే మా మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. బెంగాల్ బకాయిలను కేంద్రం బ్లాక్‌చేసిందని, ఇలాంటి వాటిపైనే మేం చర్చిస్తామని ఆయన అన్నారు. టిఎంసి ఎంపి కాకోలిఘోష్ దస్తీదార్ మాట్లాడుతూ పార్లమెంటుకు పదేపదే అంతరాయాలు సృష్టించడం మా ధర్మంకాదని, కేవలం ఒక్క అంశంపై పదేపదే వాయిదాలు పడకూడదని అన్నారు. చర్చించాల్సిన అంశాలు అనేకం ఉన్నాయన్నారు.

## పార్లమెంటు ఆవరణలో ప్రధాని మోడీ షాతో భేటీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** శీతకాల సమావేశాల సందర్భంగా సోమవారం పార్లమెంటు ప్రాంగణంలో ప్రధానిమోడీ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు భేటీ అయ్యారు. గతవారమే ప్రారంభం అయిన ఈ సమావేశాల్లో ఒక్కటి కూడా సజావుగా సాగలేదు. వాయిదాలు కొనసాగుతున్నాయి. విపక్షాల డిమాండ్‌తోరోజూ సభ ప్రారంభం కావడం వాయిదా పడటం పరిపాటిగా మారింది. ఈ క్రమంలో అగ్రనేతల భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. వారిద్దరూ పలు కీలక అంశాలపై చర్చించుకున్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటు అంశంకూడా వారిమధ్య చర్చకు వచ్చినట్లు సమాచారం. మరోవైపు అదేక్రమంలో ఇండియా కూటమి ఎంపిలు కూడా ఖర్గే ఛాంబర్‌లో సమావేశం అయ్యారు. ఉభయసభల్లో ఎన్డీయేను ఎదుర్కొనే వ్యూహంపై చర్చించారు. అయితే ఈభేటీకి తృణమూల్‌కాంగ్రెస్ హాజరుకాలేదు. బెంగాల్‌కు సంబంధించిన అంశాలకే తాము మొదటి ప్రాధాన్యం ఇస్తామని ఆపార్టీనేతలు పేర్కొన్నారు. ఈ సమావేశాలుప్రారంభానికి ముందే ఆదాని వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

భారత పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీపై అమెరికాలో అభియోగాలు నమోదయిన వ్యవహారంపై చర్చజరపాలని విపక్షాలు డిమాండ్‌చేస్తున్నాయి. అలాగే మణిపూర్‌లో ఇటీవల మళ్లీ వెలుగు చూసిన హింసాత్మక ఘటనలపై సమా ధానం ఇవ్వాలని పట్టుబడుతున్నాయి. దాంతో ఉభయ సభలు వాయిదాపడుతూనే ఉన్నాయి. ఈ సమావేశాల్లో 17 బిల్లులు చర్చకు రావాల్సి ఉండగా సోమవారంకూడా ఉభయసభలు వాయిదాపడ్డాయి.

## ఉత్కంఠ రేపిన అజిత్‌పవార్ ఢిల్లీ పయనం

**ముంబయి,డిసెంబరు 2:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎంపికపై సర్వత్రా ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. ఫలితాలు వెలువడి తొమ్మిది రోజులవుతున్నా ఇప్పటికీ సీఎం ఎవరనేది తేల్చలేక పోయారు. ఈ అంశం పరిశీలించేందుకు కేంద్ర మంత్రి నిర్మల, గుజరాత్ మాజీ సిఎం విజయ్‌రూపానీలు మహారాష్ట్రకు వస్తున్నారు. ఇలాంటిపరిస్థితుల్లో డిప్యూటి సిఎం అజిత్ పవార్ హటాత్తుగా ఢిల్లీ పయనం సర్వత్రా చర్చకు దారితీసింది. హటాత్తుగా ఆయన దేశరాజధానికి వెళ్లారు. కొత్తప్రభుత్వం ఏర్పాటుపై హాకమాండ్‌తో చర్చించేందుకు ఢిల్లీ వెళ్లినట్లు వార్తలొస్తున్నాయి. ముంబయిలో సోమవారం జరగాల్సిన ఎల్పీ సమావేశం షిండేకు అనారోగ్యం కారణంగా రద్దయింది. కీలక సమావేశాలన్నీ కూడా షిండే రద్దుచేసుకున్నారు. ఈపరిస్థితుల్లో పవార్ ఢిల్లీపయనం చర్చకు దారితీసింది.

## సుప్రీంకోర్టులో అగ్నిప్రమాదం

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో సోమవారం స్వల్ప అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. 11,12 కోర్టుమధ్య ఉన్న వెయిటింగ్ ఏరియాలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. దీనితో అప్రమత్తం అయిన సుప్రీంకోర్టు సెక్యూరిటీ అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి వచ్చిందని ఈప్రమాదంలో ఎలాంటి నష్టం వాటిల్లలేదని సిబ్బంది వెల్లడించారు.

# రైల్వే ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం!

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 2,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలతో దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో ఈ నెల 4నుంచి 06వరకు జరుగనున్న రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలకు సంబంధించి రైల్వే శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జోన్ పరిధిలో మొత్తం 78,434మంది ఓటర్లను దృష్టిలో ఉంచుకుని 170పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు,ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ అధికారితో సహా మరో నలుగురు సిబ్బందిని చొప్పున మొత్తం 850మంది పోలింగ్ సిబ్బందిని భద్రతా,రక్షణ సైతం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఎప్పటికప్పుడు పోలింగ్ సరళిని గమనిస్తూ, పరిశీలిస్తూ, పర్యవేక్షిస్తూ తగుచర్యలు తీసుకుంటామని తెలిపారు. జోనల్ ప్రధాన కేంద్రమైన జిఎం కార్యాలయంలో పనిచేస్తున్న 2,941మంది సిబ్బంది/ ఓటర్లకై 5పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే సికింద్రాబాద్ డివిజన్‌లో 20,876మంది ఓటర్లకు గాను 39పోలింగ్ కేంద్రాలను 195మంది సిబ్బందిని,హైదరాబాద్ డివిజన్‌లో 6,775మంది ఓటర్లకు గాను 19పోలింగ్ కేంద్రాలను,95మంది సిబ్బందిని,విజయవాడ డివిజన్‌లో 17,577మంది ఓటర్లకు గాను 37పోలింగ్ కేంద్రాలను,185మంది సిబ్బందిని, గుంతకల్లు డివిజన్‌లో 14,359మంది ఓటర్లకు గాను 34పోలింగ్ కేంద్రాలను,170మంది సిబ్బందిని, 185ప్రత్యేక సిసి టివి కెమెరాలను, గుంటూరు డివిజన్‌లో 4,497మంది ఓటర్లకు గాను 13పోలింగ్ కేంద్రాలను,65మంది సిబ్బందిని ,నాందేడ్ డివిజన్‌లో 5,245మంది ఓటర్లకు గాను,15పోలింగ్ కేంద్రాలను,75మంది సిబ్బందిని, తిరుపతి రైల్వే వర్క్‌షాపులో 1,336మంది సిబ్బందికి గాను రెండు పోలింగ్ కేంద్రాలలో పదిమందిని, గుంటుపల్లి(రాయనపాడు) వర్క్‌షాపులో 1,999మంది ఓటర్లకు గాను మూడు పోలింగ్ కేంద్రాలను,15మంది సిబ్బందిని లాలాగూడ వర్క్‌షాపులో 2,829 మంది ఓటర్లకు గాను 3పోలింగ్ కేంద్రాలను, 15మంది సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. వెరసి దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 78,434మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు జోన్‌వ్యాప్తంగా 170పోలింగ్ కేంద్రాలను,మరో 850మంది పోలింగ్ సిబ్బందిని,సిసి టివి కెమెరాలను భద్రతా,రక్షణకై రైల్వే,స్థానిక పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

**సీమలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు :**

రాయలసీమ జిల్లాల్లో మొత్తం 14 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక బలగాలను మోహరించనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. గుంతకల్లులో ఆరు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. గుత్తి-3, చిత్తూరు-1, తిరుపతి-1, రేణిగుంట-1, కడప-1, డోన్-1చొప్పున మొత్తం 14 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి ప్రత్యేక బలగాలను మోహరించనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## డిప్యూటీ రేసులో లేను: శ్రీకాంత్‌షిండే

### కేంద్రపరిశీలకులుగా నిర్మలా సీతారామన్, విజయ్‌రూపానీ


### మహాయుతి శాసనసభా పక్ష సమావేశం రద్దు

### ఐదోతేదీ ప్రమాణ స్వీకారం ఖాయం అంటున్న బిజెపి



**ముంబయి, డిసెంబరు 2:** డిప్యూటి ముఖ్యమంత్రి పదవికోసం జరుగుతున్నరేసులో తాను లేనని, అసలు తన పేరు పరిశీలనలో కూడా లేనేలేదని కల్యాణ్ ఎంపిసీఎం ఏక్‌నాథ్‌షిండే కుమారుడు శ్రీకాంత్ షిండే స్పష్టంచేసారు. గడచిన కొద్దిరోజులుగా డిప్యూటి సిఎంగా శ్రీకాంత్‌షిండే పేరును పరిశీలిస్తున్నట్లు తన తండ్రే స్వయంగా సిఫారసులు చేసినట్లువస్తున్న వార్తలను కొట్టివేసారు. ముఖ్యమంత్రి ఎంపిక జరిగి పోయిందని, అధికారికంగా ప్రకటించడమే తరువాయి అని బిజెపి రాష్ట్రచీఫ్ చంద్రశేఖర్ భవాంకులే ఇప్పటికే ప్రకటించారు. అదేవిధంగా విపక్ష పార్టీల నాయకులుసైతం ముఖ్యమంత్రి ఎవరన్నది రాష్ట్రప్రజలకు తెలిసిపోయిందని కూడా విమర్శలుచేసారు. ఈక్రమంలోకేంద్ర పరిశీలకులుగా ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్, గుజరాత్‌మాజీ సీఎం విజయ్‌రూపానీలను కేంద్ర పరిశీలకులుగా మహారాష్ట్రకు పంపించింది. వీరంతా కూడా మహాయుతి శాసనసభా పక్ష సమావేశం నిర్వహించి ఏకాభిప్రాయాన్ని సాధించేందుకు కృషిచేస్తారు. వాస్తవానికి సోమవారం మధ్యాహ్నం మహాయుతి ఎల్పీ సమావేశం జరగాల్సి ఉండగా రద్దయింది. పరిస్థితులు ఎలాఉన్నా ఐదో తేదీ సాయంత్రం ఆజాద్ మైదానంలో ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం తప్పదన్న అంచనాలున్నాయి. ఇప్పటివరకూ కొనసాగిన ఫార్ములానే అనుసరించినా మాజీ సీఎంవైపు మొగ్గుచూపించడంతో షిండేసేనవర్గం ఎదురుతిరిగింది. 132 సీట్లు సాధించిన బిజెపికే ముఖ్యమంత్రి పదవి ఉండాలని బిజెపి మహా నేతలుపట్టుబడుతున్న సంగతి తెలిసిందే. షిండేసేనకు 57, ఎన్సీపీ 41స్థానాలు గెలిచాయి. హైకమాండ్ షరతులతో అలకవహించిన షిండే స్వగ్రామానికి వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే తాను అస్వస్థతగా ఉండటంతో స్వగ్రామానికి వెళ్లాలని సోమవారం ముంబయికి వచ్చిన షిండే ప్రకటించారు. అంతేకాకుండా ప్రధానిమోడీ, అమిత్‌షాల నిర్ణయానికి కట్టుబడి ఉంటామని తెలిపారు.

# అక్రమ ఆయుధం కొనుగోలు కేసులో కుమారుడికి క్షమాభిక్ష



### అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంచలన నిర్ణయం

**వాషింగ్టన్, డిసెంబరు 2:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్‌కు భారీ ఊరట లభించింది. మరికొద్ది రోజుల్లో అధ్యక్ష పీఠం నుంచి దిగిపోనున్న జో బైడెన్.. తన కుమారుడికి కేసుల నుంచి పూర్తి ఉపశమనం కల్పించారు. అక్రమంగా ఆయుధం కొనుగోలు సహా రెండు క్రిమినల్ కేసుల్లో హంటర్‌కు క్షమాభిక్ష ప్రసాదిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన కుమారుడిపై కేసులు రాజకీయ ప్రేరేపితమైనవేనని ఈ సందర్భంగా జో బైడెన్ ఆరోపించారు.

'అమెరికా ప్రజలకు నిజాన్ని చెప్పాలి - నా జీవితం మొత్తంలో నేను పాటిస్తున్న సూత్రం ఇదే..! న్యాయశాఖ తీసుకునే నిర్ణయాల్లో జోక్యం చేసుకోబోనని అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన మొదటిరోజే చెప్పా. ఆ మాటకు నేను కట్టుబడి ఉన్నా. నా కుమారుడు హంటర్‌ను అన్యాయంగా విచారించే సమయంలోనూ నేను చూస్తూ ఉండిపోయా. రాజకీయ కుట్రలో భాగంగానే అతడిపై కేసులో పెట్టారు. ఇక జరిగింది చాలు. ఈ కేసుల్లో అతడికి క్షమాభిక్ష ప్రసాదించాలని నిర్ణయించుకున్నా. ఒక తండ్రిగా, అధ్యక్షుడిగా ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నానో అమెరికా ప్రజలు అర్థం చేసుకుంటారని భావిస్తున్నా' అని ఆయన పేర్కొన్నారు. కాగా.. హంటర్ దోషిగా తేలిన సమయంలో క్షమాభిక్షకు యత్నించబోనని స్పష్టంగా పేర్కొన్న బైడెన్.. తాజాగా ఈనిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశమైంది.

**హంటర్‌పై ఉన్న కేసులు ఇవే..**

2018లో తుపాకీ కొనుగోలు సందర్భంగా ఆయుధ డీలరుకు ఇచ్చిన దరఖాస్తు ఫారంలో హంటర్ తప్పుడు సమాచారం ఇచ్చారు. తాను అక్రమంగా డ్రగ్స్ కొనుగోలు చేయలేదని, వాటికి బానిస కాలేదని, తన వద్ద అక్రమంగా ఆయుధం లేదని వెల్లడించారు. అయితే అది తప్పని తేలింది. అప్పటికే హంటర్ డ్రగ్స్ అక్రమంగా కొనుగోలు చేశారు. వాటికి బానిసగా మారారు. 11 రోజులపాటు అక్రమంగా ఆయుధం కలిసి ఉన్నారు. ఇక, కాలిఫోర్నియాలో 1.4 మిలియన్ డాలర్ల పన్ను ఎగవేత ఆరోపణలతో ఆయనపై కేసు నమోదైంది.అక్రమ ఆయుధం కొనుగోలు వ్యవహారంలో హంటర్‌పై నమోదైన కేసులో ఈయేడాది జూన్‌లో న్యాయస్థానం ఆయనను దోషిగా తేల్చింది. అయితే ఇప్పటివరకు శిక్ష ఖరారు చేయలేదు. దీనిపై అప్పట్లో జో బైడెన్ స్పందిస్తూ.. తీర్పును అంగీకరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కేసులో తాను కుమారుడి తరఫున క్షమాభిక్ష కోరబోనని అప్పట్లో వెల్లడించారు. ఇప్పుడు అధ్యక్షపీఠం నుంచి దిగిపోయే సమయంలో కుమారుడికి ప్రసాదించే అవకాశాన్ని బైడెన్ వినియోగించుకున్నారు.

## బెయిల్ వచ్చిన మరుసటిరోజే మంత్రిగా ప్రమాణమా?

### సెంథిల్ బాలాజీపై సుప్రీం వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** బెయిల్‌పై విడుదల అయిన తమిళనాట డిఎంకె నేత సెంథిల్ బాలాజీకి కొన్ని గంటల్లోనే తమిళనాడు ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలుచేపట్టడంపై సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తంచేసింది. అసలు అక్కడ ఏంజరుగుతోందని ప్రశ్నించింది. బాలాజీకి బెయిల్‌మంజూరుచేస్తూ ఇచ్చిన తీర్పును రీకాల్‌చేయాలంటూ దాఖలయిన పిటిషన్‌ను న్యాయస్థానం విచారిస్తూ ఈ వ్యాఖ్యలుచేసింది. డిఎంకెనేత సెంథిల్‌బాలాజీ బెయిల్‌పై విడుదలయిన మరుసటిరోజే కేబినెట్‌మంత్రిగా ప్రమాణంచేసారు. ఈ నిర్ణయం సాక్షులను ప్రభావితంచేసేదిగా ఉదని పిటిషన్ దాఖలు అయింది. దీనిపై సుప్రీం విచారణ చేపట్టింది. ప్రస్తుతం సెంథిల్ కేబినెట్‌లోమంత్రి కాబట్టి సాక్షులు ఖచ్చితంగా ప్రభావితంఅవుతారు. అసలు అక్కడ ఏంజరుగుతోందని సుప్రీం ప్రశ్నలువేసింది. బెయిల్ మంజూరులో మేం సరైన నిర్ణయమే తీసుకున్నాం. ఆతడి బెయిల్‌ను రద్దుచేయడం గురించి విచారణ జరపలేం.కానీ సాక్షులు ప్రభావితం అవుతారనే అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని దీనిపై విచారణ జరుపుతామని చెప్పిన న్యాయమూర్తులు తదుపరి విచారణను డిసెంబరు 13కు వాయిదావేసారు. ఈ ఏడాది సెప్టెంబరులో బెయిల్‌మంజూరు అయింది. ఆయన బయటకు వచ్చిన కొన్ని గంటల్లోనే డిప్యూటి సిఎంగా ఉదయనిధి స్టాలిన్ ప్రమోట్ అయ్యారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగామొత్తం నలుగురుఎమ్మెల్యేలు ప్రమాణం చేస్తే వారిలో సెంథిల్‌కూడా ఉన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# బానిసత్వ నిర్మూలన సామాజిక బాధ్యత

**భీమవరం డిసెంబర్ 2 ప్రభాతవార్త :**
బానిసత్వ నిర్మూలన సామాజిక బాధ్యత అని, బ్రిటిష్ వారి కాలంలో మన భారతీయులను బానిసలుగా చూసేవారని, బానిసత్వం నేరమని, మనిషిని మనిషిగా గౌరవించుకోవాలని న్యాయవాదుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చెల్లబోయిన రంగారావు అన్నారు. డిఎన్నార్ లా కళాశాలలో శ్రీవిజ్ఞానవేదిక, లా కళాశాల ఆధ్వర్యంలో ప్రపంచ బానిసత్వ నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. లా కళాశాల సీనియర్ అధ్యాపకులు భాస్కరరావు, సిహెచ్ వీర్రాజు, కే రత్నకుమారి, ఏం స్వాతి, ఏం కిరణ్ మాట్లాడుతూ ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో బానిసత్వం నీడలో జీవిస్తున్నారని, 1976 లో సేక్షన్ 16 యాక్ట్ చట్టాన్ని విడుదల చేశారని అన్నారు. మనిషిని గౌరవించడం మన సంస్కృతి అని అన్నారు. కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, ఉండపల్లి రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# కాళ్లలో వసతిగృహం ఆకస్మిక తనిఖీ

- పాఠశాల...చదువు.. టాయిలెట్స్
- భోజన వసతి పై ఆరా
- శ్రద్ధగా చదివితేనే ఉన్నత శిఖరం
- సుచి శుభ్రత నాణ్యతలో రాజీ పడవద్దు
- కలెక్టర్ నాగరాణి హితవు



విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ నాగరాణి



**కాళ్ళ: ప్రభాతవార్త :**
వసతి గృహ విద్యార్థుల భవిష్యత్తుకు విద్యార్థి దశ నుండే చక్కటి దిశా నిర్దేశం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వసతి గృహ సంక్షేమ అధికారులకు సూచించారు. సోమవారం రాత్రి పొద్దుపోయాక కాళ్ళ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో ఏయే తరగతుల విద్యార్థులు చదువుకుంటున్నారు, స్కూల్ అనంతరం వసతి గృహంలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా, పదవ తరగతి విద్యార్థులు ఎలా చదువుతున్నారు, విద్యార్థులకు మెడికల్ చెకప్ లు జరుగుతున్నాయా, అవసరమైన మందులు, అందుబాటులో ఉన్నాయా, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలోని డార్మెటరీలను అణువణవున పరిశీలించారు. ముఖ్యంగా టాయిలెట్లు సముదాయాన్ని స్వయంగా తనిఖీ చేశారు. డైనింగ్ హాల్, పరిసరాలు శుభ్రంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. డార్మెటరీలో చదువుకుంటున్న విద్యార్థులను చిరునవ్వుతో పలకరించి పలు ప్రశ్నలు వేసి సమాధానాలను రాబట్టారు. భోజనం ఎలా ఉంది, సౌకర్యాలు బాగున్నాయా, ఎలా చదువుతున్నారు, భవిష్యత్తులో ఏం చదవాలి అనుకుంటున్నారు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి తర్వాత ఐటిఐ చదువుతో మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగించుకోవాలన్నారు. ఒక విద్యార్థి చదువుతున్న పాఠంలోని సారాంశాన్ని అడిగి తెలుసుకుని, దీని ద్వారా నీకు ఏమి అర్థమైంది.. రేపటి పాఠాలు





హాస్టల్ తనిఖీ

ముందుగానే చదువుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చు అని వివరించారు. విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనాన్ని చేసి ఆహార పదార్థాలను రుచి చూశారు. రోజు ఆహారం రుచిగానే ఉంటుందా అని ప్రశ్నించగా చాలా బాగుంటుందని విద్యార్థులు బదులిచ్చారు. ఆహార పదార్థాలు వడ్డించిన అనంతరం తినేముందు ప్రార్థన గీతాన్ని ఆలపించి భుజించడం గమనించిన జిల్లా కలెక్టర్ గీతాన్ని ఎలా చక్కగా పాడాలో స్వయంగా పాడి వినిపించారు. తనిఖీ సందర్భంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఏ.శ్రీకాంత్, తహసిల్దార్ జి.సుందర్ సింగ్, ఆర్ఐ కే.లక్ష్మీ కిరణ్, తదితరులు ఉన్నారు.

# పండుగ వాతావరణంలో ఈనెల 7వ తేదీన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం

**ఏలూరు, ప్రభాత వార్త...ఏలూరు :**
జిల్లాలో ఈనెల 7వ తేదీన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం (మెగా పేరెంట్ టీచర్)పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టర్ బంగ్లా నుంచి విద్యార్థుల తల్లిదండ్రులు ,ఉపాధ్యాయుల (పేరెంట్ -టీచర్)సమావేశ నిర్వహణ ఏర్పాట్లపై జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా విద్యాశాఖ,సంక్షేమ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేరెంట్ -టీచర్ సమావేశం ద్వారా విద్య నేర్చుకునే పిల్లలు వారి తల్లిదండ్రులను పాఠశాలలకు దగ్గర చేయడమనేది ప్రభుత్వ లక్ష్యం



అన్నారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాలల అభివృద్ధికి దోహదపడే విధంగా నిర్వహించాలన్నారు. పాఠశాలలకు విరాళాలు ఇచ్చిన దాతలు, పాఠశాలల అభివృద్ధికి దోహదపడే పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా ఈ నెల 7న జరగబోయే మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లో భాగస్వామి అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశం ద్వారా పిల్లల చదువు ప్రవర్తన క్రమశిక్షణ తల్లిదండ్రులు తెలుసుకోవచ్చని అన్నారు. పిల్లల సమస్యలు ,అభ్యాసం, సామర్థ్యాలు క్రీడలు , కళలు పట్ల ఆసక్తిని ఉపాధ్యాయుల ముందు నుంచి వారిని మరింతగా ఆయా అంశాల్లో పరిణితి సాధించేలా ప్రోత్సహించవచ్చు అన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ, సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ వి.జయ ప్రకాష్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఆర్.నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లాపురం ఇసుక రీచ్ లో అక్రమ వసూళ్లు

## - రోజుకు 30 వేలకు పైగా వసూళ్లు

**నూజివీడు,( మునునూరు) డిసెంబర్02 ప్రభాతవార్త:**
ఎల్లాపురం ఇసుక క్వారీ లో అక్రమ వసూళ్ల పర్వ0 కొనసాగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అవసరమైన ఇసుకను ఉచితంగా సరఫరా చేసుకునేందుకు అవకాశం కల్పించగా, కొంతమంది దీనిని వ్యాపార వస్తువుగా మార్చేస్తున్నారు.తమ్మిలేరు పరివాహక మునునూరు మండలంలో లోపూడి,గుల్లపూడి, వలసపల్లి, ఎల్లాపురం, బలివే, వేల్పుచర్ల గ్రామాలలో ఇసుక క్వారీలు ఉండగా పరిసర ప్రాంతాల ప్రజలే కాకుండా ఆగిరిపల్లి, చాత్రాయి, విస్సన్నపేట పెదవేగి ,చింతలపూడి ప్రాంతాలకు తమ్మిలేరు ఇసుక తరలిపోతుంది. ప్రభుత్వం ఉచితంగానే ఇస్తున్నప్పటికీ ఎలాపురం గ్రామానికి చెందిన కొంతమంది ప్రైవేటు వ్యక్తులు గ్రామపంచాయతీ పేరు చెప్పి రూ. ?100 ఒక్కొక్క ట్రాక్టర్కు వసూలు చేస్తున్నారు. కూలీలు ట్రాక్టర్కు లోడ్ చేసినందుకు రూ .500 తీసుకుంటూ ఉండగా ఇవి కాకుండా ఈ అక్రమ వసూలు చేస్తున్నట్లు ప్రజలు చెబుతున్నారు. ఎల్లాపురం క్వారీ నుంచి ప్రతిరోజు 300 కు పైగా ట్రాక్టర్లు ఇసుకను తరలించడం జరుగుతుంది. 300 ట్రాక్టర్లకు రూ .100 చొప్పున 30 వేల అక్రమ వసూళ్లు కొనసాగుతున్నాయి. మండలంలోని ఇతర ఏ క్వారీ లు వద్ద కూడా అదనంగా తీసుకోవడం లేదు. ఎల్లాపురంలో ఎందుకు తీసుకుంటున్నారని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీనిపై మునునూరు తాసిల్దార్ కి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహ0 వ్యక్తం చేస్తున్నారు. మునునూరు తాసిల్దార్ రాజ్ కుమార్ వివరణ: దీనిపై తాసిల్దార్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఇసుక రీచ్ లో అక్రమ వసూలుకు పాల్పడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, అటువంటి వారిపై కేసులు నమోదు చేయాలని మునునూరు ఎస్సై నీ ఆదేశించామన్నారు. ఏలూరు జిల్లా కలెక్టర్ కు నివేదిక ద్వారా కూడా తెలియజేయడం జరిగిందన్నారు.

# జీవో 36 ప్రకారం వేతనాలు చెల్లించాలి

## -ఎమ్మెల్యే రాధాకృష్ణకు ఇంజినీరింగ్ కార్మికుల విజ్ఞప్తి

**తణుకు, డిసెంబర్ 2 (ప్రభాత వార్త):**
తణుకు పురపాలక సంఘం పరిధిలో పని చేస్తున్న ఇంజినీరింగ్ కార్మికులకు జీవో 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని తణుకు యూనియన్ అధ్యక్షులు ఉండ్రాజవరపు శ్రీను కోరారు. సోమవారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దాదాపు 25 ఏళ్లుగా ప్రభుత్వాలను నమ్ముకుని ఎప్పటికైనా తమ ఉద్యోగాలు పర్మినెంట్ అవుతాయనే ఆశాభావంతో పని చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ తాము చేస్తున్న ఉద్యోగాలు మాత్రం పర్మినెంట్ కావడం లేదన్నారు. ప్రధానంగా తణుకు మున్సిపాల్టీలో పని చేస్తున్న అవుట్సోర్సింగ్ కార్మికులందరికీ ఒకే వేతనం ఉండాల్సినప్పటికీ గత ప్రభుత్వ హయాం నుంచి విభజించు పాలించు అనే పద్ధతిలో పారిశుద్ధ్య కార్మికులకు రూ. 21 వేలు, జీతం చెల్లిస్తూ నిత్యం ప్రజలకు మంచినీటి సరఫరా చేస్తూ, వీధి దీపాల కార్మికులు, పార్కుల్లో పని చేస్తున్న కార్మికులు, పైప్లైన్ లీకేజీ పనులు చేస్తున్న కార్మికులు, టౌన్ ప్లానింగ్ కార్మికులు, డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సెక్యూరిటీ గార్డులు ఇలా తదితలరపనులు చేస్తూ నిత్యం అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో పని చేసే ఇంజినీరింగ కార్మికులకు కేవలం రూ. 15 వేలు వేతనం చెల్లించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న కార్మికులకు జీవో 36 ప్రకారం రూ. 21 వేలు వేతనం అమలు చేసే విధంగా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని ఎమ్మెల్యే రాధాకృష్ణను కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి గెల్లా విజయ్కుమార్, కోశాధికారి పిండి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వెబ్ సైట్ ను ప్రారంభించిన మంత్రి రామానాయుడు....

**పాలకొల్లు ప్రభాత వార్త :**
పాలకొల్లు నియోజకవర్గంలో ప్రజల సమస్యలకు సంబంధించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనే వెబ్ సైట్ ను మంత్రి నిమ్మల రామానాయుడు ప్రారంభించారు. స్థానిక క్లాత్ అండ్ యారన్ మర్చంట్ సంఘ భవనంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు నా దృష్టికి సమస్యలను తీసుకొస్తున్నారని, వీటిని ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా పరిష్కారమైన ప్రతి సమస్య ప్రజలకు తెలిసే విధంగా వెబ్ సైట్ ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను వెబ్ సైట్ లో పొందుపరిచి సంబంధిత శాఖలకు పంపించడం జరుగుతుందని మంత్రి రామానాయుడు ఇందుకు సంబంధించి ప్రతి కార్యాలయాల్లో మోడల్ అధికారులకు బాధ్యతలు అప్పగించామని మంత్రి చెప్పారు. ఆయా సమస్యలు పరిష్కరించిన తర్వాత ఆయా సమాచారంను ప్రజలకు ఫోన్ ద్వారా సమాచారం అందించడం జరుగుతుందని దీనివలన ప్రజలకు వెసులుబాటు కలుగుతుందని రామానాయుడు తెలిపారు.

# తణుకు మండలంలో ఎక్సైజ్ విస్తృత దాడులు

## -ఒక వ్యక్తి అరెస్టు ,7 మద్యం బాటిల్స్ స్వాధీనం

**తణుకు, డిసెంబరు 2 ( ప్రభాత వార్త) :**
తణుకు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో తణుకు మండలంలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్.మణికంఠ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం విస్తృతంగా సోదాలు నిర్వహించారు. ఈ సోదాలలో తణుకు మండలం కోనాల గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న గడ్డం చి%శీ%టు అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 7 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించినా మరియు వాటి నిర్వహణకు వేలం పాటలు నిర్వహించినా వారిపై కఠిన చర్యలు తప్పవని తణుకు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మణికంఠ రెడ్డి తెలిపారు. కొత్త పాలసీ అమలులోకి వచ్చిన దగ్గరనుంచి ఇప్పటి వరకు 20 బెల్ట్ షాపులపై దాడులు చేసి కేసులు నమోదు చేసి 21 మంది బెల్ట్ షాపు నిర్వాహకులను అరెస్ట్ చేసామని, వారి నుండి 236 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దాడులలో ఎస్ఐ బి లక్ష్మి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# వైభవంగా పోలి స్వర్గం

## అరటి డోప్పలలో దీపాలు వెలిగించిన మహిళలు.

ఆగిరిపల్లి డిసెంబర్ 2 ప్రభాతవార్త.:కార్తీక మాసం పూర్తి కాగానే పాడ్యమి రోజులు పోలిపాడ్యమి అంటారు. ఈరోజు నుంచి మార్గశిర మాసం ప్రారంభంతో కార్తీకమాసంలో శివుని పూజించి మార్గశీర్ష మాసంలో విష్ణుమూర్తిని పూజిస్తారు . పూల భాగ్యం రోజున మహిళలు యువతులు అరటి డోప్పలలో దీపాలు వెలిగించి స్థానిక వరాహ పుష్కరిణి మెట్లకోనేరులో దీపాలు వెలిగించి నీటిలో వదలడం జరిగింది. అనంతరం ఎదురుగా ఉన్న ఈ బాలా త్రిపుర సుందరి సమేత ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# లోపుడి లో దాహం కేకలు - పట్టించుకోని అధికారులు

**నూజివీడు,( మునునూరు) డిసెంబర్02 ప్రభాతవార్త:**
లోపూడి గ్రామంలో ప్రజలు మంచినీటి కోసం అలమటిస్తున్నారు. త్రాగేందుకు చుక్క నీరు లేక విలవిలలాడు తున్నారు. గ్రామంలో గత కొన్ని రోజులుగా కొన్ని రోజులుగా తీవ్ర మంచినీటి ఎద్దడి ఏర్పడిందని, అధికారులకు తెలియజేసినప్పటికీ వారు ఆవేదన చెందుతున్నారు. మునునూరు మండలం లోపూడి ఇద్దరమ్మా కాలనీలో ఈ పరిస్థితి కొనసాగుతుంది. ప్రజలు పగటి సమయంలో వివిధ పనులు కు వెళ్లి వచ్చి కుటుంబ సభ్యులందరూ స్నానాలు ఆచరించడానికి, వివిధ గృహ అవసరాలకు, త్రాగేందుకు మంచినీరు లేక పలు అవస్థలు పడుతున్నామని వారు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.



# మున్సిపల్ మాజీ చైర్మన్ నారాయణమూర్తి భౌతిక కాయంను సందర్శించిన మంత్రి రామానాయుడు

**ఏలూరు, ప్రభాత వార్త...ఏలూరు :**
పాలకొల్లు మున్సిపల్ మాజీ చైర్మన్ వల్లభు నారాయణమూర్తి గుండెపోటుతో మృతి చెందారు. ఆయన నివాసం వద్ద నారాయణమూర్తి భౌతికయమును మంత్రి రామానాయుడు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆదివారం రాత్రి పది గంటల సమయంలో సమయంలో నారాయణమూర్తికి గుండెపోటు రాగా అతని కుటుంబ సభ్యులు స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్య సేవలు అందించిన ఆసుపత్రి వైద్యులు మెరుగైన వైద్యం కోసం విజయవాడ గాని, హైదరాబాద్ గాని తీసుకువెళ్లాలని సూచించారు. ఈ దశలో మంత్రి రామానాయుడు స్పందించి వేను వెంటనే వైద్యం అందేలా విజయవాడలోని రమేష్ ఆసుపత్రికి తీసుకువెళ్లేలా ఆ ఆసుపత్రి చైర్మన్ తో ఫోన్లో మాట్లాడారు. భీమవరం నుంచి ప్రత్యేక అంబులెన్స్ ని తెప్పించి నారాయణమూర్తిని అక్కడకి తరలించేలా మంత్రి రామానాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. విజయవాడ చేరుకొని అక్కడ వైద్యం జరుగుతుండగా నారాయణ మూర్తి తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ నారాయణ మూర్తి మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. పాలకొల్లు మున్సిపల్ చైర్మన్ గా నీతి నిజాయితీతో పనిచేసి పట్టణాభివృద్ధికి కృషి చేశారన్నారు.

# ఘనంగా రెడ్డి వన సమారాధన

**పెనుమంట్ర, డిసెంబర్-02, ప్రభాతవార్త:**
మండల కేంద్రం పెనుమంట్ర శ్రీ దాసాంజనేయ ఆలయ ప్రాంగణంలో రెడ్డి యూత్ లైన్స్ ఆధ్వర్యంలో కార్తీక మన కార్తీక వన సమారాధన ఆదివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన .రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న పలువురి నాయకులను ఆమె ప్రశంసించారు. అదే విధంగా హైందవ ధర్మానికి కట్టుబడి, అనేక హిందూ ధర్మ ప్రచార యాత్రల నిర్వహించిన తేతలి సుధీర్ రెడ్డి చేస్తున్న సేవలను ఆమె కొనియాడారు. సుధీర్ రెడ్డి కులమతాలకు అతీతంగా తమ ధాతృత్వాన్ని ప్రదర్శించి అనేక అభివృద్ధి కార్యక్ర మాలకు చేయూతనివ్వడం అభినందనీయమని షర్మిలారెడ్డి అన్నారు.



అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు లక్కీడీప్లో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాసురెడ్డి, జిల్లా రెడ్డి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి గుడిమెట్ల లక్ష్మణరెడ్డి, ధర్మారెడ్డి, వైకాపా మండల యువజన విభాగం అధ్యక్షులు కొవ్వూరి నాగమోహన రాజారెడ్డి, పాల్గొన్నారు.

# ఆరబెట్టని ధాన్యానికి కనీస ధర రూ.1600 ఇవ్వాలి.

## సిపిఎం డిమాండ్.

**పోడూరు, డిసెంబర్-02, ప్రభాతవార్త:**
మండలాల్లో ఇటీవలే ఏర్పాటుచేసిన రైతు సేవా కేంద్రాల్లో 75 కేజీల బస్తాకు రూ.1725 ఇస్తానన్న ప్రభుత్వం, ఇప్పుడు అదే బస్తా కు రూ. 1430 ఇస్తుందని, కనీస మద్దతు ధర రూ. 1600 ఇవ్వాలని సిపిఎం మండల కన్వీనర్ కాకర వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని జగన్నాధపురం తదితర గ్రామాల లో సిపిఎం బృందం సోమవారం రైతులు ధాన్యం కల్లాలో పర్యటించి ధాన్యం గిట్టుబాటు ధర గురించి రైతులను అడిగి తెలుసు కున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం తో కురుస్తున్న వర్షాలకు రైతులు అల్లాడుతున్నారని, ఇది ఆసరాగా తీసుకోని దాళారులు కోసిన ధాన్యాన్ని ఉబ్బడాలు క్రింద ధాన్యాన్ని తీసుకోని 75కేజీలకు రూ. 1430 ఇచ్చి దోసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో రైతులకు ఎకరాకు 10నుండి 15 వేల రూపాయలు



రైతులు నష్టపోతున్నారని వాపోయారు. రైతుల సమస్యలు ప్రభుత్వం స్పందించి అపుడే కోసిన ధ్యాన్యానికి కనీస ధర రూ. 1600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు సేవా కేంద్రాల ద్వారా వాహనాలు ఏర్పాటు చేసిన ఎప్పటికప్పుడు ధాన్యం మిల్లులకు తరలించాలని వారు కోరారు. ఈపర్యటనలో పిల్లి ప్రసాద్, బొంతు శ్రీను తదితరులు ఉన్నారు.

## మండల హిందూ సమ్మేళనం



అత్తిలి – డిసెంబర్ 2 ( ప్రభాత వార్త): అత్తిలి శివారు గోగులమ్మపేట బిసి కమ్యూనిటీ హాల్ భవనం లో మండల హిందూ సమ్మేళనం జరిగింది . డిసెంబర్ 5 న విజయవాడ లో నిర్వహించే హైన్దవ శంఖారావాన్ని విజయవంతం చేయాలని కోరారు. హిందూ దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తి కల్పించి స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ధార్మిక సంస్థలకు అప్పగిస్తూ చట్ట సవరణ చేయాలన్నది ప్రధాన డిమాండ్ అని తెలిపారు .కార్యక్రమం లో వాడపల్లి సూర్య తేజ , వెలగల గోపాల రెడ్డి వై . అయ్యప్ప స్వామి , రామిశెట్టి అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై దాడి

**- 9 మంది వ్యక్తులను అదుపులోకి**

**-26 వేలు నగదు స్వాధీనం**



చాట్రాయి, డిసెంబర్ 2, ప్రభాతవార్త : చాట్రాయి మండలం పర్వతాపురం గ్రామం వద్ద పేకాట శిబిరంపై చాట్రా ఎస్సై రామకృష్ణ సిబ్బందితో దాడి చేయగా 9 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 26,350 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ జూదాలపై వ్యసనం ఉండరాదని చెప్పారు. జూదాలపై వసనం వల్ల ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా చిన్నాభిన్నం అవుతున్నాయని ఈ విషయాన్ని గమనించాలని చెప్పారు. జూదాలను ప్రోత్సహించినా, లేక నిర్వహించినా కఠినంగా వ్యవహరిస్తామని ఆయన చెప్పారు. జూదాలు ఆడుతున్నట్లు ఎవరికైనా తెలియ వచ్చినా పోలీసులకు సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. నిత్యం గ్రామాలలో పోలీస్ పహరా జరుగుతోందని జూదాలపై ఉక్కు పాదం మోపుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అప్పులు బాధ భరించలేక రైతు ఆత్మహత్య



చాట్రాయి, డిసెంబర్ 2, ప్రభాతవార్త : వ్యవసాయం కలిసి రాక, వంట పొలాలలో వేసిన బోర్లు నుండి కూడా నీరు రాకపోవడంతో అప్పుల బాధతో జీవితం పై విసుగెత్తిన రైతు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న వైనమిది. వివరాల ప్రకారం చాట్రాయి మండలం కృష్ణారావుపాలెం గ్రామానికి చెందిన ఎర్రగొర్ల దుర్గారావు(59) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పంట సరిగ్గా పండగ పోవడంతో బోర్లు వేసేందుకు ప్రయత్నించినప్పటికీ నీరు పడకపోవడంతో అప్పులు పాలయ్యాడు. సుమారు 7 లక్షలకు పైగా అప్పు ఉండగా బాకీ తీర్చమని ఒత్తిడికి గురి కావడంతో అవమానాలు భరించలేక పొలంలోనే పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబీకులకు సమాచారం తెలియడంతో విజయవాడ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలియజేశారు.

## నేడే ప్రజా దర్బార్ ప్రారంభం



చాట్రాయి, డిసెంబర్ 2, ప్రభాతవార్త : ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేయాలని ఆలోచనతో రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహసిల్దార్ డి ప్రతాంతి చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళ, బుధవారాలలో ఉదయం 10 గంటల నుండి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా అందజేస్తే ఆయా శాఖల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించి సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తారని చెప్పారు. ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలతో పాటు రెవిన్యూ, పోలీస్, పంచాయితీరాజ్, డ్రైనేజ్, అంతర్గత రహదారుల మరి ఏ ఇతర సమస్యలైనా లిఖిత పూర్వకంగా తెలియజేస్తే పరిష్కార మార్గం దొరుకుతుందని ఆమె చెప్పారు. ప్రజల సమస్యలు తెలుసుకొని సత్వర పరిష్కారం చేయాలని ఆలోచనతో మంత్రి పార్థసారథి ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని కావున మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు



పెనుమంట్ర, డిసెంబర్–02, ప్రభాతవార్త: మండలంలో బట్ల మగటూరు వద్ద కారు బైక్ ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో బైక్ నడుపుతున్న సిద్ధ అఖిల్ (17) తీవ్ర గాయాలు పాలైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ప్రమాద విషయం స్థానికులు గమనించి 108 సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రుడను పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## డిసెంబర్ చివరినాటికి పల్లె పండుగ పనులు పూర్తి చేయాలి

## - పనులల్లో పూర్తి నాణ్యత కనబడాలి

**ఏలూరు/డిసెంబర్,2 (ప్రభాతవార్త) :** పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో చేపట్టిన సిసి రోడ్ల పనులను డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లాలోని ఎంపిడిఓలు, పంచాయితీరాజ్, డ్వామా అధికారులతో మండలాల వారిగా పల్లె పండుగ కింద చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీరాజ్ అధికారులకు నిర్దేశించిన వారం వారం పనులు లక్ష్యాలపై సమీక్షించారు. పనుల ప్రగతిలో వెనకబడిన మండలాల అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చేపడుతున్న పనుల సమాచారాన్ని రోజువారి నివేదిక ద్వారా సమర్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పనుల నిర్వహణలో ఏమైనా సమస్యలుంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలో చాట్రాయి, చింతలపూడి, నూజివీడు, జంగారెడ్డిగూడెం, కామవరపు కోట, తదితర మండలాలు పనుల పురోగతిలో వెనుకబడి ఉన్నాయని, సంబంధిత అధికారులు ఈ మండలాల్లో పనులు వేగవంతం చేసి డిసెంబర్ చివరినాటికి నూరు శాతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు పూర్తయిన 171 పనులకు సంబంధించిన బిల్లులు అప్ డేట్ చేయించి ఆన్ లైన్లో పొందుపరచాలని సంబంధిత మండల ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు. డిసెంబర్ 15 నాటికి ఎక్కువ పనులు పూర్తిచేసే విధంగా సంబంధిత ఎంపిడిఓలు, జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పర్యవేక్షించి వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులు, పని దినాలు సంబంధించిన నివేదిక సమీక్ష చేశారు. కొన్ని మండలాల్లో నిర్దేశించిన ఉపాధి హామీ పని దినాలు మండలాల్లో సరైన ప్రగతి లేదని దీనిని అధిగమించడానికి అధికారులు కృషి చేయాలన్నారు.

**పశుసంవర్ధక శాఖ పై సమీక్ష**

పశుసంవర్ధక శాఖ ద్వారా నిర్మిస్తున్న మినీ గోకులం షెడ్లకు సంబంధించిన పనులపై కలెక్టర్ సమీక్షించారు. కొన్ని మండలాల్లో సరైన ప్రగతి లేదని దీనిని అధిగమించడానికి పశు వైద్య శాఖ అధికారులు రైతులను సంప్రదించి వారికి అవగాహన కల్పించి త్వరితగతిన గోకులాలను పూర్తి చేసుకొనేల చైతన్య పరచాలన్నారు. గోకులాలు నిర్మాణంలో రైతులు ఆసక్తి కనపరచకపోతే వాటిని రద్దు పరిచి కావలసిన వేరే రైతుకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పశు వైద్య శాఖ ద్వారా చేపట్టిన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని 100% పూర్తి చేయాలని తెలిపారు. రైతులకు రుణాల నిమిత్తం ఇవ్వనిన దరఖాస్తులపై సమీక్షిస్తూ సంబంధిత బ్యాంక్ లతో ఎల్ డి యం ద్వారా ఎక్కువ దరఖాస్తులకు రుణాలు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. హౌస్ ఓల్డ్ సర్వేను వేయాలని పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ జి.నెహ్రూ బాబు, డ్వామా పిడి. సుబ్బారావు , వీడియో కాన్ఫరెన్స్ లో పశు సంవర్ధక శాఖ ఏడీలు పాల్గొన్నారు.


## శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు



పోడూరు (పాలకొల్లు ),డిసెంబర్–02, ప్రభాతవార్త: ఆధ్యాత్మిక కేంద్రం పాలకొల్లు శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారిని ఎన్నికల పరిశీలకులు కె హర్షవర్ధన్, ముఖ్యమంత్రి సెక్రెటరీ ప్రద్యుమ్న సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట నరసాపురం ఆర్డీవో దాసిరాజు, తహసిల్దార్ దుర్గ కిషోర్, సి ఐ రజిని కుమార్ ఉన్నారు.

## "జిల్లా యువ ఉత్సవ్" లో యువత పెద్దఎత్తున పాల్గొనాలి

**- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**



భీమవరం డిసెంబర్ 2 (ప్రభాతవార్త) :యువత జిల్లా స్థాయి యువ ఉత్సవాలలో పాల్గొని తమ ప్రతిభను చాటాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు.భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు %c% క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్ర (ఎన్.వై.కె) ఆధ్వర్యంలో డిసెంబర్ 7న వై ఎన్ కాలేజ్ నర్సాపురం నందు నిర్వహించనున్న "జిల్లా యువ ఉత్సవ్"కి గోడ పత్రికను సోమవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యువ ఉత్సవ్ లో భాగంగా ఇండియా @2047 అనే అంశం పై స్పీచ్, చిత్రలేఖనం, కవిత్వం, మొబైల్ ఫోటోగ్రఫీ విభాగాలలో వ్యక్తిగత పోటీలు కల్చరల్ (ట్రెడిషనల్, ఫోక్ (గ్రూప్), సైన్స్ ఎక్సిబిషన్ మేళా పోటీలలో గ్రూప్ మరియు వ్యక్తిగత పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో విజేతలను రాష్ట్ర స్థాయికి పంపడం జరుగుతుందన్నారు. యువత ఉత్సవ్ లో తమ పేర్లను https://forms.gle/ yQ2miKgqnNc7fRoq 6 లింక్ నందు నమోదు చేసుకోవాలని కోరారు. ఇతర వివరములకు ఈ 9989316106 మొబైల్ నెంబర్ సంప్రదించాలని తెలిపారు.

## ఎస్ ఆర్ కె ఆర్ లో అంతర్జాతీయ సదస్సు

భీమవరం డిసెంబర్ 2 (ప్రభాతవార్త) : భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈనెల 4, 5 ,6 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు " అల్గారిథమ్స్ ఇన్ అడ్వాన్స్డ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్"(ఐ సి ఎ ఎ ఐ ఐ-2024) పేరిట జరుగుతుందని సి ఎస్ ఈ హెడ్ , అంతర్జాతీయ సదస్సు జనరల్ చైర్ డాక్టర్ బి హెచ్ వి ఎస్ రామకృష్ణంరాజు , డాక్టర్ కె వి చంద్రశేఖర్ తెలిపారు. అంతర్జాతీయ సదస్సుకు హాజరయ్యే ప్రముఖుల వివరాలను సోమవారం మీడియాకు వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగే ఈ సదస్సు రెండవదని ఇది తమ కళాశాలలో జరగటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సదస్సుకు ప్రత్యేకంగా మలేషియా నుంచి డాక్టర్ జలీనా మహమ్మద్ అనాపి, దుబాయ్ నుండి రోబో టెక్ ఎక్స్ ల్యాబ్ వ్యవస్థాపకులు జాది ప్రస్టియో , అమెరికాలోని సరాకిల్ కార్పోరేట్ చెందిన డాక్టర్ బుద్ధరాజు రాజారావు, టెక్సాస్ నుండి ప్రశాంత్ మురుగేషన్, ఐఐటి హైదరాబాద్ నుండి ఎంవి పాండురంగారావు, ఎన్ఐటి రాయపూర్ నుండి డాక్టర్ ప్రదీప్ సింగ్ ,ఎన్ఐటి వరంగల్ నుండి డాక్టర్ కె.వి కాదాంబరి వంటి ప్రముఖులు అంతర్జాతీయ సదస్సులో పాల్గొని మాట్లాడనున్నారని పేర్కొన్నారు. కార్యక్రమానికి డాక్టర్ ఆర్ ఎన్ వి జగన్మోహన్, కన్వీనర్ గాను, టీఓకెపి ప్రసాద్ కో కన్వీనర్ గాను వ్యవహరిస్తున్నారని చెప్పారు. అంతర్జాతీయ సదస్సుకు విదేశాల నుండే కాకుండా దేశంలో ఐఐటీలు, ఎన్ఐటీ ల నుండి పలువురు నిపుణులు హాజరవుతున్నారని పేర్కొన్నారు.

## తణుకులో ఎయిడ్స్ అవగహన వారోత్సవాలు



తణుకు, డిసెంబర్ 2 (ప్రభాతవార్త): ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని తణుకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల 7 వరకు జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.పద్మావతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పది అడుగుల ఎత్తయిన రెడ్ రిబ్బన్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా జీవశాస్త్ర ఉపాధ్యాయులు అక్కిరెడ్డి రాంబాబు, ఉమాదేవి, పాల్ దేవదాస్ రాజు, వెంకటలక్ష్మి, సులోచన, రాధాకుమారి తదితరులు ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిపై అవగాహన కల్పించారు. స్టాఫ్ సెక్రటరీ జీజే ప్రభుదాస్, మాధవిలత, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానసిక వికాసం కల్పించడానికి క్రీడలు దోహదం

**- అరుణోదయ మనోవికాస కేంద్రంలో ఆటల పోటీలు**




భీమవరం డిసెంబర్ 2 (ప్రభాతవార్త): మానసిక వికాసం కల్పించడానికి క్రీడలు ఎంతో సహకరిస్తాయని, మానసిక వికలాంగ బాలలకు మరింత వికాసానికి ఆటలు నేర్పించడం కష్ట సాధ్యమని ఎస్ఆర్ కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డా ఎం జగపతిరాజు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, అరుణోదయ మనోవికాస కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆటల పోటీలను నిర్వహించారు. జగపతిరాజు మాట్లాడుతూ మనోవికాస కేంద్రంలో మానసిక వికలాంగులు చైతన్యవంతులుగా క్రీడలు ఆడటం వారి జీవితాలకు వెలుగునిస్తుంది గొప్ప విశేషమని, ఈ సంస్థకు మా సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. కేంద్రం డైరెక్టర్ చింతలపాటి అరుణాదేవి మాట్లాడుతూ గత 29 ఏళ్లుగా కేంద్రం నిర్వహిస్తున్నామని, ఈ బాలల్లో ఎంతో చైతన్యం పెరిగిందని, మాకు సంఘ సేవకుల అందరి సహకారం లభిస్తున్నదని అన్నారు. లయన్స్ క్లబ్ పూర్వాధ్యక్షులు నందమూరి రాజేష్, మానవతా సేవాసంస్థ కార్యదర్శి కారుమూరి చినబాబు మాట్లాడుతూ పిల్లలకు శిక్షణ అంతరా సాధ్యమని, నిర్వాహకుల సహనం దీక్ష అవసరమని, ఆ దీక్ష అరుణాదేవికి ఉందన్నారు. నిర్వాహకులు చిలుకూరి వెంకటరంగారావు మాట్లాడుతూ అరుణోదయ మనోవికాస కేంద్రంలోని బాలలకు బాస్కెట్ బాల్, బక్కెట్ ద బాల్, త్రోయింగ్ బాల్, హ్యాండ్ బాల్ పోటీలను నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో యల్లా సత్యనారాయణ దంపతులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ లో 248 అర్జీలు స్వీకరణ...

## - అర్జీ పరిష్కారం నాణ్యతతో వుండాలి ..

### జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.






ఏలూరు,, (ప్రభాతవార్త): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు సంబంధించి అర్జీల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి , ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇవ్వా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)లో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు,డీఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఆర్డీఓ, అచ్యుత అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు యం.ముక్కంటి, కె.భాస్కర్,మున్సిపల్ కమీషనర్ ఎ. భానుప్రతాప్ లతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈ రోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ లో 248 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. జిల్లా అధికారులు పిజిఆర్ఎస్ లో జిల్లాలోని అర్జీల పరిష్కారానికి సంబంధించి సొంత లాగిన్ ను ఓపెన్ చేసి ప్రతి అర్జీని పరిశీలించి అర్జీల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత కనబరచాలని, అర్జీలు రీఓపెన్ లేకుండా అధికారులు శ్రద్ధవహించాలని సూచించారు.

**అందిన అర్జీలలో కొన్ని...**

ద్వారకా తిరుమల మండలం దొరసానిపాడుకు చెందిన లక్కుంట్ల వెంకటేశ్వరరావు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఏలూరు రూరల్ శ్రీరామ నగర్ చెందిన గుత్తికొండ వెంకటరామారావు అర్జీనిస్తూ డ్రయిన్ వాటర్, వర్షపు నీరు సరైన పారుదల లేక తమ కాలనీ లో దోమలు చేరుతున్నాయని ఈ సమస్య పరిష్కారం కొరకు చర్యలు తీసుకోవాలని కోరారు. మండవల్లి మండలం కానుకొల్లు గ్రామానికి చెందిన పి. మీనా కుమారి అర్జీనిస్తూ గ్రామంలో మంచినీటి బావి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. నిడమర్రు మండలం చానమిల్లికి చెందిన సంకు నాగ రామాంజనేయులు తమ వ్యవసాయ భూమి పక్కన చేపల చెరువు తవ్వడం వల్ల తమ చేనుకు తీవ్ర నష్టం కలుగుతుందని ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఎస్ ఎం విద్యుత్

## ఈ సర్వే పూర్తి చేయాలి :కలెక్టర్ నాగరాణి




భీమవరం డిసెంబర్ 2 (ప్రభాతవార్త):జిల్లాలోని వ్యాపార వినియోగ విద్యుత్ కనెక్షన్లు ఎం ఎస్ ఎం ఈ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది తో గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఎం ఎస్ ఎం ఈ సర్వేకు సంబంధించి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా ఎంటర్ప్రైజెస్ పారిశ్రామిక వేత్తలు ఎం ఎస్ ఎం ఈ సర్వేకు పూర్తిగా సహకరించాలని కోరారు. పశ్చిమగోదావరి జిల్లాలో 90 వేలకు పైగా సూక్ష్మ చిన్న తరహా ఎంటర్ప్రైజెస్ విద్యుత్ కనెక్షన్ ఎం ఎస్ ఎం ఈ సర్వేను ఈ నెల నాలుగో తేదీ నుండి 2025 డిసెంబరు 15 తేదీ నాటికి గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది ఏపీ ఎంఎస్ ఎం ఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ రూపొందించిన ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా ఈ సర్వేను నిర్వహించాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా పరిశ్రమల శాఖ సమన్వయంతో పనిచేసి ఈ సర్వే ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఇప్పటివరకు బ్యాంకు ఖాతాలకు 87 శాతం ఎన్ పీ సీ ఐ అనుసంధానం చేయడం జరిగిందని అన్నారు. అయితే అత్తిలి, ఏలూరుపాడు, ఎలమంచిలి, పోడూరు, తాడేపల్లిగూడెం అర్బన్ పెనుమంట్ర, నరసాపురం మండలాల్లో ఎన్ పీ సీ ఐ సర్వే పురోగతిని పెంచాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యం.మంగపతిరావు, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై దోసిరెడ్డి, ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారి శ్రీపతి ఉ న్నారు.

## మావుళ్లమ్మ ఆలయం లో చండీహోమం



భీమవరం డిసెంబర్ 1 (ప్రభాతవార్త) : ఆదివారం అమావాస్య సందర్భంగా శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం లో మధ్దిరాల మల్లికార్జున శర్మ చండీహోమం నిర్వహించారు. 65 మంది దంపతులు ఈ హోమం లో పాల్గొన్నారు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

## ప్రజా హక్కుల సభను విజయవంతం చేయండి

## -దువ్వలో వాల్‌పోస్టర్లు ఆవిష్కరించిన నేతలు



తణుకు, డిసెంబర్ 2 (ప్రభాత వార్త): సీపీఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 4న బుధవారం విజయవాడ జింఖానా గ్రౌండ్ లో జరిగే ప్రజా హక్కుల సభ జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు బి.అప్పలస్వామి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం తణుకు మండలం దువ్వ గ్రామంలో ఈ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లు పార్టీ గ్రామ శాఖ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అప్పలస్వామి మాట్లాడుతూ అన్ని రంగాల కార్మికులకు ఆరోగ్య భీమా వర్తింపచేసి, ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయాలని, వైద్య రంగ ప్రైవేటీకరణ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. భూమి లేని నిరుపేదలకు భూమి, ఇల్లు లేనివారికి ఉచితంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్మికులకు రూ. 600 కనీస వేతనం అందించి ఏడాదికి 200 రోజుల పని దినాలు కల్పించాలని కోరారు. ఎన్ఆర్ఈజీఎస్ తరహాలో పట్టణ పేదలకు కూడా సమగ్రమైన ఉపాధి హామీ పథకం రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల పరిష్కారానికి బుధవారం విజయవాడలో జరిగే ప్రజా హక్కుల సభకు ముఖ్యఅతిథులుగా సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ దీపాంకర్ భట్టాచార్య, రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ బుగతా బంగారరావుతోపాటు రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నారని ఈ సభకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ నాయకులు పరదేశి నాగమల్లి, పి.శివ, బి.మహేష్, బి.రాము తదితరులు పాల్గొన్నారు.

## తణుకులో భూపతిరాజు సుబ్బరాజు వర్ధంతి

## నివాళులు అర్పించిన సీపీఐ జిల్లా కార్యదర్శి భీమారావు



తణుకు, డిసెంబర్ 2 (ప్రభాత వార్త): కమ్యూనిస్టు పార్టీ ఆశయసాధన లక్ష్యంగా ఆర్థిక అసమానతలు, కుల, మత వివక్షతలు లేని సమసమాజ స్థాపనకు భూపతిరాజు సుబ్బరాజు జీవితాంతం అంకిత భావంతో పనిచేశారని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. సీపీఐ నేత, స్వాతంత్ర సమరయోధులు భూపతిరాజు సుబ్బరాజు 19వ వర్ధంతి సందర్భంగా సోమవారం తణుకు కామ్రేడ్ వంక సత్యనారాయణ సురాజ్య భవన్‌లో భూపతిరాజు సుబ్బరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ తొలితరం కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా జిల్లాలో ముఖ్యంగా తణుకు ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తికి సుబ్బరాజు శక్తి వంచన లేకుండా కృషి చేశారన్నారు. వ్యవసాయ కార్మికులు, రైతాంగ సమస్యల పరిష్కారానికి ఎంతగానో శ్రమించారన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని అనేక సార్లు అరెస్టయి జైలు జీవితం గడిపారన్నారు. సుబ్బరాజు ఆశయసాధనకు సీపీఐ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి, సిపిఐ నాయకులు గార ప్రసాద్, డీవీఎస్ హనుమంతరావు, బొద్దాని మురళీ కృష్ణ, బొద్దాని కృష్ణ కిశోర్, నూనె రాధాకృష్ణ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# దర్శకుడిగా 25యేళ్ల జర్నీ

నేను ఊహించని ఎన్నోఅద్భుతాలు నా కెరీర్ లో జరిగాయి. దర్శకుడిగా 25యేళ్ల జర్నీ చాలా ఆనందాన్ని ఇచ్చింది. నన్ను ఇంత గొప్పగా ఆదరించిన ప్రేక్షకులకు, మీడియాకి, ఎంతగానో సపోర్ట్ చేసిన నిర్మాతలకు, నటీనటులకు, టెక్నిషియన్స్‌కు అందరికీ కృతజ్ఞతలు అన్నారు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ శ్రీను వైట్ల. నీ కోసం చిత్రంతో దర్శకుడిగా పరిచయమయ్యారు శ్రీనువైట్ల. మాస్ మహారాజ రవితేజ హీరోగా నటించిన ఈ చిత్రం అందరి ప్రశంసలు అందుకొని ఘన విజయాన్ని సాధించింది.

**దర్శకుడిగా 25 ఏళ్ల జర్నీ ఎలా అనిపిస్తోంది?** చాలా చాలా ఆనందంగా వుంది. డైరెక్టర్ కావాలని నా చిన్నప్పటి నుంచి కోరిక. చిన్న వయసులోనే సినిమాల కోసం చెన్నై వెళ్లాను. డైరెక్టర్ కావాలనే పాషన్, ఇంట్రస్ట్ వుంది తప్పా 25యేళ్లు దర్శకుడిగా వుంటానని నిజంగా ఆరోజు ఊహించలేదు. నేను ఊహించని ఎన్నో అద్భుతాలు నా కెరీర్‌లో జరిగాయి. **25 ఏళ్ల జర్నీలో ఇంకా సాధించాల్సిన లక్ష్యం ఏదైనా మిగిలిందా?** టు బి ఫ్రాంక్..25యేళ్లు అయ్యిందని అంటున్నారు. కానీ నేను నమ్మలేకపోతున్నాను. నిన్నమొన్నలానే వుంది నాకు. అనుభవంతో పాటు నాలో పాషన్ ఇంకా పెరుగుతోంది. నేను సాధించింది ఎక్కువని అనుకోను. ఇంకా మంచి మంచి సినిమాలు చేయాలనే కోరిక బలంగా వుంది. ఇంకా చాలా తీయాలని వుంది. **నీ కోసం సినిమా జర్నీ గురించి?** నాతొలి సినిమా ఆగిపోవడంతో డిస్సాపాయింట్ అయ్యాను. రవితేజ నా ఫ్రెండ్. ఆ టైంలో నన్ను బాగా ఎంకరేజ్‌చేశారు. నా ట్యాలెంట్ పై తనకి చాలా నమ్మకం. అప్పుడు ఒకథ రాసుకొని తక్కువ బడ్జెట్‌లో చేయాలని అనుకున్నాను. కొంత మంది కొత్తనిర్మాతలు వచ్చారు. అలా నీకోసం సినిమా స్టార్ట్‌చేశాం. **నీ కోసం సినిమాని రవితేజతో చేయడానికి కారణం?** రవితేజ వెరీ ట్యాలెంటెడ్. అప్పటికే ఆయన సింధూరం సినిమా చేశారు. తన ట్యాలెంట్‌పై నాకు బాగా నమ్మకంవుంది. ఆ కథకు తనే హీరో అనుకున్నాను. తనకి నాపై అదే అభిప్రాయం వుంది. ఇద్దరం కలసి కష్టపడి ఆ సినిమా చేశాం. **నీ కోసం సినిమాలో మీకు మోస్ట్ మెమర బుల్ మూమెంట్స్?** నాగార్జున డైరెక్షన్ ఆఫర్ చేయడం, రామోజీ రావుకి సినిమా నచ్చడం, ఆయన రిలీజ్‌చేయడం, అన్ని అవార్డ్స్ రావడం ఇవన్నీ మెమరబుల్ మూమెంట్స్. మీ జర్నీలో టాప్ 5 మూవీస్ చెప్పమంటే?ఆనందం, వెంకీ, రెడీ, దూకుడు, ఢీ. **అజిత్‌తో దూకుడు రీమేక్ చేస్తారని అప్పట్లో వినిపించింది? ఆ ప్రాజెక్ట్ చేయకపోవ డానికి కారణం?** సరిగ్గా అదే సమ యంలో బాద్ షా చేశాను. దాని వలన ఆ రిమేక్ కుదరలేదు. బాద్ షా పెద్ద హిట్ కావడం వలన దూకుడు రిమేక్ చేయలేక పోయాననే రిగ్రేట్ లేదు.



డైరెక్టర్ శ్రీను వైట్ల

# 'డియర్ కృష్ణ' మీట్ ది ప్రెస్

పి.ఎన్.బి సినిమాస్ బ్యానర్ పై రూపొందుతోన్న యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ డియర్ కృష్ణ. ఈ సినిమా ద్వారా పీఎన్ బలరామ్ రచయితగా, నిర్మాతగా పరిచయమవుతున్నారు. దినేష్ బాబు స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించడంతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ కృష్ణుడికి, కృష్ణ భక్తుడికి మధ్య జరిగిన ఒక మిరాకిల్‌ని ప్రేరణగా తీసుకొని, వాస్తవ సంఘటనల ఆధారంగా ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. అక్షయ్‌హీరోగా పరిచయం అవుతున్న డియర్ కృష్ణ చిత్రంలో యువ సంచలనం, ప్రేమలు చిత్రం ఫేమ్ మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఐశ్వర్య కూడా మరో హీరోయిన్‌గా నటిస్తున్నారు. రచయిత, నిర్మాత పి.ఎన్.బలరామ్ మాట్లాడుతూ, నేను ఈసినిమాకి నిర్మాతగా భావించట్లేదు. కృష్ణుడి సందేశాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్న వ్యక్తిగానే భావిస్తున్నాను. మా కుటుంబం శ్రీ కృష్ణుడిని ఎంతగానో ఆరాధిస్తాము. ఆయన ఆశీస్సులు మాకు ఎప్పుడూ ఉంటాయి. కృష్ణుడి వల్ల మా కుటుంబంలో జరిగిన మిరాకిల్‌నే కథగా తీసుకొని, డియర్ కృష్ణ సినిమాని రూపొందించడం జరిగింది. అదేంటంటే మా కుమారుడు అక్షయ్ అత్యంత రేర్ డిసీజ్ నుంచి, డాక్టర్లే ఆశ్చర్యపోయేలా ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. ఈసినిమాలో అక్షయ్ నే హీరోగా నటించాడు. ఈ చిత్రం కోసం మేము స్టార్స్‌ని తీసుకోవాలి అనుకోలేదు.ఎందు కంటే కృష్ణుడే సూపర్ స్టార్, కంటెంటే సూపర్‌స్టార్ మమ్మల్ని, మా సినిమాని కృష్ణుడే నడిపిస్తాడు అన్నారు. కథానాయకుడు అక్షయ్ మాట్లాడుతూ, నా జీవితంలో జరిగిన మిరాకిల్ ప్రేరణగా తీసుకొని రూపొందుతోన్న ఈచిత్రంలో నేను నటించడం సంతోషంగా ఉంది. మా కుటుంబానికి, కృష్ణుడికి మధ్య నడిచే ప్రేమకథే ఈ చిత్రం. మా నాన్న నాకు జన్మని ఇవ్వడమే కాదు, పునర్జన్మను కూడా ఇచ్చారు. ఆయన వల్లే నేను ఈరోజు ఇలా మీ ముందు ఉన్నాను. విజయ్ 69వ సినిమా షూటింగ్‌లో ఉండటం వల్ల మమిత ఈ ప్రెస్ మీట్‌కి రాలేక పోయింది. త్వరలో జరిగే ఇతర ప్రమోషనల్ ఈవెంట్స్‌లో ఆమె పాల్గొంటుంది అన్నారు. కథానాయిక ఐశ్వర్య మాట్లాడుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శకుడు దినేష్‌బాబుకి, నిర్మాతబలరామ్‌కి కృతజ్ఞతలు. అక్షయ్, మమిత, లోహిత్ లాంటి ఎందరో ప్రతిభగల నటీనటులు ఉన్న ఈ సినిమాలో భాగం కావడం సంతోషంగా ఉంది అన్నారు. సీనియర్ నటుడు లోహిత్ మాట్లాడుతూ, ఇది అద్భుతమైన ప్రేమ కథ. అయితే అన్ని ప్రేమ కథల లాంటిదికాదిది. ఒక కుటుంబం కృష్ణుడిని ప్రేమిస్తే వచ్చిన కథ. ఇలాంటి వాస్తవ కథను సినిమాగా తీసుకొస్తున్నబలరామ్‌కి ధన్యవాదాలు అన్నారు. చీఫ్ అసోసియేట్, అడిషనల్ డైలాగ్ రైటర్ నాగ నందేశ్వర్ గిడుతురి(నందు) మాట్లాడుతూ, నిజ జీవితంలో జరిగిన సంఘటనల ఆధారంగా చేసుకొని పీఎన్ బలరామ్ అద్భుతమైన కథ అందించారు. ఆ కథను అంతే అద్భుతంగా దర్శకుడు దినేష్ తెర మీదకు తీసుకొస్తున్నారు. ఈ సినిమా ప్రేక్షకులను ఖచ్చితంగా అలరిస్తుంది అన్నారు. గీత రచయిత గిరిపట్ల మాట్లాడుతూ, ఈ సినిమాలో మూడు అద్భుతమైన పాటలు రాసే లభించింది. ఆమూడు పాటల్లో ఒక పాటను లెజెండరీ సింగర్ ఎస్.పి.బాల సుబ్రహ్మాణ్యం పాడటం అదృష్టంగా భావిస్తున్నాను.



# 'శ్రీ సీతారామ జననం'కు 80 వసంతాలు

నటసామ్రాట్, లెజెండరీ అక్కినేని నాగేశ్వరరావు కథానాయకుడిగా నటించిన తొలి చిత్రం శ్రీ సీతా రామజననం 80 వసంతాలు పూర్తి చేసుకుంది. ఈ చిత్రంతో అత్యంత పిన్న వయస్కుడైన తొలి కథానాయకుడిగా చరిత్ర సృష్టించారు ఎయన్నార్. తొలి చిత్రంతోనే కథానాయకునిగా శ్రీ రాముని పాత్ర ధరించిన ఏకైక నటుడిగా ప్రేక్షకుల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని పొందారు. ఘంటసాల బలరామయ్య దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పద్యాలని ఎయన్నార్ సొంతగా పాడారు. 80 ఏళ్ల క్రితం శ్రీ సీతారామజననం చిత్రంతో కథానాయకుడిగా వెండితెరపై ప్రారంభమైన అక్కినేనినాగేశ్వరరావు ప్రయాణం కోట్లాదిమంది హృదయాలను హత్తుకుంటూ, స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. ఎయన్నార్ అసమానమైన వారసత్వం ప్రకాశిస్తూనే ఉంది. అందరి హృదయాలను తాకుతూ, తరతరాలుగా కోట్లాది మందికి స్ఫూర్తినిస్తుంది. ఎయన్నార్ సినీ ప్రస్థానం భారతీయ సినీ చరిత్రలో ఎప్పటికీ లిఖించి ఉంటుంది.



# 'పుష్ప 2' ది రూల్ నుంచి ఫీలింగ్స్ సాంగ్

క్రియేటివ్ జీనియస్ సుకుమార్ దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ పతాకంపై ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా, నేషనల్ క్రష్ రష్మిక మందన్న హీరోయిన్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రం పుష్ప 2. 2021లో విడుదల అయిన పుష్ప 1 చిత్రానికి సీక్వెల్‌గా ఈ చిత్రం డిసెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. సునీల్, ఫహాద్ ఫాసిల్, జగపతి బాబు, రావు రమేష్, అనసూయ భరద్వాజ్, ధనుంజయ తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషించనున్నారు. ఈ చిత్రానికి నవీన్ ఎర్నేని, రవిశంకర్ యెలమంచిలి నిర్మిస్తున్నారు. కాగా ఈ చిత్రం నుండి నేడు ఫీలింగ్స్ సాంగ్ విడుదల కావడం జరిగింది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించినా ఈ పాటకు చంద్ర బోస్ లిరిక్స్ రాయగా శంకర్ బాబు కందుకూరి, లక్ష్మి దాస తమ స్వరాన్ని జోడించి ఈ పాటను పాడడం జరిగింది. ఈ లిరికల్ సాంగ్ చూస్తుంటే అల్లు అర్జున్, రష్మిక మందన్నతో కలిసి



ఎంతో ఎనర్జిటిక్‌గా డాన్స్ స్టెప్పులు వేసినట్లు తెలుస్తుంది. ఈ పాటలో వింటేజ్ అల్లు అర్జున్‌ను చూస్తారు. మలయాళం లిరిక్స్‌తో మొదలై ఆ తర్వాత తెలుగు లిరిక్స్‌తో కొనసాగుతుంది. ఇప్పటికే ఈ చిత్రం నుండి మూడు పాటలు విడుదల కాగా అన్ని పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు మరోసారి ఈ సాంగ్‌తో చిత్ర బృందం ప్రేక్షకులను అలరించనుంది.




# యువి క్రియేషన్స్‌లో వరుణ్‌తేజ్

మెగాప్రిన్స్ వరుణ్ తేజ్, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ మేర్లపాక గాంధీ ఓ ఎక్సయిటింగ్ న్యూ ఎంటర్టైనర్ కోసం చేతులు కలిపారు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్‌ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మించనుంది.



మేర్లపాక గాంధీ, యువి క్రియేషన్స్‌తో వరుణ్ తేజ్‌కి ఇది ఫస్ట్ వెంచర్. వరుణ్ తేజ్ గతంలో బ్లాక్ బస్టర్ కంచె కోసం ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో జతకట్టారు. ఈ చిత్రం విమర్శకులు, ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకుంది. యువి క్రియేషన్స్‌లో బ్లాక్ బస్టర్ ఎక్స్‌ప్రెస్ రాజాని అందించిన డైరెక్టర్ మేర్లపాక గాంధీ ఇప్పుడు వరుణ్ తేజ్‌తో కలిసి ఒక యూనిక్ సినిమా టిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రం మార్చి 2025లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. డైరెక్టర్ మేర్లపాక గాంధీ అద్భుతమైన స్క్రిప్ట్‌ని రెడీ చేసిన ఈ ప్రాజెక్ట్‌లో వరుణ్ తేజ్ ఫ్రెష్ అండ్ యూనిక్ క్యారెక్టర్‌లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.

# 'సారంగపాణి జాతకం' రెండో పాట రిలీజ్

మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మించిన సినిమా సారంగపాణి జాతకం. ప్రియదర్శి, రూప కొడువాయూర్ జంటగా నటించారు. జెంటిల్‌మన్, సమ్మోహనం విజయాల తర్వాత మోహనకృష్ణ ఇంద్రగంటి, శివలెంక కృష్ణప్రసాద్ కలయికలో రూపొందుతున్న మూడో చిత్రమిది. డిసెంబర్ 20న థియేటర్లలోకి వస్తుంది సినిమా. టైటిల్ సాంగ్ సారంగో సారంగో.. కొన్ని రోజుల క్రితం విడుదలైంది. రెండో పాట సంచారి.. సంచారి...ని విడుదల చేశారు. సంచారి సంచారి... ఎటువైపో నీ దారి, చిరునామా లేని లేఖలా.. చెలి కాటుక చీకటి రేఖలా అంటూ సాగిన ఈ గీతాన్ని సరస్వతీపుత్ర రామజోగయ్య శాస్త్రి రాశారు. వివేక్ సాగర్ స్వరపరచిన అందమైన బాణీకి సంజీత్ హెగ్డే గాత్రం తోడు కావడంతో పాటలో విరహ వేదన అందంగా ఆవిష్కృతం అయింది. సంచారి సంచారి... పాట గురించి దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి మాట్లాడుతూ, ఎటువంటి కథలోనైనా భావోద్వేగం లేకపోతే ఆ కథకు పరిపూర్ణత ఉండదు, సారంగపాణి జాతకం లాంటి పూర్తి నిడివి హాస్యరస చిత్రంలో కూడా! ముఖ్యంగా సారంగపాణి జాతకం సినిమాలో ప్రధానమైన అంశం ప్రేమ. తాను ప్రాణంగా ప్రేమించిన అమ్మాయికి, తన నమ్మకానికి మధ్య నలిగిపోయిన వ్యక్తి కథే సారంగపాణి జాతకం. సంచారి అనే పాట తన నమ్మకం వల్ల తాను ప్రాణంగా ప్రేమించే అమ్మాయిని కోల్పోయే సందర్భంలో వస్తుంది. కొంత విరహ వేదన, కొంత ఆ అమ్మాయిని కోల్పోతాననే తపన వేదన మేళవించిన గీతమిది. ద్వితీయార్థంలో కీలకమైన సందర్భంలో వచ్చిన తర్వాత కథ గమనాన్ని మారుస్తుంది.అమ్మాయిని పొందాలనే అతని కోరికను బలంగా మార్చి, ఆఖరి ఆటంకాన్ని ఎదుర్కోవడానికి ప్రేరేపిస్తుంది. ఈ పాటకు కథలో మంచి ప్రాముఖ్యం ఉంటుంది. నాకు చాలా చాలా ఇష్టమైన పాటల్లో ఇదొకటి. సంజీత్ హెగ్డే అద్భుతంగా పాడిన పాట. రామజోగయ్య శాస్త్రి ఎంత బాగా రాస్తారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు అన్నారు. ప్రియదర్శి పులికొండ, రూప కొడువాయూర్ జంటగా నటించిన ఈ సినిమాలో నరేష్ విజయ కృష్ణ, తనికెళ్ళ భరణి, శ్రీనివాస్ అవసరాల, వెన్నెల కిశోర్, వైవా హర్ష, శివ న్నారాయణ, అశోక్ కుమార్, రాజా చెంబోలు, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడ్డి, కల్పలత, రూప లక్ష్మి, హర్షిణి, కె.ఎల్.కె, మణి, ఐమ్యాక్స్ వెంకట్ ఇతర ప్రధాన తారాగణం. ఈ చిత్రానికి మేకప్ చీఫ్: ఆర్.కె వ్యామజాల, కాస్ట్యూమ్ చీఫ్: ఎన్. మనోజ్ కుమార్.



# షార్ట్ ఫిలిం అవార్డ్స్‌లో 'సత్య'

హార్ట్ టచింగ్ షార్ట్ ఫిలింగా అందరి ప్రశంసలు పొందింది సుప్రీమ్ హీరో సాయిదుర్గ తేజ్ నటించిన సత్య. ఈ షార్ట్ ఫిలిం ఫిలింఫేర్ షార్ట్ ఫిలిం అవార్డ్స్ 2024లో పీపుల్స్ ఛాయిస్ కేటగిరిలో అవార్డు గెల్చుకుంది. ఈ అవార్డు గెల్చుకున్న హ్యాపీ మూవ్‌మెంట్‌ను టీమ్ సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకున్నారు. సత్య షార్ట్ ఫిలింలో స్వాతి రెడ్డి హీరోయిన్‌గా నటించింది. హర్షిత్, హన్షిత నిర్మాతలుగా వ్యవహరించారు. విజయకృష్ణ వీకే దర్శకత్వం వహించారు. మ్యూజికల్ షార్ట్ ఫిలింగా సత్య ప్రేక్షకులకు మంచి అనుభూతిని ఇచ్చింది.



# 'ముఫాసా: ది లయన్ కింగ్' ప్రెస్ మీట్

మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ముఫాసా: ది లయన్ కింగ్ డిసెంబర్ 20, 2024న ఇండియాలో ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషలలో విడుదల కానుంది. బారీ జెంకిన్స్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం 2019లో లైవ్‌యాక్షన్ ది లయన్ కింగ్ బ్లాక్ బస్టర్ విజయాన్ని కొనసాగిస్తూ ప్రేక్షకులని అలరించబోతోంది. ముఫాసాకి సూపర్ స్టార్ మహేష్ బాబు వాయిస్ ఇస్తున్నారు. మహేష్ బాబు వాయిస్ ఓవర్‌లో రిలీజైన ట్రైలర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు అభిమానులకు స్పెషల్ ట్రీట్ ఇస్తూ సూపర్ స్టార్ మహేష్ బాబు అద్భుతమైన పోస్టర్‌ను నమ్రతా శిరోద్కర్ ఘట్టమనేని గ్రాండ్ మీడియా ఈవెంట్‌లో లాంచ్ చేశారు. టాకా పాత్రకు వాయిస్ హీరో సత్యదేవ్, టిమోన్ పాత్ర వాయిస్ ఇచ్చిన అలీ ఈ వేడుకలో పాల్గొన్నారు. పుంబా పాత్రకు బ్రహ్మానందం, కిరోస్ పాత్రకు అయ్యప్ప పి శర్మ వాయిస్ అందించారు. ప్రెస్ మీట్‌లో నమ్రతా శిరోద్కర్ ఘట్టమనేని మాట్లాడుతూ, డిస్నీ టీంకి థాంక్ యూ. చాలా శ్రద్ధతో ఈ ప్రాజెక్ట్‌ని చేశారు. ఇలాంటి ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌ని డబ్ చేయడం ఒక ఛాలెంజ్, డిస్నీ టీం చాలా ఎఫెర్ట్ పెట్టి అద్భుతంగా తెలుగు ఆడియన్స్ ముందుకు తీసుకొస్తున్నారు. ఇది ఫ్యామిలీ ఫిల్మ్. ఎమోషనల్ రైడ్. మహేష్ బాబు చాలా ఎంజాయ్ చేస్తూ డబ్బింగ్ చెప్పారు. సినిమా అద్భుతంగా వచ్చింది. తప్పకుండా అందరికీ నచ్చుతుందనే నమ్మకం వుంది అన్నారు. హీరో సత్యదేవ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మన వాయిస్ డిస్నీ లైబ్రెరీలో వుండడం అనేది గ్రేట్ ఎచీవ్మెంట్. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు చిన్న క్యారెక్టర్ చేశాను. ఓ సీన్‌లో మహేష్ నాభుజంపై చెయ్యి వేస్తూ మాట్లాడతారు. అప్పుడు నా ఆనందానికి అవధులు లేవు. తర్వాత సరిలేరు నికెవ్వరులో ఒక క్యారెక్టర్ చేశాను. ఇప్పుడు ఆయనతో కలసి టాకా అనే క్యారెక్టర్‌కి వాయిస్ చెప్పడం చాలా ఆనందంగా వుంది. ఈ సినిమాకి డబ్బింగ్ చెప్పిన తర్వాత ఆ ఎమోషన్‌లో వుండటం వలన యాని మల్స్‌ని చూస్తే తమ్ముడు అన్న అనే ఫీలింగ్ కలిగేది (నవ్వుతూ). ముఫాసా అంత ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. మహేష్ పంచస్ అద్భుతంగా పేలాయి. సినిమాని చాలా ఎంజాయ్ చేస్తారు అన్నారు. యాక్టర్ అలీ మాట్లాడుతూ, డిస్నీ వారికి ధన్యవాదాలు. ఈ ప్రాజెక్ట్ డబ్బింగ్ చెప్పడం వెరీ స్పెషల్. ది లయన్ కింగ్ సినిమా మన అందరికీనచ్చింది. ఇప్పుడుముఫాసా కూడా చాలా అద్భుతంగా వచ్చింది. మహేష్ ముఫాసాకి డబ్బింగ్ చెప్పడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. టిమోన్ పాత్రకు డబ్బింగ్ చెప్పడం నా అదృష్టం. డిస్నీ లైబ్రెరీలో నా వాయిస్ రెండు వందల సంవత్సరాలు వుండిపోతుంది. ఒక యాక్టర్‌కి కావాల్సినది ఇదే. తప్పకుండా ఈ సినిమా అందరికీ నచ్చుతుంది అన్నారు.



# గుండెను కాపాడుకోవాలంటే..



మన శరీరంలో ముఖ్యమైన భాగం గుండె. చాలా సున్నితమైన ఈ విషయాన్ని ఎంతో జాగ్రత్తగా చూసుకోవాలి. కానీ, మారుతోన్న జీవనశైలిలో గుండె సంబంధిత సమస్యలు విపరీతంగా పెరుగు తున్నాయి. ఈ కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరం. ప్రత్యేకించి మహిళలు గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే నెలసరి సమస్యలను తగ్గించు కోవడం, పీసీఓఎస్ ను అదుపు చేయడంతో పాటు వైద్యం కూడా తీసుకోవాలంటున్నారు నిపుణులు.

వ్యాయామం ఎలాంటి సమస్యకైనా విరుగుడుగా పనిచేస్తుంది. ఎక్సర్సైజ్ చేయడం వల్ల గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం తక్కువని కొన్ని అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. అందుకే క్రమం తప్పకుండా వర్కవుట్ను రొటీన్లో భాగం చేసుకోవడం మంచిది. రోజూ కనీసం పది వేల అడుగులు వేయడం, మెట్లెక్కడం, భోజనం తర్వాత కాసేపు నడవడం.. ఇలా శరీరానికి కాస్త శ్రమ కలిగిస్తే చక్కటి ఫలితం ఉంటుంది.

✦ గుండె ఆరోగ్యంగా ఉండాలంటే బరువును అదుపులో ఉంచుకోవడం కూడా కీలకమే. ఈ కావలసిన ఎత్తును బట్టి ఎంత బరువు (బీఎంఐ) ఉండాలో నిర్ధారించుకోవాలి. మీ బీఎంఐ ఎంతో తెలుసుకొని.. బరువు పెరగాలా, తగ్గాలా, దాని కోసం ఎలాంటి ఆహార నియమాలు పాటించాలి?. ఎలాంటి వ్యాయామాలు చేయాలి? వంటి విషయాలన్నీ నిపుణులను అడిగి తెలుసుకుంటే మంచిది. ఇలా బీఎంఐని అదుపులో ఉంచుకోవడం వల్ల గుండె సమస్యలు వచ్చే అవకాశం తగ్గుతుంది

✦ రక్తంలో చక్కెర స్థాయులు, బీపీ పరీక్ష చేయించుకోవడం వల్ల ఏమైనా హెచ్చు తగ్గులుంటే డాక్టర్ సలహా మేరకు వాటిని అదుపు చేసుకోవచ్చు.

✦ చిరుతిండ్లు, నూనె సంబంధిత పదార్థాలంటే ఎవరికైనా ఇష్టమే! కానీ వాటిని అమితంగా తీసుకుంటే మాత్రం బరువు పెరిగిపోయి గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. కాబట్టి ఇలాంటి ఆహార పదార్థాలను పూర్తిగా తీసుకోవడం లేదా వీటిని పూర్తిగా పక్కన పెట్టడం మంచిదట.

✦ శరీరానికి తగిన పని చెప్పకుండా గంటల తరబడి ఒకేచోట కూర్చుండిపోయే వారిలో గుండె అబ్బులు, మధుమేహం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి శరీరానికి తగినంత వ్యాయామం అందేలా జాగ్రత్తపడాలి.

✦ మానసిక సమస్యలు కూడా గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. కాబట్టి మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ధ్యానం, యోగా, శ్వాస సంబంధిత వ్యాయామాలు సహకరిస్తాయి. ఇలా మనం తీసుకునే జాగ్రత్తలన్నీ గుండె ఆరోగ్యాన్ని అందించడమే కాదు.. ప్రత్యుత్పత్తి వ్యవస్థలో లోపాలు, నెలసరి సమస్యలు, ఇతర అనారోగ్యాల నుంచి కూడా విముక్తి కలిగిస్తుంది. కాబట్టి వీటిని గుర్తు పెట్టుకొని పాటిస్తే గుండె ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవచ్చు. ◻

# పచ్చదనాన్ని పెంచే ప్రయత్నం చేస్తూ..



**ఆ ఊరు చుట్టుపక్కల.... మంజుల అంటే ఎవరూ గుర్తుపట్టలేకపోవచ్చు. కానీ, మొక్కల మంజుల అంటే చిన్నా, పెద్ద ఎవరైనా ఆమె గురించి చెబుతారు. ఇష్టంగా తాను వేల మొక్కల్ని పెంచడమే కాదు... మరెంతో మందిలోనూ స్ఫూర్తిని నింపి ఆ దిశగా నడిపిస్తున్నారు. అంగన్వాడీ టీచర్గా తన బాధ్యతల్ని నిర్వర్తిస్తూనే అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.**

మాది నెల్లూరు జిల్లా గంగపట్నం. మొక్కలపై ప్రేమ ఎప్పుడు పుట్టిందో స్పష్టంగా చెప్పలేను కానీ.... చిన్నప్పుడే మొదలైంది. ఆరో తరగతి నుంచే స్నేహితులకు మొక్కలు ఇవ్వడం, నా దగ్గర లేనివాటిని వారి నుంచి తీసుకోవడం అలవాటైంది. ఆ ఇష్టం నాతోపాటు పెరిగి పెద్దదయ్యింది. నా పెళ్లయ్యాక కొన్నాళ్లు అద్దె ఇంట్లో ఉన్నాం. అక్కడ పెంచేందుకు స్థలం లేకున్నా కుండీల్లో నాట. అయితే, తరవాత మరో ఇంటికి వెళ్లాల్సి వచ్చినప్పుడు చాలా ఇబ్బంది పడ్డా. దాన్ని నాన్న గమనించారు. నాకోసం పెరటితోట ఏర్పాటు చేసుకునేలా ఇల్లు కొన్నారు. దాంతో నాకు రెక్కలొచ్చినంత సంతోషం కలిగింది. దాన్ని నా ఊహకు తగ్గట్లు అందమైన బృందావనంగా ఏర్పాటు చేసుకున్నాను. ఈ తోటకు నాన్న గుడి రామకృష్ణారెడ్డి(జీఆర్కే గార్డెన్) అని పెట్టా. దశల వారీగా 520చ. గజాల విస్తీర్ణంలో సుమారు 3000 రకాలను నాటేశా.

**అరుదైన రకాలెన్నో....**తోటపనిపై ఇష్టం, లార్డెన్లో దొరికిన ఖాళీ సమయం, యూట్యూబ్ వీడియోల ఫలితంగా మిద్దె తోటనూ ఏర్పాటు చేశా. ఇప్పుడు నా పెరట్లో అంగుళం తొట్టె నుంచి 100 లీటర్ల డ్రమ్ వరకూ 1000కి పైగా కుండీలు ఉన్నాయి. వాటిల్లో కూరగాయలు, పూల మొక్కలు, లతలు, బోన్సాయ్ వృక్షాలు, సక్యులెంట్స్ తో పాటు... పండ్లలో సుమారు 100 రకాలు పెంచుతున్నారు. ఇక, రుద్రాక్ష మిరియాలు, ఆల్ స్పైస్, చెర్రీ, జామ, నేరేడుల్లో వైవిధ్యమైన రకాలు, రామలక్ష్మణహనుమ ఫలాలు, ఆలివ్, మిల్క్ ఫ్రూట్, అవకాడో వంటి ప్రత్యేక దేశీ, విదేశీ రకాలు ఉన్నాయి. గుడికి, బడికి, ఫంక్షన్.... ఇలా ఎక్కడికి ఏ పని మీద వెళ్లినా వెంట ఓ మొక్కని తీసుకెళ్తా. బ్యాగులో లంచ్ బాక్సు లేకున్నా... వెంట ఓ మొక్క మాత్రం ఉండాల్సిందే. మాకు భౌతికంగా దూరమైన నాన్న జ్ఞాపకంగా ఓ మామిడి చెట్టుని నాట. అందులోనే ఆయన్ని చూసుకుంటా. అది కూడా నాన్నలాగే నీడనిస్తూ, తియ్యటి పండ్లను ఇస్తుంది. ప్రేమతో పలకరిస్తుంది. మొక్కలు పెంచాలంటే కోరిక మాత్రమే కాదు సహనం, సహకారం కూడా అవసరం. ఈ మొక్కల పర్యవేక్షణలో అమ్మ సుగుణమ్మ సాయం ఎంతో, మావారు, మా అమ్మాయి కూడా నా అభిరుచికి తోడ్పాటునిచ్చేవారే.

**అవగాహన కల్పిస్తూ...** అయితే, ఇలా పర్యావరణ పరిరక్షణకు, ఆరోగ్య సంరక్షణకు నేను మాత్రమే కృషిచేస్తే సరిపోదనిపించింది. అందుకే, గత పదిహేనేళ్లుగా అందరికీ అవగాహన కల్పిస్తూ పచ్చదనాన్ని పెంచే ప్రయత్నం చేస్తున్నాను. వృత్తిరీత్యా అంగన్వాడీ టీచర్ని. ఇందుకూరు మండలంలో పనిచేస్తున్నారు. ఈ బడికి వచ్చే పిల్లలతో అంగన్వాడీ కేంద్ర ప్రాంగణంలో మొక్కలు నాటడం పరిపాటి అయితే, ఇన్చార్జ్ సూపర్వైజర్ నాతోటి టీచర్లకు మరింత అవగాహన కల్పిస్తున్నా. వీటి పెంపకంతో వచ్చే పండ్లూ, కాయలు, కూరగాయలు పిల్లలకు అందుతాయి. మొక్కల పెంపకంమీద ఆసక్తి, అభిరుచి ఉన్నవారంతా... నెల్లూరు మిద్దె తోటలు పేరుతో వాట్సాప్, ఫేస్ బుక్ బృందాల్లో సభ్యులుగా ఉన్నారు. రెండేళ్ల క్రితం నేనూ అందులో చేరా. అనతి కాలంలోనే కీలక సభ్యురాలిగానూ మారా అప్పటి నుంచి తరచూ సమావేశాలు నిర్వహించడం, కొత్త మొక్కల పరిచయం, విత్తనాలు పంచుకోవడం, పెంపకంలో ఏ సమస్యలు వంటివెన్నో చర్చిస్తూ ఔత్సాహికుల ను ప్రోత్సహిస్తున్నాం. స్థలం లేకున్నా సులువుగా మొక్కల్ని పెంచడం ఎలానో చెబుతాం. సేంద్రియ మందులూ, వినియోగంపై అవగాహన కల్పిస్తాం. అంతేకాదు. నూతన గృహప్రవేశ వేడుకలు చేసినట్లే... సభ్యులంతా కలిసి తల ఒక మొక్కను తీసుకెళ్లి.. ఆసక్తి ఉన్నవారింట్లో నూతన మిద్దె తోట ప్రారంభోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఒకరికొకరం తోడ్పా టునిస్తూ సాగుత ఇంటి, మిద్దెతోటలపై ఆసక్తి చూపుతున్న మహిళల సంఖ్య పెరిగింది.

**పురస్కారాలు....**మొక్కల సంరక్షణ అంటే పసిపిల్లల్ని సాకి నట్లే బోలెడంత ఖర్చు ఎందుకు అంటుంటారు. చాలా మంది. ఇంట్లో వాడే పండ్లూ, కూరగాయలు మా తోట లోనివే ఇవి ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం. దీనివల్ల అనారోగ్య సమస్యలకు వెచ్చించేలా ఆదా చేస్తున్నట్లే కదా, మిద్దెతోటల పెంపకంలో రాణిస్తున్నందుకు రైతునేస్తం ఫౌండేషన్ శ్రీ తుమ్మేటి రఘోత్తం రెడ్డి పేరుతో పురస్కారం అందించింది ఈ ఏడాది మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించిన తెలుగు పల్లెలకు వెలుగు దివ్వెలు పుస్తకంలో ఇక నా కథకూ చోటు దక్కింది. అన్నీ నాకు రెట్టింపు ఉత్సాహాన్నిస్తున్నాయి. ◻

# కొబ్బరి పీచు పారేస్తున్నారా ?



కొబ్బరికాయలతోపాటే వచ్చే పీచుని పారేస్తున్నారా? పాత్రలు తోమడానికి స్టీల్ స్క్రబ్బర్ కన్నా కొబ్బరి మీచు సౌకర్యంగా ఉంటుంది. ప్లాస్టిక్ స్క్రబ్బర్తో పోలిస్తే పర్యావరణహితం కూడా.

✦ ఇత్తడి పాత్రలో కొబ్బరి పీచును ప్రొట్టులా చేసి వేసి అందులో కొద్దిగా కర్పూరం వేసి మండిస్తే ఇంట్లో దుదర్వాసనలు దూరమవుతాయి. దోమల బెడద కూడా ఉండదు.

✦. నరిసిన జుట్టుకు ఇది డైలా కూడా ఉపయోగపడుతుంది. ఒక పాత్రలో కొబ్బరి పీచు వేసి నల్లగా మరేంతవరకూ వేయించుకోవాలి. తర్వాత దాన్ని మెత్తగా పొడిగా చేసుకుని అందులో కొబ్బరి నూనె ఆవనూనె వేసి ప్లేస్ట్గా చేసుకుని రంగు మారుతుంది.

✦. కొంతమంది ఆర్థరైటిస్ కారణంగా బాధపడుతుంటారు. అలాంటి వారికి కొబ్బరి ఔషధంలా పనిచేస్తుంది. ఈ పీచుతో టీ తయారు చేసుకొని తాగడం వల్ల దీనిలో ఇన్ఫ్లమేటరీ గుణాలు నొప్పులను నయం చేస్తాయి. ◻

# పిల్లల బొమ్మలు పరిశుభ్రంగా..



పాపాయి పుట్టిందన గానే... తనకోసం బోలెడు బొమ్మలు తెచ్చేస్తాం. ఖరీదైన లోషన్లూ, క్రీములు కొని రాస్తాం. జ్యూసు, పాలు, నీళ్లు... తాగడానికి ప్రత్యేకంగా సీసాలు పెడతాం. అంతా బాగుంది కానీ, అన్నీ మంచివేనా? అంటే కాదనే చెబుతున్నాయి పలు అధ్యయనాలు. ఇవన్నీ హానికారక రసాయనాలతో తయారవుతున్నాయనీ, పసివాళ్లకు హానిచేస్తాయనీ వైద్యులూ హెచ్చరిస్తున్నారు.

ముఖ్యంగా వీటి వినియోగంతో చర్మ, నాడీ సంబంధిత సమస్యలతో పాటు క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. శాస్త్రీయ పరిశోధనలు, అందుబాటులో ఉన్న సమాచారం, పెరిగిన అవగాహన... కారణాలు పిల్లల వస్తువులు విషపూరితమవుతున్నాయన్న విషయం అందరిలోనూ ఆందోళన కలిగిస్తుంది. పాలకోసమో, నీళ్లకోసమో వాడే ప్లాస్టిక్ బేబీ బాటిళ్లలో బిస్ఫినాల్ ఎ(బీపీఈ) ఉంటుంది. ఇది వేడి ద్రవపదార్థాల ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఇక, బుజ్జాయిలకు బాడీకేర్ ఉత్పత్తులంటూ ప్రత్యేకంగా అమ్మినా సరే... అందులోనూ సల్ఫేట్లూ, పారాబెన్లూ పుష్కలంగా ఉంటున్నాయట

డైపర్లు, టాల్కం పౌడర్లూ మినహాయింపు కాదు. ఏ వస్తువైనా కొనేటప్పుడే లేబుల్ని సరిచూసుకోవాలి. బేబీ ఆయిల్స్ కు ప్రత్యామ్నాయంగా సహజ నూనెలు, డైపర్లకు బదులుగా కాటన్ లంగోటీలు... స్థిరిస్తే సరి. ఈ సూత్రాన్ని బొమ్మలు కొనేట ప్పుడూ మరిచిపోవద్దు. వాటిలో లెడ్, థాలెట్స్, బీపీఏ, పీవీసీ... వంటి హానికారక రసాయనాలు ఎక్కువగా ఉంటున్నాయి. ప్లాస్టిక్ బాటిళ్లను వినియోగించకుండా... స్టీల్, గాజు రకాలను ఎంచుకోండి. అలానే, ఏ వస్తువు కొన్నా తప్పనిసరిగా రెండు సార్లు శుభ్రం

మయోనైజ్నీ సరైన అభ్యాసంలో తయారు చేయకపోతే ప్రాణాంతకంగా మారుతుందనడానికి ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలే ఉదాహరణ. తాజాగా దీన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకించింది. మరి ఇప్పుడెలా అంటారా? దాన్ని మే రిపించేలా ఈ ఆరోగ్యకరమైన ప్రత్యామ్నా యాలెన్నో. వాటిలో కొన్ని...



# మయొనైజ్‌కి బదులుగా..

**కాజూ క్రీమ్:** ఓ రెండు కప్పులు తీసుకుని ఒకదానిలో జీడిపప్పుని, మరో దానిలో రెండు ఖర్జూరాలను రాత్రంతా నాననివ్వాలి. ఉదయాన్నే వాటిని కడిగి మిక్సీలో మెత్తగా రుబ్బుకోవాలి. దానికి కాస్త వినెగర్ కూడా చేర్చితే కమ్మగా, తియ్యగా క్రీమీగా ఉంటుంది. జీడిపప్పులో కాపర్, ఫాస్ఫరస్, మెగ్నీషియం, మాంగనీస్ వంటి పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. హై ప్రొటీన్స్, తగినంత కాల్షియం కూడా దొరుకుతుంది.

**మాస్టార్డ్ సాస్:** ఆవాల్ని కడిగి పెట్టుకోవాలి. ఆపై రెండు పచ్చిమిర్చి, చిన్న అల్లం ముక్క చెంచా ధనియాల పొడి, చిటికెడు పంచదార, రుచికి తగినంత ఉప్పు తీసుకుని మిక్సీలో వేయండి. అవి కాస్త నలిగాక కొన్నినీళ్లు పోసి **మెత్తగా రుబ్బి...** ఆ మిశ్రమంలో నిమ్మరసం పిండితే సరి. మాస్టర్డ్ సాస్ రెడీ శాండ్ విచ్ని దీనితో తినొచ్చు. ఇది గ్లూటెన్ ఫ్రీ కూడా.

హమస్: ఉడకబెట్టిన సెనగలు, ఆలివ్నూనె, వెల్లుల్లి, ఉల్లి, కొన్ని మిరియాలు, తగినంత ఉప్పు వేసి మెత్తగా రుబ్బుకోవాలి. దీనికి కాస్త వినెగర్ చేర్చితే భలే రుచిగానూ ఉంటుంది. దానిలో మయొనైజ్ కంటే తక్కువ కెలొరీలు, ఎక్కువ ప్రొటీన్, యాంటీ ఆక్సిడెంట్స్, ఫైబర్ అన్నీ ఉంటాయి. ◻

# అమ్మల బాధలు తీరుస్తారిక్కడ...

మాతృత్వం గొప్ప తగ్గకు పిల్లల పెంపకంలో ఎన్నో సందేహాలు, వ్యక్తిగత వృత్తిగత జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకోవడంలో బాబందులు.. అలాగని కంగిపోతే ఈ సిరి సుబ్బునై శోమవ్వాలనుకున్నారు. కోగము చెందిన ఇస్లాం అందుకో వేదికను ఏర్పాటు చేశారు. మరెన్నో సౌకర్యాలనూ అందించా అనే పేరెంట్ దానికోసమే హ్యాపీ మామీస్ ప్లాన్ని ఏర్పాటు చేశారు. అందులో భాగం గానే పేరెంట్స్ కే ఉన్నారు. ఇక్కడ పిల్లలకు సురక్షిత, ప్రేమపూర్వక వాతావరణాన్ని కల్పిస్తూనే తల్లులకు మార్గదర్శకత్వాన్ని అందిస్తారు. నిద్ర కరువైతే వచ్చి హాయిగా విశ్రాంతి తీసుకోవచ్చు. తమ అనుభవాలను పంచుకోవచ్చు: సలహాలు పొందొచ్చు. ఈ అవకాశం కొత్తగా అమ్మయిన వారికే అనుకునేరు. టీనేజీ పిల్లలున్న మదర్స్ వరకూ ఎవరైనా రావొచ్చు. అంతేకాదు. ఇక్కడ సభ్యత్వం తీసుకున్నవారికి పేరెంటింగ్ సపోర్ట్ మాత్రమే దొరుకుతుందని అనుకోవద్దు. సెల్కేర్, హెల్త్కేర్నీ నిర్వహిస్తున్నారు. లైఫ్‌సెల్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా మార్నింగ్ వాకర్స్ క్లబ్, జిమ్ పార్టనర్స్ తో అనుసంధానం చేస్తారు. ఉపాధి శిక్షణ, ఉద్యోగ అవకాశాలనూ అందిస్తారు. వ్యాపారాలు చేసేవారికి వారి ఉత్పత్తులను అమ్ముకునేందుకు ప్లాట్ఫామ్ని ఇస్తారు. ఈ పనులన్నీ అమ్మలపై ఒత్తిడిని తగ్గించి ఆత్మవిశ్వాసాన్ని అందిస్తాయనేది సభ నమ్మకం. నిజమే కదూ! ◻



కేఫ్ నెలల పాపాయిని పలి ఉద్యోగానికి వెళ్తున్నాడనే అపరాధ భావం ఓ అమ్మది... పిల్లాడు ఫోన్ వదలడు లేయడే ఆందోళన. పెళ్లి అంటూ పిల్లల్ని వదులుకున్నానే వేదన క...జనన్నీ చూడడానికి చిన్న విషయాల్లా, ప్రతి ఇంట్లో కనిపించే సాధారణ సమస్యల్లా అనిపిస్తున్నా.. సరైన పరిష్కారం దొరకకపోతే ఎన్నో చిక్కుల్ని ఎదుర్కోవాలి. . మాంటిస్సోరి ఎడ్యుకేటర్, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ కో ఇరవైఏళ్ల పాటు పనిచేశారు. ఈ కోరికనే పిల్లల్ని పెంచేటప్పుడు అమ్మలు పడే ఇబ్బందుల్ని గమనించారామె. చిన్న చిన్న పరిష్కారాలు సైతం తెలియక సతమతమవ్వడు చూశారు. నిజానికి ఏ బాధైనా పంచుకుంటే పోతుందంటారు. మరి చెప్పుకొంటే వినేవాళ్లు, అర్థం చేసు కునే వ్యక్తులూ, సలహాలిచ్చే వాళ్లూ ఉందా!

# మార్గశిర మాసం



ఆది నారాయణుడు సూర్యుడు వృశ్చిక రాశి నుండి ధనురాశిలోనికి ప్రవేశించే సమయం నుంచి ధనుర్మాసం ప్రారంభమవుతుంది. ఈ మాసంలో మహావిష్ణువు వద్ద పరమాత్ముడు.. మాసానాం మార్గశీర్షాహం.. మాసాలలో మార్గశిర మాసాన్ని నేనే అని స్వయంగా చెప్పాడు. ఈ మాసంలో చేసే పూజ, హోమం, అభిషేకం, ఇలా ఏ దైవకార్యం చేసినా దానిని స్వయంగా తనే స్వీకరిస్తానని ప్రకటించాడు. శుద్ధ పాడ్యమి నుండి ఈ మాసమంతా శ్రీ మహా విష్ణువుని పూజిస్తారు. ప్రాతః కాలం ఆచరించే స్నానాన్ని మాఘ స్నానాలు అంటారు. శ్రీ మహా విష్ణువుకి ప్రీతికరమైన ఈ మాసంలో విష్ణు సహస్రనామ పఠనం అనంతకోటి పుణ్య ఫలితాలనందిస్తుంది. గురువారం చేసే పూజలు అత్యంత విశిష్టమైనవిగా పురాణాలు పేర్కొన్నాయి. జ్యోతిష్యాన్ని అనుసరించి ఈ నెలను..



ఆవునేతితో దీపాన్ని వెలిగించి.. విష్ణు సహస్ర నామం, భగవద్గీత పారాయణ చేస్తారో వారికి విష్ణు కటాక్షం లభిస్తుందని విష్ణు పురాణం చెప్తుంది. తెలుగు మాసాల్లో ఒకొక్క మాసం ఒకొక్క విశిష్టతను కలిగి ఉన్నాయి. కార్తీక మాసం నుంచి నేడు మార్గశిర మాసంలో అడుగు పెడం.. ఈ నేపథ్యంలో హిందూ సనాతన ధర్మంలో మార్గశిర మాసం ప్రాముఖ్యత విశిష్ట తెలుసుకుందాం.. హేమంత ఋతువులోని మొదటి మాసం మార్గశిరం.. మృగశిర నక్షత్రం.. పూర్ణిమ కలయిక వలన ఈ మాసానికి మార్గశీరమని పేరు. ఈ మాసం గురించి శ్రీకృష్ణ

సౌరమాన ప్రకారం ధనుర్మాసమని, చంద్రమాన ప్రకారం మార్గశిర మాసమని అంటారు. ఆధ్యాత్మికంగా కూడా ప్రసిద్ధిగాంచింది. ఆధ్యాత్మికం గా ప్రసిద్ధమైన ఈ మాసంలో ప్రకృతి సౌందర్యాన్ని, శాంతిని సంతరిస్తుంది. ◻

ఆధ్యాత్మికం

# పాదాలు పొడిబారితే..

**చాలామందికి కాళ్లు, పాదాల వద్ద ఉంటే చర్మం పొడిగా మారి పొలుసుల్లా ఊడిపోతుంటుంది.** ముఖ్యంగా చలికాలంలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. వాటిని కవర్ చేయడానికి చాలా ఇబ్బందులు పడుతుంటారు. అయితే ఇంట్లో లభ్యమయ్యే సహజసిద్ధమైన పదార్థాలను ఉపయోగించే కాళ్లు, పాదాల వద్ద ఉండే చర్మాన్ని తిరిగి పొందండి. మృదువుగా మార్చుకోవచ్చం టున్నారు. నిపుణులు.



బాగా వేడిగా ఉన్న నీటితో స్నానం చేయడం; ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయటికి వెళ్లకు, రసాయనాలు అధికంగా ఉన్న సబ్బులు వాడడానికి, శీతల గాలులు.. వంటి కారణాల వల్ల కాళ్లు, పాదాల వద్ద ఉన్న చర్మం తేమను కోల్పోయి పొడిబారినట్లుగా.. పొలుసుల్లా రాలిపోతుంటాయి. తగినంత తేమను తిరిగి అందించడం ద్వారా అక్కడి చర్మాన్ని మళ్లీ సాధారణ స్థితికి తీసుకురావచ్చు.

**ఓట్స్‌తో......** కొద్దిగా ఓటికి తగినన్ని రోజ్వాటర్ జత చేసి పేస్టో కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని కాళ్లు, పాదాలపై అప్లై చేసి కాసేపు మృదువుగా మర్దన చేయాలి. తర్వాత 20 నుంచి 30 నిమిషాల పాటు ఆరనిచ్చి చల్లని నీళ్లతో కడిగేసుకోవాలి. అనంతరం పొడి వస్త్రంతో తుడుచుకొని మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ఇలా రోజుకి 3 సార్ల చొప్పున 15 రోజుల నుంచి నెల రోజుల పాటు చేయడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది. ఇక్కడ రోజ్వాటర్కి బదులుగా పచ్చిపాలు కూడా ఉపయోగించుకోవచ్చు.



**యాపిల్ సైడర్ వెనిగర్ తో...** బకెట్ గోరువెచ్చని నీళ్లలో అరకప్పు యాపిల్ సైడర్ వెనిగర్ వేసి బాగా కలపాలి. ఇందులో 15 నుంచి 20 నిమిషాల పాటు పాదాల్ని ముంచి ఉంచాలి. తర్వాత పాదాల్ని బయటికి తీసి చర్మం పైపొరల్లో ఉన్న మృతకణాలు పోయేలా చేతులతోనే మృదువుగా రుద్దుకోవాలి. ఆపై మరోసారి కాళ్లు కడుక్కొని ఆరక మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మంపై ఉంటే మృతకణాలు తొలగిపోతాయి. అలాగే చర్మం తేమను సంతరించు కుంటుంది.



**పెట్రోలియం జెల్లీతో...** కాళ్లు, పాదాలు శుభ్రంగా కడుక్కొని ఆరనివ్వాలి. తర్వాత పెట్రోలియం జెల్లీ అప్లై చేసుకొని చర్మం లోపలి పొరల్లోకి ఇంకేలా మృదువుగా మర్దన చేసుకోవాలి. ఈ చిట్కా రోజూ రాత్రి నిద్రించే ముందు క్రమం తప్పకుండా పాటించడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది. పెట్రోలియం జెల్లీ చర్మానికి సహజసిద్ధంగా తేమను అందించడమే కాకుండా పొడిబారిన చర్మాన్ని తిరిగి సాధారణ స్థితికి తీసుకురావడంలో సమర్థంగా పనిచేస్తుంది. ◻

# కర్పూరం ఎందుకంటే...

**లడ్డూ మిఠాయిల రుచి కుంటే కూడా వాటిల్లో కర్పూరం వాసన మరీమరీ ఆకట్టుకుంటుంది. ఆ "సుగంధ పరిమళంలో ఒక తాజాదనం ఉంటుంది. అది మనల్ని ఎక్కడికో తీసుకెళ్తుంది. కానీ ఈ ఘైన వాసన ఆరోగ్యపరంగా మంచిదేనా అనే సందేహం కలగటమూ సహజం. ఇంతకీ ఎందుకు, ఎంతవరకూ వాడాలో చూద్దాం...**

కర్పూరం సిన్నమోమం కర్పూర చెట్టు నుంచి తయారవుతుంది. ఇది లడ్డూ, ఖీర్, హల్వా, బర్ఫీ అంటే స్వీట్ల రుచిని రెట్టింపు చేస్తుంది. జీర్ణప్రక్రియను మెరుగుపరుస్తుంది. కొన్ని భాగాల్లో ఐదు భోజనం తర్వాత అరుగుదల సమస్య తలెత్తకుండా కాస్త కర్పూరం సేవిస్తారు. కుమపువ్వుల కర్పూరాన్ని కూడా చాలా తక్కువ



పరిమాణంలో వాడాలి. మోతాదు మించితే విషతుల్యమై వాంతులు, వికారం, తల తిరగటం వంటి సమస్యలొస్తాయి. పిల్లలకు మరీ ప్రమాదం. దాగే సెంట్లు, కలరా ఉండలు వంటివాటిల్లో ఉపయోగించే కర్పూరం వంటకు నిషిద్ధం. సాయనాలు, హానిచేసే పదార్థాలు లేకుండా ఆహారం కోసం తయారుచేసిన కర్పూరాన్ని మాత్రమే. వాడాలి. దీన్ని మిఠాయిలోనే కాదు.. సౌందర్యసాధనాలు, సుగంధద్రవ్యాలు, మందులు, అత్తర్లలోనూ జయోగిస్తారు. క్రిమినాశినిగానూ పని చేస్తుంది. ఆహ్లాదం గొల్పుతూ స్వచ్ఛతను, తాజాదనాన్ని ఈ పరిమళం వ్యతిరేక శక్తులను పోగొట్టి ఆధ్యాత్మికతను పెంచుతుందని నమ్ముతారు. ద్వారం డబ్బా మూత గట్టిగా గించుకుంటే ఆవిరైపోతుంది. ◻

ఆట




# 'పింక్' టెస్టుకు రెడీ

## తుది జట్టులో కీలక మార్పులు
## బ్యాటింగ్ ఆర్డర్‌లో కూడా ఛేంజింగ్
## ఆస్ట్రేలియాతో 6 నుంచి రెండో టెస్టు

**ఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో రెండో టెస్టు డిసెంబర్ 6 నుంచి జరగనుంది. తొలి టెస్టులో ఘన విజయం సాధించిన భారత్.. రెండో టెస్టుకు మాత్రం తుది జట్టులో మూడు మార్పులు చేస్తోంది. పెర్త్ టెస్టులో 295 పరుగుల తేడాతో గెలిచి 5 టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని భారత్ ఘనంగా ఆరంభించింది. ఇదే జోష్‌లో రెండో టెస్టుకు సిద్ధమవుతోంది. ఈ సిరీస్‌లోనే కీలకమైన టెస్టుగా భావిస్తున్న పింక్ బాల్ టెస్టు డిసెంబర్ 6 నుంచి ప్రారంభం కానుంది. ఈ టెస్టే టీమిండియాకు కీలకంగా మారింది. గత పర్యటనలో భారత జట్టు ఇదే వేదికపై జరిగిన పింక్ బాల్ టెస్టులో చిత్తుగా ఓడింది. రెండో ఇన్నింగ్స్‌లో 36 పరుగులకే ఆలౌట్ అయి ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. అయితే, ఈసారి మాత్రం అలా జరగకూడదనే ఉద్దేశంతో టీమిండియా ఆటగాళ్లు ముమ్మర సాధన చేస్తున్నారు. ఈ నేపద్యంలోనే తొలి టెస్టుకు దూరమైన కెప్టెన్ రోహిత్ శర్మ రెండో టెస్టుకు అందుబాటులోకి వచ్చాడు. జట్టుకు ఇదొక శుభ పరిణామం కాగా, తొలి టెస్టుకు దూరమైన వన్ డౌన్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ కూడా కోలుకున్నాడు. దీంతో ఆడిలైడ్ టెస్టు కోసం టీమిండియా తుది జట్టులో పలు మార్పులు చేసే దిశగా సెలక్టర్లు కసరత్తు చేస్తున్నారు. తొలి టెస్టుతో పోలిస్తే.. రెండో టెస్టుకు భారత తుది జట్టులో మూడు మార్పులు చోటు చేసుకుంటాయనే ప్రచారం క్రికెట్ వర్గాల్లో నెలకొంది. కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు, శుభ్‌మన్ గిల్ కూడా తుది జట్టులోకి రానున్నారు. దేవ్‌దత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్‌ల స్థానాలను రోహిత్, శుభమన్‌లతో భర్తీ చేస్తారనే టాక్ నడుస్తోంది. ఇక ఏకైక స్పిన్నర్‌గా పెర్త్ టెస్టులో ఆడిన వాషింగ్టన్ సుందర్ బెంచ్‌కే పరిమితం కావొచ్చని తెలుస్తోంది. అతడికి బదులు అనుభవం ఉన్న రవీంద్ర జడేజా వైపే మేనేజ్‌మెంట్ మొగ్గు చూపే అవకాశం ఉంది.

ఈ మూడు మార్పులు చేస్తే.. జట్టు సమతూకంగా మారుతుందని సెలక్టర్లు భావిస్తున్నారు. అంతేకాకుండా టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్‌లో కూడా మార్పులు చోటు చేసుకుంటాయని తెలుస్తోంది. యశస్వి జైస్వాల్‌తో పాటు, రోహిత్ శర్మ ఓపెనర్‌గా వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆ తర్వాతి స్థానంలో శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీలు ఆడే దశగా మారుపలు చేస్తున్నారు. పెర్త్ టెస్టులో ఓపెనర్‌గా వచ్చిన కేఎల్ రాహుల్ ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం కన్పిస్తోంది.

కాగా డిసెంబర్ 6 నుంచి అడిలైడ్ వేదికగా రెండో టెస్టు ప్రారంభం కానుంది. పింక్ బాల్‌తో ఈ టెస్టు జరగనుంది. భారత కాలమానం ప్రకారం ఈ డే/నైట్ టెస్టు ఉదయం 9.30 గంటలకు మొదలవుతుంది.



## కామన్వెల్త్ కరాటేలో పతకాల మోత మోగించిన తెలంగాణ

### భారత్ ఖాతాలో 2 స్వర్ణాలు, రెండు కాంస్య పతకాలు

**ఢిల్లీ:** కరాటే చాంపియన్‌షిప్‌లో తెలంగాణ క్రీడాకారులు మెరిశారు. దక్షిణాఫ్రికాలోని డర్బన్ వేదికగా గత నెల 28 నుంచి నాలుగు రోజుల పాటు జరిగిన 11వ కామన్‌వెల్త్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలుముగిశాయి. ఈకరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో తెలంగాణ కరాటే క్రీడాకారులు పతకాల మోత మోగించారు. ఆడుతున్న తొలి టోర్నీలోనే రాష్ట్రానికి చెందిన రామినేని రోహన్, అమ్రది విశాల్ రెడ్డి, తాళపత్రి ఆరాధ్య పతకాలు గెలిచి చరిత్ర సృష్టించారు. ఈ పోటీల్లో భాగంగా 63 కిలోల విభాగంలో రోహన్ స్వర్ణం గెలవగా, 57కిలోల కేటగిరిలో విశాల్‌కాంస్యం నెగ్గాడు. అలాగే 42కిలోలవిభాగంలో ఆరాధ్య స్వర్ణం గెలిచింది. అంతేగాక ఆమె అండర్-14 విభాగంలోనూ కాంస్యం సొంతం చేసుకుంది.



## ప్రపంచ చెస్ ఛాపియన్‌లో మళ్లీ డ్రా

### రసవత్తరంగా గుకేశ్, లిరెన్ మధ్య టోర్నీ

**ఢిల్లీ:** ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో డ్రా ల పర్వం కొనసాగుతోంది. గుకేశ్, లిరెన్ మధ్య జరుగుతున్న ఈ మెగా టోర్నీ మరో రౌండ్‌ను ఇరువురు ఆటగాళ్లు డ్రాగా ముగించారు. తొలి మ్యాచ్‌లో లిరెన్ నెగ్గగా మూడో మ్యాచ్‌లో గుకేశ్ గెలిచాడు. ఇక 2, 4, 5వ మ్యాచ్‌లు డ్రా కాగా తాజాగా వరుసగా మూడో మ్యాచ్ లోనూ అదే ఫలితం పునరావృతమైంది. 46 ఎత్తుల తర్వాత డ్రాకు ఇరువురూ అంగీకరించారు.

6 గేమ్‌లు గుకేశ్, లిరెన్ తలా 3 పాయింట్లతో (ముందుగా 7.5 పాయింట్లకు చేరినవారు విజేతగా నిలుస్తారు) కొనసాగుతున్నారు. కాగా మరో 8 గేమ్‌లు మిగిలున్న ఈ టోర్నీలో 8 మ్యాచ్‌ల తర్వాత ఇరువురికి సమాన పాయింట్లు ఉంటే అప్పుడు టై బ్రేక్ గేమ్స్‌కు అదనపు రోజును కేటాయించే అవకాశముంది. దాదాపు సగం దశకు చేరుకున్నప్పటికీ గుకేశ్, లిరెన్ ఇద్దరూ డ్రా లకు మొగ్గుచూపుతుండటంతో రాబోయే మ్యాచ్‌లలో పోరు మరింత రసవత్తరంగా ఉండటం ఖాయంగా కన్పిస్తోంది.

# తొలి టి20లో పాక్ గెలుపు

### జింబాబ్వేపై 57 పరుగుల తేడాతో విజయం

**ఢిల్లీ:** జింబాబ్వేతో జరుగుతున్న తొలి టీ20లో పాకిస్థాన్ శుభారంభం చేసింది. బులవాయోలో జరిగిన మ్యాచ్‌లో 57 పరుగుల తేడాడో ఆతిథ్య జింబాబ్వేపై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి పాకిస్థాన్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ ఇన్నింగ్స్‌లో నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 165 పరుగులు చేసి స్వల్ప స్కోరుకే ఆగిపోయింది. ఓమైర్ యాసఫ్ 16 పరుగులు, సైమ్ ఆయూబ్ 24






పరుగులు, ఉస్మాన్ ఖాన్ 30 బంతుల్లో 39 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్స్‌లు, సల్మాన్ అఘా 13 పరుగులు చేసి ఔటయ్యారు. ఆఖర్లో తయ్యబ్ తాహీర్ 25 బంతుల్లో 39 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్, ఇర్ఫాన్ ఖాన్ 15 బంతుల్లో 27 పరుగులు, 3 ఫోర్ల స్కోరును వేగంగా రాబట్ట అజేయంగా నిలిచారు. జింబాబ్వే బౌలర్లలో రిచర్డ్ సగరవ సికిందర్ రాజా, వెల్లింగ్టన్ మనకడ్జ, ర్యాన్ బర్గ్ తలో వికెట్‌ను దక్కించుకున్నారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన జింబాబ్వే 15.3 ఓవర్లలో 108 పరుగులకే కుప్పకూలింది. కెప్టెన సికిందర్ రజా 28 బంతుల్లో 39 పరుగులు, 4 ఫోర్లు, తదివనషీ మరుమని 20 బంతుల్లో 33 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్‌తో రాణించారు. ఇక మిగిలిన 9 మందిలో ఏ ఒక్కరూ కనీసం 10 పరుగులైనా చేయలేకపోయారు. పాకిస్థాన్ బౌలర్లలో అబ్రార్ అహ్మద్ 3 వికెట్లు, సుఫియా 3 వికెట్లు దక్కించుకోగా, రవూఫ్ 2 వికెట్లు పడగొట్టాడు. దీంతో మూడు మ్యాచ్ల సిరీస్‌లో పాకిస్థాన్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. కాగా మూడు వన్డేలు, మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ల కోసం పాకిస్థాన్ జట్టు జింబాబ్వేలో పర్యటిస్తోంది. తొలి టీ20కు ముందు జరిగిన మూడు మ్యాచ్ వన్డే సిరీస్‌ను పాకిస్థాన్ 2-1 తేడాతో కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌లో తొలి వన్డే గెలిచి సంచలనం సృష్టించిన జింబాబ్వే ఆ తర్వాత వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడి సిరీస్‌ను కోల్పోయింది.

## వరల్డ్ టెన్నిస్ టూర్‌లో.. తెలంగాణ అమ్మాయి రిషితకు సింగిల్స్ టైటిల్



**ఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించే వరల్డ్ టెన్నిస్ టూర్ జూనియర్-జే 100 బాలికల సింగిల్స్ టైటిల్‌ను తెలంగాణ అమ్మాయి బసిరెడ్డి రిషితరెడ్డి కైవసం చేసుకుంది. ఢిల్లీలో మూడు రోజుల పాటు జరిగిన ఈ టోర్నీలో భాగంగా ముగిసిన గర్ల్స్ సింగిల్స్ ఫైనల్స్‌లో రిషిత 4-6, 6-4, 6-3తో రష్యాకు చెందిన నెల్లి ఇవానోవాను చిత్తుచేసింది. ఈ టోర్నీ తొలి రౌండ్ నుంచి ఎదురైన ప్రత్యర్థినల్లా ఓడిస్తూ ఆమె ఫైనల్‌కు చేరింది. ఇక తదుపరి తుది పోరులో రిషిత తొలి సెట్‌ను కోల్పోయింది. అయినప్పటికీ తర్వాత పుంజుకుని రష్యా అమ్మాయిని ఓడించింది. ఐటీఎఫ్ జూనియర్ ర్యాంకింగ్స్‌లో భాగంగా తెలంగాణలో అగ్రస్థానంలో ఉన్న రిషిత, భారత్‌లో 3వ ర్యాంకును కలిగి ఉంది. కాగా ఈ నెల 16, 19 తేదీలలో జరుగబోయే ఇంటర్నేషనల్ లాన్ టెన్నిస్ క్లబ్ రాడ్ లీవర్ క్లబ్‌లో రిషిత భారత్ తరఫున ప్రాతినిథ్యం వహించనుంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 2:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో జీడీపీ వృద్ధి నెమ్మదించడంతో దాని ప్రభావం ఆరంభంలో సూచీలపై పడింది. దీంతో నష్టాల్లో ప్రారంభమైన మార్కెట్ సూచీలు, మధ్యాహ్నం తర్వాత రాణించాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్ షేర్లు సూచీలను ముందుకు నడిపించాయి. దీంతో సెన్సెక్స్ మళ్లీ 80 వేల పాయింట్ల వద్ద ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 79,743.87 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైన కొద్దిసేపటికే మరింత నష్టాల్లోకి జారుకుని 79,308 వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఆ తర్వాత కోలుకుని లాభాల్లోకి వచ్చిన సూచి చివరికి 445.29 పాయింట్ల లాభంతో 80,248.08 వద్ద ముగిసింది. నిఫ్టీ 144.95 పాయింట్ల లాభంతో 24,276.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 11 పైసలు క్షీణించి 84.71 వద్ద ముగిసింది.




సిమెంట్ ధరలు పెరిగే అవకాశం ఉందన్న వార్తల నేపథ్యంలో సెన్సెక్స్ 30 సూచీలో అల్ట్రాటెక్ సిమెంట్ (3.93 శాతం) ప్రధానంగా లాభపడింది. ఆపై జేఎస్ డబ్ల్యూ స్టీల్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, టైటాన్ షేర్లు లాభపడ్డాయి. ఎన్టీపీసీ, హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 72,68 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2659 డాలర్ వద్ద కొనసాగింది.

## అప్పర్ సర్క్యూట్‌లో సుజ్లాన్ షేర్లు

**ముంబై, డిసెంబరు 2:** సుజ్లాన్ ఎనర్జీ స్టాక్ సోమవారం 5 శాతం అప్పర్ సర్క్యూట్ తాకి ఒక్కోటి రూ.66.12 స్థాయి వద్ద ఎన్ఎస్ఈలో ప్రయాణాన్ని ముగించాయి. దీంతో కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.91,140 కోట్లకు చేరుకుంది. అయితే భారత స్టాక్ మార్కెట్లలో కొనసాగుతున్న ఒడిదొడుకులతో పాటు అమెరికా అధ్యక్షుడిగా ఎంపికైన ట్రంప్ రెన్యూవబుల్ ఎనర్జీకి వ్యతిరేకంగా కీలక వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఈ రంగంలోని అనేక కంపెనీల షేర్లు కొంత కుదుపుకు గురైన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం స్టాక్ ఈ షాక్ నుంచి తిరిగి తేరుకుని వేగంగా దూసుకుపోవటం ప్రారంభించింది. సుజ్లాన్ స్టాక్ రేటింగ్ మార్చిన బ్రోకరేజ్.. కొత్త టార్గెట్ ధర గడచిన గత ఐదు రోజుల్లో సుజ్లాన్ ఎనర్జీ షేరు 2.72 పడిపోయింది. గత నెలలో షేరు 0.30 క్షీణతను చూసింది. సుజ్లాన్ ఎనర్జీ షేర్లు 6 నెలల్లో 32.24 రాబడిని అందించగా.. 2024లో ఇప్పటి వరకు పెట్టుబడిదారులు 72 శాతం మేర రాబడిని అందుకున్నారు. ఇక దీర్ఘకాలం విషయానికి వస్తే ఐదేళ్ల లో ఈ ఎనర్జీ స్టాక్ తన ఇన్వెస్టర్లకు 3173 శాతం భారీ రాబడిని అందించి మల్టీబ్యాగర్ గెయిన్స్ తెచ్చిపెట్టింది. బ్రోకరేజీల మాట ఇదే.. ఈ తరుణంలో సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్ కంపెనీ షేర్లపై ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ జేఎం ఫైనాన్షియల్ తన అంచనాలను వెల్లడించింది. ముందుగా రెన్యూవబుల్ ఎనర్జీ కంపెనీ షేర్లకు తీగ్ర్రేటింగ్ అందిస్తూ ఒక్కో షేరుకు టార్గెట్ ధరను రూ.81గా ఫిక్స్ చేసింది. సుజ్లాన్ ఎనర్జీ కంపెనీ తన వృద్ధి సామర్థ్యంపై మార్కెట్లకు ఇన్వెస్టర్లకు ఆశాజనక సంకేతాలను పంపుతోం దని బ్రోకరేజ్ వెల్లడించింది. వ్యాపార వృద్ధి, భౌగోళిక విస్తరణ కోసం సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్ సానుకూల చర్యలు తీసుకుంటోందని బ్రోకరేజ్ వెల్లడించింది. ప్రస్తుతం రెన్యూవబుల్ ఎనర్జీ కోసం కొనసాగుతున్న బూమ్ రానున్న 34 ఏళ్ల పాటు కొనసాగుతుందని ఇంధన రంగంలోని నిపుణులు చెబుతున్నారు.




## 11% పెరిగిన ఇళ్ల ధరలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాల్లో ఇళ్ల ధరలు వార్షిక ప్రాతిపదికన సగటున 11 శాతం మేర (హౌసింగ్ ధరలు) పెరిగినట్లు ఓ నివేదిక వెల్లడించింది. జులై-సెప్టెంబర్ త్రైమా సికంలో అత్యధికంగా ఢిల్లీరాజధాని ప్రాంతంలో ఈ పెరుగుదల 32శాతంగా నమో దైంది. ఆయా నగరాల్లో వార్షిక ప్రాతిపదికన సగటున గృహాల ధరలు 11 శాతం పెరిగాయని, ఇంత చదరపు అడుగు సగటు రూ.11 వేలకు చేరిందని (కార్పెట్ ఏరియాను పరిశీలిస్తుంది) నివేదిక. 2021 నుంచి వరుసగా 15వ త్రైమాసికం లోనూ ఈ పెరుగుదల నమోదైందని, ఢిల్లీలో అత్యధికంగా ఈ పెరుగుదల 32 శాతం మేర పెరిగి సగటు ధర రూ.11,438కి చేరిందని నివేదిక పేర్కొంది. బెంగళూరులో ఒక్కో ఎస్ఎఫ్‌టి రూ.9,471 నుంచి రూ.11,743కు చేరిందని నివేదిక. త్రైమాసికంలోనూ ఈ పెరుగుదల నమోదైందని, అమ్మకానికి 10 లక్షల ఇళ్లు దేశంలో 8 ప్రధాన నగరాల్లో 10 లక్షల యూనిట్లు విక్రయం కావాల్సి ఉందని నివేదిక నివేదిస్తుంది. వార్షిక ప్రతిపదికన ఈ సంఖ్య తగ్గుతూ వస్తోందని



అత్యధికంగా ముంబయి మెట్రోపాలిటన్ రీజియన్ లోనే దాదాపు 40 శాతం ఇళ్లు అమ్ముడవ్వాల్సి ఉందని నివేదిక పేర్కొంది. హైదరాబాద్‌లో ఈ తరహా ఇళ్లు వార్షిక ప్రాతిపదికన 28 శాతం పెరిగినప్పటికీ, త్రైమాసిక ప్రాతిపదికన తగ్గుముఖం పట్టినట్లు నివేదిక.

## రిలయన్స్, ఓఎన్‌జిసిలకు బిగ్ రిలీఫ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** దేశీయంగా ఉత్పత్తి చేస్తున్న ముడి చమురుపై విధిస్తున్న విండ్‌ఫాల్ ట్యాక్స్‌ను రద్దు చేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంటుంది. ఒప్పందం గత క్రమంగా కసరత్తు చేస్తున్న ప్రభుత్వం ఎట్టకేలకు తన నిర్ణయాన్ని ప్రకటించింది. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కేంద్రం తాజా నిర్ణయంతో రిలయన్స్, ఓఎన్‌జీసీలకు భారీ ఊరట లభించినట్లయింది. దీంతో ఆయా కంపెనీల రిఫైనింగ్ మార్జిన్లు పెరుగుతున్నాయి. పెట్రోల్, డీజిల్, విమాన ఇంధనం (ఏటీఎఫ్), క్రూడ్ ఉత్పత్తులు ఎగుమతులపై 2022 జులై 1 నుంచి కేంద్రం విండో ఫాల్ ట్యాక్స్ విధిస్తోంది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరిగిన నేపథ్యంలో ఆయా కంపెనీలకు పెద్దఎత్తున లాభాలు వస్తుండడంపై విధించే పన్నునే విండ్‌ఫాల్ ట్యాక్స్‌గా ప్రకటించింది. రెండువారాల సగటు చమురు ధరల ఆధారంగా ప్రతి 15 రోజులకోసారి ప్రభుత్వం ఈ రేట్లను సవరిస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలో విండ్‌ఫాల్ ట్యాక్స్ రద్దు చేయాలని కేంద్రం నిర్ణయానికొచ్చింది. దీనితోపాటు పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై ప్రభుత్వం విధిస్తున్న రోడ్డు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెస్సును కూడా రద్దు చేసింది. విండ్‌ఫాల్ రద్దు వార్తల నేపథ్యంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు 1.30 శాతం లాభంతో రూ.1309 వద్ద ట్రేడవుతోంది.



## ఒకే రోజు 3,200 ఓలా స్టోర్లు..

**ముంబై, డిసెంబరు 2:** భారతదేశంలో ఇవి రంగంలో పెద్ద మార్పులు జరుగుతున్నాము. ఈ క్రమంలో పోటీ సైతం ఎక్కువగానే ఉన్నందున దీనిని తట్టుకునేందుకు, కస్టమర్లకు మరింతగా చేరువకావాలని ఓలా నిర్ణయించింది. ఈ క్రమంలో కంపెనీ తనస్టోర్ల ఏర్పాటుతో పాటు సర్వీస్ మెరుగుపరచటంపై దూకుడు పెంచింది. దేశంలో అతిపెద్ద ఇవి టూవీలర్ తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ డిసెంబర్ 20, 2024 నాటికి తన స్టోర్ నెట్‌వర్క్‌ను 4,000కి పెంచింది. 3,200కి పైగా కొత్త స్టోర్లు తెరవబోతున్నందున ఓలా దేశంలోని అన్ని పిన్‌కోడ్‌లను కవర్ చేస్తూ అతిపెద్ద ఇవి పంపిణీ నెట్‌వర్క్‌ను నిర్వహిస్తోంది. ఇది దేశంలో యాక్సెస్, వృద్ధి, స్వీకరణను ప్రోత్సహిస్తుంది. దేశవ్యాప్తంగా కంపెనీ సర్వీస్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేస్తూ, కొత్తగా ప్రారంభించిన అన్ని స్టోర్‌లు సర్వీస్ ఫెసిలిటీలతో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. దీంతో కంపెనీ తన స్టోర్లను ఏకంగా నాలుగు రెట్ల వేగంతో విస్తరించింది. దేశం ప్రస్తుతం ఎలక్ట్రిక్ మొబిలిటీవైపు వేగంగా కదులుతోందని ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ భవిష్ అగర్వాల్ పేర్కొన్నారు. దీనికి అనుగుణంగా తాము స్టోర్ నెట్ వర్క్ విస్తరిస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో విస్తృత డి2సి నెట్ వర్క్‌తో పాటు నెట్‌వర్క్ పార్టనర్ ప్రోగ్రామ్ కింద టచ్‌పాయింట్‌లు, టైర్-1 నగరాలను దాటి దేశం మొత్తాన్ని కవర్ చేయనున్నట్లు వెల్లడించారు. వీటి ధరలు సాధారణ మధ్య తరగతి వినియోగదారులకు అందుబాటులో రూ.40వేల నుంచి రూ.65 వేల మధ్య ఉంటాయని కంపెనీ వెల్లడించింది. ఇది గ్రామీణ, సెమీ అర్బన్ కస్టమర్లను టార్గెట్ చేసి విడుదల చేస్తున్నట్లు తెలుస్తోంది. వీటి డెలివరీలను 2025 ఏప్రిల్-మే మధ్య నుంచి ప్రారంభించాలని చూస్తోంది. కస్టమర్లు కేవలం రూ.499 చెల్లించి తమ ఇవిని బుక్ చేసుకోవచ్చని కంపెనీ వెల్లడించింది. కంపెనీ ప్రస్తుతం అమ్మకాలతో పాటు యూజర్ ఎక్స్ పీరియన్స్ మెరుగుపరచటంపై దృష్టిసారించినట్లు ప్రకటించింది. ఇప్పుడు 'ఇవి' స్వీకరణను వేగవంతం చేయడానికి రోల్‌అవుట్ ప్లాన్‌ను రెట్టింపు చేస్తోంది. భారీస్టోర్ విస్తరణ, సేవా కేంద్రాలతో పాటు, కంపెనీ ఇటీవల ప్రారంభించిన హైపర్‌సర్వీస్ చొరవకు ఊపందుకుంటుంది. అదనంగా ఓలా 2025చివరి నాటికి సేల్స్ అండ్‌సర్వీస్‌లో 10 వేలమంది భాగస్వాములను ఆన్‌బోర్డ్‌చేయడానికి నెట్‌వర్క్ పార్టనర్ ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టింది.




# వాణిజ్యం

## అదానీ గ్రీన్ ఎనర్జీ ర్యాలీ

**ముంబై, డిసెంబరు 2:** అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ కంపెనీ షేర్లు తమ బలమైన ర్యాలీని కొనసాగిస్తున్నాయి. గత నాలుగు ట్రేడింగ్ సెషన్లలో అదానీ గ్రీన్ కంపెనీ షేర్లలోని దూకుడు ర్యాలీ కూడా కొనసాగింది. దీంతో ఇంట్రాడేలో కంపెనీ షేర్లు దాదాపు 9 శాతానికి పైగా పెరిగి రూ.1447.70 స్థాయికి చేరుకున్నాయి. దీంతో అదానీ స్టాక్ కేవలం నాలుగు ట్రేడింగ్ సెషన్ల లోనే పెట్టుబడిదారులకు 61 శాతం రాబడిని తెచ్చిపెట్టింది. అయితే దీనికి కారణంగా గ్రూప్ సీఎఫ్ఓ జుగేషీందర్ సింగ్ చేసిన వ్యాఖ్యలేనని తెలుస్తోంది. వచ్చే ఏడాది ఏప్రిల్ మరియు జూన్ మధ్య కాలంలో రద్దు చేసిన డాలర్ బాండ్‌ను పునరుద్ధరించడాన్ని పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఇతర గ్రూప్ సంస్థలు కూడా ఏడాదిలోపు పబ్లిక్ బాండ్ విక్రయాలను అన్వేషించవచ్చని సింగ్ స్పష్టం చేశారు. అయితే దీనికి కొద్దిరోజుల ముందు అదానీ గ్రీన్ కంపెనీపై అమెరికాలో లంచాల ఆరోపణలు దర్యాప్తులో రావటంతో కంపెనీ తన 600 మిలియన్ డాలర్ల బాండ్ విక్రయాలను ఉపసంహరించుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం గౌతమ్ అదానీ, ఇతర గ్రూప్ ఇతర గ్రూప్ ఎగ్జిక్యూటివ్‌లపై ఎలాంటి లంచం ఆరోపణలు లేవని భారతీయ కంపెనీ పేర్కొంది. ఇదే క్రమంలో అదానీ గ్రూప్ పోర్ట్‌ఫోలియో కంపెనీలు రాబోయే 12 నెలల వరకు అన్ని రుణ సేవల అవసరాలను కవర్ చేయడానికి తగినంత లిక్విడిటీని కలిగి ఉన్నాయని సీఎఫ్ఓ వెల్లడించారు. దీంతో అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీ షేర్లు రికార్డు సమయంలోనే లంచాల ఆరోపణలతో చూసిన నష్టాలను తిరిగి కవర్ చేశాయి. దీంతో ఇన్వెస్టర్లు సైతం హర్షం వ్యక్తంచేస్తున్నారు. కంపెనీ అమెరికా కోర్టు ఆరోపణలను ఇప్పటికే ఖండించిన సంగతి తెలిసిందే. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్.. ప్రస్తుతం దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ఉన్నప్పటికీ అదానీగ్రూప్ లిస్టెడ్ స్టాక్స్ హవా మాత్రం బులిష్‌గానే కొనసాగుతోంది. ఎపిసెజ్ ఇన్వెస్టర్ డే2024 లో పాల్గొన్న బ్రోకరేజ్‌లు బలమైన వృద్ధి అంచనాల మధ్య అదానీ పోర్ట్స్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ షేర్లకు 63 శాతం వరకు పెరగవచ్చని తమ టార్గెట్ ధరలను అందించాయి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.